Crime News
క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

4-8-2025 | సంపుటి : 21 | సంచిక : 320 | పేజీలు : 12 + 8
వెల : రూ. 7/-

Published from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



బాపట్ల జిల్లాలో ఘోర ప్రమాదం..

# గ్రానైట్ క్వారీలో ఆరుగురి మృతి

బల్లికురవ: బాపట్ల జిల్లాలో ఆదివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. బల్లికురవ సమీపంలో సత్యక్రిష్ణ గ్రానైట్ క్వారీలో బండరాళ్లు పడి ఆరుగురు కార్మికులు మృతి చెందారు. బండరాళ్లు విరిగి పడటంతో ఆరుగురు కార్మికులు మృతి చెందారు. ఇప్పటి వరకు నాలుగు మృత దేహాలను వెలికి తీశారు.

బండరాళ్ల కింద చిక్కుకున్న మరో ఇద్దరి మృత దేహాలను బయటకు తీసేందుకు సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో క్వారీలో 16 మంది కార్మికులు పనిచేస్తున్నారు. తీవ్రంగా గాయపడిన మరో 10 మంది కార్మికులను మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. వారిలో నలుగురి పరిస్థితి ఆందోళన కరంగా ఉందని వైద్యులు తెలిపారు. క్వారీ యాజమాన్యం భద్రతా చర్యలు చేపట్టలేదని అధికారులు ప్రాథమికంగా నిర్ధరించారు. ప్రమాద ఘటనపై బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీ స్థానిక అధికారులతో మాట్లాడి సహాయక చర్యలు వేగవంతం చేశారు. మృతులు ఒడిశా వాసులుగా ప్రాథమికంగా గుర్తించారు.

**క్వారీ ప్రమాదంపై సీఎం చంద్రబాబు ఆరా..**



క్వారీ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఘటనపై అధికారులను అడిగి వివరాలు తెలుసు కున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరపాలని సూచించారు.

## కాకాణిని కస్టడీకి తీసుకున్న పోలీసులు



మాజీ మంత్రి, వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. వెంకటాచలం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల తారుమారు కేసులో ఆయన 14వ నిందితుడిగా ఉన్నారు. నెల్లూరు పోలీసు శిక్షణా కేంద్రంలో ఆయన్ను న్యాయవాది సమక్షంలో విచారిస్తున్నారు. సోమవారం కూడా కాకాణిని గుంటూరు సీఐడీ పోలీసులు విచారించనున్నారు. 02

## విశాఖలో భూఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలి: స్పీకర్ అయ్యన్న



02



## అమెరికాలో విషాదం..

అదృశ్యమైన ఆ నలుగురు ఎన్ఆర్ఐ వృద్ధులు మృతి

అమెరికాలో న్యూయార్క్‌కు చెందిన నలుగురు భారత సంతతి వృద్ధులు అదృశ్యమైన ఘటన విషాదంగా మారింది. వెస్ట్ వర్జీనియాలోని ఓ ఆధ్యాత్మిక ప్రదేశానికి వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు మార్షల్ కౌంటీ పోలీసులు వెల్లడించారు. 02

## లోకేష్.. మా నీటిని ఒక్క చుక్క వదిలిపెట్టం..

మంత్రి పొన్నం కౌంటర్

బనకచర్ల ప్రాజెక్టు అంశంపై టీడీపీ అగ్రనేత, ఏపీ మంత్రి లోకేష్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. 02





## నాకే అడ్డు చెప్తారా?

విమాన సిబ్బందిపై ఆర్మీ ఆఫీసర్ దాడి

ఇండియన్ ఆర్మీ అంటే క్రమశిక్షణకు మారుపేరు. అందులో పనిచేసే సోల్జర్స్ సైతం అంతే నిబద్ధతతో ఉంటారు. కానీ అటువంటి ఆర్మీలో పనిచేస్తున్న ఓ సీనియర్ ఆఫీసర్ రెచ్చిపోయాడు. 02

ఏడాది తర్వాత ఇండియా

## కూటమి నేతల భేటీ

ఏడాది తర్వాత ప్రతిపక్ష ఇండియా కూటమి సమావేశం జరగనుంది. గతేడాది జూన్ 1న లోక్‌సభ ఫలితాలకు మూడ్రోజుల ముందు చివరిగా ఇండియా కూటమి నేతలు ఒకేచోట కలిశారు



# ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం..

## డబ్బులు లెక్కిస్తున్న వీడియో లీక్!

అమరావతి, ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక ఆధారాలు బయటపడ్డాయి. ఈ కేసులోనిందితుడైన వెంకటేశ్ నాయుడు (ఏ34) నోట్ల కట్టల్ని లెక్కిస్తున్న వీడియో బయటకొచ్చింది. ఇతను కీలకనిందితుడైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రధాన అనుచరుడు కావడం గమనార్హం. ఇటీవల హైదరాబాద్ శివారులోని శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫామ్‌హౌస్‌లో ఆకస్మిక దాడులు నిర్వహించిన సిట్ అధికారులు రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు.



02

తాజాగా లీకైన వీడియో చూస్తుంటే ఈ డబ్బు కూడా లిక్కర్ స్కామ్‌కు సంబంధించిందేనని అనుమానిస్తున్నారు. హవాలా రూపంలో అందిన నగదును వెంకటేశ్ నాయుడు, అతని స్నేహితులు లెక్కించి అట్టపెట్టెలో పెట్టడం ఆ వీడియోలో కనిపిస్తుంది. అందులో రూ.500, రూ.100 నోట్ల కట్టలతో పాటు రెండు వేల నోట్ల కట్టలు కూడా ఉన్నాయి. దీన్నిబట్టి ఈ వీడియో 2021 నాటిదని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఈ డబ్బును అప్పట్లో ఎక్కడికి తరలించారు? ఎవరికి చేర్చారనే దానిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. శంషాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో స్వాధీనం చేసుకున్న రూ.11కోట్ల కట్టలను విడిగా ఉంచాలని, వాటిని ఇతర నోట్లతో కలపవద్దని సిట్ అధికారులు విజయవాడలోని ఏసీబీ కోర్టు శనివారం ఆదేశించింది. సిట్ అధికారులు కొత్త నోట్లను తీసుకొచ్చి సీజ్ పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఏ1 రాజ్ కేసిరెడ్డి పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది.

ఆమే అన్ని నేరాలకు

## మూలం'..

హసీనాపై విచారణ షురూ




బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మానవాళికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినట్లు 'ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్' అభియోగాలు మోపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే నేడు ఆయా కేసుల్లో హసీనాపై విచారణను ప్రారంభించింది. తాత్కాలిక ప్రభుత్వం నియమించిన చీఫ్ ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం.. హసీనాను అన్ని నేరాలకు మూలకేంద్రంగా పేర్కొన్నారు. 02

# సామర్లకోటలో ట్రిపుల్ మర్డర్లు..

తల్లి సహా ఇద్దరు కూతుళ్ల హత్య

కాకినాడ, (నినాదం): కాకినాడ జిల్లా సామర్లకోటలో ట్రిపుల్ మర్డర్లు కలకలం రేపుతున్నాయి. పట్టణంలోని సీతారామ కాలనీలో నివాసం ఉండే తల్లీ కూతుళ్లను దుండగులు అత్యంత దారుణంగా హత్య చేశారు. మృతులను ములపత్తి మాధురి (30), ఆమె కుమార్తెలు పుష్పకుమారి (5), జెస్సిలోన (4)గా గుర్తించారు. మాధురి భర్త ప్రసాద్ బొలెరో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. 5



రూ.వేల కోట్ల పెట్టుబడులు వస్తుంటే

## జగన్‌కు కనపడటం లేదా?

మంత్రి సత్యకుమార్



తిరుపతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మాజీ సీఎం జగన్ జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి సత్య కుమార్ అన్నారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో డబ్బు బయటపడుతోందని.. వాటిని లెక్కించిన వ్యక్తి జగన్ అనుచరుడు కాదా? అని సత్య కుమార్ ప్రశ్నించారు. తిరుపతిలోని భాజపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంపై ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. జైలుకు వెళ్లాల్సి వస్తుందని సానుభూతి 2

కొడాలి నానిపై

## మరో కేసు..

2

నోటీసులు ఇచ్చిన విశాఖ పోలీసులు



**అమరావతి:** వైకాపా నేత, మాజీ మంత్రి కొడాలి నాని పై మరో కేసు నమోదైంది. కొడాలి నాని అధికారంలో ఉన్నప్పుడు మూడేళ్లపాటు చంద్రబాబు, లోకేశ్‌లను సామాజిక మాధ్యమాల్లో దుర్భాషలా డారని, ఓ మహిళగా ఆ తిట్లు భరించలేకపోయా నని ఏయూ న్యాయ కళాశాల విద్యార్థిని అంజన ప్రియ 2024లో విశాఖ త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐటీ యాక్టు U/s 353(2), 352, 351(4) సెక్షన్ల కింద సి.ఐ రమణయ్య అప్పట్లో కేసు నమోదు చేశారు. ఆదివారం కృష్ణా జిల్లా గుడివాడలోని కొడాలి నాని ఇంటికి వెళ్లిన పోలీసులు విచారణకు రావాలని 41 సీఆర్‌పీసీ నోటీసులు ఇచ్చారు.

# ఆ ఓటరు కార్డు అప్పగించండి..'

## తేజస్వీకి ఈసీ నోటీసులు

**బిహార్ :** బిహార్ ఓటర్ల జాబితా ముసాయిదాలో తన పేరు లేదని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఆరోపించడంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి స్పందించింది. ఆ కార్డు అధికారికంగా జారీ చేసింది కాదని, సమగ్ర దర్యాప్తు జరిపేందుకు దానిని అప్పగించాలంటూ నోటీసులు జారీ చేసింది. "ఆగస్టు 2న పట్నాలో విలేకరుల సమావేశంలో తేజస్వీ చూపించిన గుర్తింపు కార్డు అధికారికంగా జారీ చేసింది కాదు. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఆ కార్డును అప్పగించాలని కోరుతున్నాం" అని పేర్కొంటూ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్‌కు ఎన్నికల సంఘం





'అణ్వాయుధ' హక్కు

## ఇరాన్‌కు ఉంది

– పాకిస్థాన్

శాంతియుత వినియోగం కోసం అణు సామర్థ్యాలను అభివృద్ధి చేసుకునే హక్కు ఇరాన్ కు ఉందని పాకిస్థాన్ పేర్కొంది. పాక్ పర్యటనలో ఉన్న ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ సందర్భంగా ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇటీవల ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు, అమెరికా జోక్యంతో అవి సద్దుమణిగిన నేపథ్యంలో పాక్ ఈ వ్యాఖ్యలు చేసింది.

2వ పేజీలో..



శ్రీశైలం జలాశయానికి..

# తగ్గిన వరద

శ్రీశైలం, (నినాదం): శ్రీశైలం ప్రాజెక్టు వరద ప్రవాహం క్రమంగా తగ్గుతున్నది. వరద తగ్గుముఖం పట్టడంతో అధికారులు డ్యామ్ గేట్లన్నీ మూసివేశారు. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి జలాశయానికి వరద తగ్గుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 1,54,454 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతున్నది. జలాశయం నుంచి 85,851 క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 20వేల క్యూసెక్కులు విడుదలవుతున్నది

. ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు నీరు దిగువకు వెళ్తున్నది. కుడి గట్టు నుంచి సైతం మరో 30వేలకు క్యూసెక్కులకుపైగానే నీరు సాగర్ వైపు వెళ్తున్నది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 882.10 అడుగులు ఉన్నది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు. శ్రీశైలం ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 199.73 టీఎంసీలుగా ఉన్నది. ఇటీవల భారీ వర్షాలు కురువడంతో ఎగువ నుంచి కృష్ణానదికి భారీగా వరద పెరిగింది. దాంతో ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకున్నాయి. కృష్ణా పరీవాహకంలో అన్ని ప్రాజెక్టులు నిండడంతో గేట్లను సైతం ఎత్తివేశారు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పడుతుండడంతో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు వరద తగ్గుముఖం పట్టింది.

# గంజాయి దందాలో రోజా ఫ్యామిలీ





## గాలి భాను ప్రకాష్

**అమరావతి** ఏపీలోని నగరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మరోసారి వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా పై సంచలన ఆరోపణలు చేసారు. రోజా, ఇంకా ఆమె కుటుంబ సభ్యులు బియ్యం, ఇసుక అక్రమ రవాణా, గంజాయి వ్యాపారంలో పాలుపంచుకున్నారని ఆరోపించారు. గంజాయి దందాలో ఆమె కుటుంబం ఇన్వాల్వ్ అయినట్లు రుజువైతే, వారిని 'మెడ పట్టుకుని లాక్కెళ్లి లోపల వేస్తామని' తీవ్రంగా హెచ్చరించారు. తాము ఎవరి బెదిరింపులకూ భయపడేవారు కాదని గాలి భాను ప్రకాష్ తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. అయితే గతంలో కూడా వీరి ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడిచిన సంగతి తెలిసిందే. రోజా 'రూ. 2 వేలు ఇస్తే ఏ పనైనా చేసేది' అని, 'వ్యాంప్‌గా ఎక్కువ, హీరోయిన్‌గా తక్కువ' అని అనుచిత వ్యాఖ్యలు చేసారు. భాను ప్రకాష్ తనపై చేసిన అసభ్య వ్యాఖ్యలపై జాతీయ, రాష్ట్ర మహిళా కమిషన్‌లకు ఫిర్యాదు చేసింది రోజా. కాగా టీడీపీ నాయకత్వం మహిళలను అవమానించే సంస్కృతిని ప్రోత్సహిస్తోందని వైసీపీ అధినేత,మాజీ సీఎం జగన్ మండిపడ్డారు.

## రష్యాలో మళ్లీ భూకంపం..

# బద్దలైన అగ్నిపర్వతం

మాస్కో: రష్యాలోని కురిల్ దీవులలో ఆదివారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.0 తీవ్రత నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ, యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ ఈ విషయాన్ని వెల్లడించాయి. రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ పలు ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించి ఎలాంటి సమాచారం తెలియలేదు. భూకంపం ధాటికి పలు నగరాల్లోని భవనాలు ఊగిపోయాయని రష్యా మీడియా తెలిపింది. ప్రజలు భయభ్రాంతులకు గురై ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది.

ఇటీవల రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 8.8 తీవ్రత నమోదైంది. ఈ భారీ భూప్రకంపనల ధాటికి రష్యా, జపాన్‌తో పాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీర ప్రాంతాలను సునామీ తాకింది. పసిఫిక్ ప్రాంతంలో 2011 తర్వాత ఇదే అత్యంత భారీ భూకంపమని నిపుణులు పేర్కొన్నారు. దాని ప్రభావంతోనే తాజాగా భూకంపం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పంలోని క్రాషెన్నినికోవ్ అగ్నిపర్వతం శనివారం అర్ధరాత్రి బద్దలైనట్లు స్థానిక మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల సంభవించిన భారీ భూకంపం వల్ల దాదాపు 600 ఏళ్ల తర్వాత మొదటిసారి ఈ అగ్నిపర్వతం బద్దలైనట్లు రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ తెలిపింది. దీంతో 6 వేల మీటర్ల ఎత్తుకు బూడిద ఎగసిపడినట్లు వెల్లడించింది. మరో ఘటనలో కమ్చట్కా ద్వీపకల్పంలోని అత్యంత చురుకైన అగ్నిపర్వతం క్ల్యూచెస్కి బద్దలైంది



# బల్లికురవ గ్రానైట్ క్వారీలో ప్రమాదం..

క్వారీలో పనులు చేస్తున్న కార్మికులపై రాళ్లు పడటంతో ఆరుగురు కార్మికులు మృతి చెందారని అన్నారు. ప్రమాదంలో ఇంతమంది ప్రాణాలు కోల్పోవడంపై సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమా దంపై అధికారులతో సీఎం మాట్లాడారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఈ ఘటనపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో బండరాళ్లు పడి ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలవడం తనను తీవ్రంగా కలచివేసిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రమాదంలో రోజువారీ కూలీలు మృతిచెందడం బాధాకరమని అన్నారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యసాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని మంత్రి నారా లోకేష్ తెలియజేశారు.



బల్లికురవ క్వారీ ప్రమాదంపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సాను భూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ ద్వారా మాట్లాడారు. రెస్క్యూ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలను ఏపీ ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందని మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలంటూ కలెక్టర్‌కు సూచించామని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు. బాపట్ల జిల్లాలో గ్రానైట్ క్వారీ ప్రమాదంపై మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో రాయిపడి ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై మంత్రులు సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మంత్రులు సానుభూతి తెలిపారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. బల్లికురవ క్వారీ ప్రమాదంపై మంత్రి కొల్లు రవీంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో ఆరుగురు కార్మికులు మృతి చెందడం బాధాకరమని ఆవేదన చెందారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి, ప్రమాదంపై తక్షణమే విచారణ జరిపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

## ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దు

### అధికారులకు మంత్రి హెచ్చరిక



**అమరావతి,** ఏపీలోని ఎన్డీయే కూటమిప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగాముందుకెళ్తుందని మంత్రిమండపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ తరుణంలో ఇవాళ(ఆదివారం) మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లిలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలకు సకాలంలో పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఈ క్రమంలో ప్రజలను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు.

## అట్టహాసంగా క్రీడా కోటా సర్టిఫికెట్స్ పరిశీలన..



**అమరావతి,** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ 2025 క్రీడా కోటాసర్టిఫికెట్స్ పరిశీలన అట్టహాసంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) ఆధ్వర్యంలో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో రెండు రోజుల పాటు అట్టహాసంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 3 శాతం క్రీడా కోటా ఉద్యోగాల్లో అన్ని సబ్జెక్టులు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 421 పోస్టులు ఉన్నాయి. ఒక్కో సబ్జెక్ట్ కి ఒక పోస్ట్ కీ ఐదుగురు చొప్పున ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కోసం పిలవడం జరిగింది. 421 పోస్టులకు సుమారు 1200 అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరయ్యారు. వెరిఫికేషన్ కీ వచ్చిన వారికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా శాప్ అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ను శాప్ అడ్మినిస్ట్రేషన్ అధికారి వెంకటరమణ నాయక్ పర్యవేక్షించారు.

## స్పీకర్‌పై జనసేన కార్పొరేటర్ సంచలన ఆరోపణలు

### సమగ్ర విచారణకు లేఖ



**అమరావతి,** రాష్ట్రంలోనే విశాఖ అభివృద్ధి చెందిన సిటీగా పేరుంది. అక్కడ భారీ సంస్థలు సైతం ఉన్నాయి. దీంతో విశాఖతోపాటు పరిసర ప్రాంతాల్లోని భూములు వందల, వేల కోట్లు పలుకు తున్నాయి. దీంతో కబ్జా రాయుళ్లు రెచ్చిపో తున్నారు. ఖాళీ స్థలం కనపడితే చాలు డేగల్లా వాలిపోతున్నారు. యదేచ్ఛగా ఆక్రమించుకుం టున్నారు. అమ్ముకుంటున్నారు. అయితే ఆర్మీ మాజీ సైనికులకు చెందిన భూములకు ఎన్ఓసీ ఇచ్చేందుకు అక్రమాలు జరుగుతున్నాయని విశాఖ కార్పొరేటర్ మూర్తి యాదవ్ ఆరోపించారు. అంతేకాదు ఈ అక్రమాల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేరు ప్రస్తావించారు. దీంతో అయ్యన్నపాత్రుడు స్పందించారు. విశాఖలో జరుగుతున్న భూ ఆక్రమణలపై మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు లేఖ రాశారు. ఎండాడ-2లోని 5.10 ఎకరాల భూమికి ఎన్వోసీ జారీ ప్రక్రియపై సమగ్రంగా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాదు నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎవరూ తప్పించుకోలేరు

యూపీఐ చెల్లింపులు చేస్తున్నప్పటికీ.. జగన్ హయాంలో మద్యం షాపుల్లో కేవలం క్యాష్ మాత్రమే తీసుకోవడం ఇందుకు సాక్ష్యమని ఉదహరించారు. క్యాష్ ఇస్తేనే మద్యం అమ్మకాలు అంటూ భారీ ఎత్తున వైసీపీ ప్రభుత్వం దోపిడీకి పాల్పడిందని అన్నారు. మద్యం కుంభకోణంపై ఆ పార్టీ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యానించారు. ఈ రోజు కాకపోయినా.. రేపో.. ఎల్లుండో నిందితులకు శిక్ష తప్పదని.. ఎవరూ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. కేసీఆర్ కూతురు కవితనే లిక్కర్ స్కాం ఆరోపణలతో జైలుకు వెళ్లివచ్చారని ఉదహరించారు. మహిళలను అసభ్య పదజాలంతో మాట్లాడే వాళ్ళను లోపలేస్తే..వైసీపీ వాళ్ళు పరామర్శలకు వెళ్తున్నారని మండిపడ్డారు. ఒక పక్క రేపే ఎన్నికలు జరుగుతాయనే రీతిలో వైసీపీ నేతలు హడావుడి చేస్తుంటే.. మరో పక్క ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డి రేపే సీఎం అవుతున్నట్లు ఊహా లోకంలో విహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి మంచి జరగకూడదు.. పెట్టుబడులు రాకూడదు.. ప్రజలు సంతోషంగా ఉండకూడదనేదే వైసీపీ కోరుకుంటోందని మంత్రి టీజీ భరత్ ఆరోపించారు.

### శ్రీవారి ఆలయంలో నాలుగురోజుల పాటు

## పలు ఆర్జిత సేవలు రద్దు



తిరుమల శ్రీవారి ఆలయంలో ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాల సందర్భంగా పలు ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసింది. ఆగస్టు 4న అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపింది. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్ల , సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఆలయంలోని సంపంగి ప్రాకారంలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్నపనతిరుమంజనం కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఆగస్టు 5న పవిత్రాల ప్రతిష్ట, ఆగస్టు 6న పవిత్ర సమర్పణ, ఆగస్టు 7న పూర్ణాహుతి ఉంటుందన్నారు. పవిత్రోత్సవాల్లో ఆగస్టు 4న అంకురార్పణ కారణంగా సహస్రదీపాలంకార సేవను, 5న అష్టదళ పాద పద్మారాధన సేవ, ఆగస్టు 7న తిరుప్పావడ సేవతో పాటు ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దు చేస్తున్నామని వివరించారు.

## కొడాలి నానిపై మరో కేసు నమోదు..



ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిపక్ష నాయకులపై వరుసుగా కేసులు నమోదు అవుతున్నాయి. ఇప్పటికే మద్యం, ఇసుక, బెదిరింపులు, దాడుల పేరిట వైసీపీకి చెందిన కీలక నాయకులను అరెస్టు చేసి జైలులో పెట్టిన విషయం తెలిసిందే. వైసీపీకి కీలక నాయకుడు, మాజీ మంత్రి కొడాలి నానిపై తాజాగా ఏపీ పోలీసులు మరో కేసును నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన 41 సీఆర్‌పీసీ నోటీసులను గుడివాడలోని కొడాని నాని ఇంటికి వెళ్లి ఆదివారం అందజేశారు. చంద్రబాబుతో పాటు ఆయన కుటుంబాన్ని కించపరిచేలా నాని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని 2024లో విశాఖ వాసి అంజనాప్రియ ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదును ఆదారంగా చేసుకుని విశాఖ మూడో టౌన్ పోలీసులు 353(2), 352, 351(4) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## సామర్లకోటలో ట్రిపుల్ మర్డర్లు..


### తల్లి సహా ఇద్దరు కూతుళ్ల హత్య



కాకినాడ జిల్లాసామర్లకోటలో ట్రిపుల్ మర్డర్లు కలకలంరేపుతున్నాయి. పట్టణంలోని సీతారామకాలనీలో నివాసం ఉండే తల్లీ కూతుళ్లనుదుండగులు అత్యంత దారుణంగా హత్యచేశారు. మృతులను ములపత్తి మాధురి (30), ఆమె కుమార్తెలు పుష్పకుమారి (5), జెస్సిలోన (4)గా గుర్తించారు. మాధురి భర్త ప్రసాద్ బొలెరో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతను రాత్రి డ్యూటీకి వెళ్లి ఉదయం వచ్చేసరికి ఇంకా తలుపులు వేసే ఉన్నాయి. దీంతో చుట్టుపక్కల వారి సాయంతో తాళాలు పగులగొట్టి ఇంట్లోకి వెళ్లగా.. రక్తపు మడుగులో తల్లీకూతుళ్లు కనిపించారు. తలపై సుత్తితో బలంగా కొట్టి హత్య చేసినట్లు తెలుస్తోంది. తొడల దగ్గర బ్లేడుతో కోసిన ఆనవాళ్లు కూడా కనిపిస్తున్నాయి. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సామర్లకోటలో ట్రిపుల్ మర్డర్ జిల్లావ్యాప్తంగా కలకలం సృష్టించడంతో ఘటనాస్థలిని కాకినాడ ఎస్పీ బిందుమాధవ్ పరిశీలించారు. ఈ హత్యలపై పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నామని ఆయన తెలిపారు. త్వరలోనే దోషులను అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. కాగా, ఆ ముగ్గుర్ని భర్తే హత్యచేసి ఉంటాడా? మరెవరైనా చంపేసి ఉంటారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## క్వారీ ప్రమాదంపై ఏపీ సీఎం దిగ్భ్రాంతి

**అమరావతి,** బాపట్ల జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. బల్లికురవ మండలంలోని ఓ గ్రానైట్ క్వారీలో ఆదివారం దయం బండరాయి జారి పడటంతో ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 16 మంది గాయపడ్డారు. మృతులను ఒడిశాకు చెందిన వారిగా గుర్తించారు. ప్రమాదం గురించి సమాచారం తెలియగానే ఘటనాస్థలికి వచ్చిన పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకుని గాయపడిన కార్మికులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో క్వారీలో సుమారు 16 మంది కార్మికులు పనిచేస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. కాగా, గ్రానైట్ క్వారీలో కూలిన శిథిలాలను క్వారీ సిబ్బంది తొలగిస్తున్నారు. క్వారీ ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ , దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడారు. గాయపడ్డ వారిపై మెరుగైన వైద్యం అందించాలని, ఘటనపై విచారణ చేయాలని ఆదేశించారు.



## సామాన్యులకు గంటలో శ్రీవారి దర్శనం అసంభవం..

### తిరుమలలో ఏఐపై మాజీ సీఎస్‌ఎల్వీ సుబ్రహ్మణ్యం కీలక వ్యాఖ్యలు

గంటలోనే తిరుమల శ్రీవారి దర్శనం పూర్తయ్యేలాఏఐ టెక్నాలజీపై ఏపీ ప్రభుత్వం, టీటీడీ చేస్తున్న ప్రయత్నాలపై మాజీ సీఎస్ టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం కీలక వ్యాఖ్యలు చేశారు. సామాన్య భక్తులకు రెండు మూడు గంటల్లో దర్శనం అసంభవమని ఆయన స్పష్టం చేశారు. ఏఐ టెక్నాలజీ ఉపయోగించినా శీఘ్రదర్శనం కష్టమేనని వ్యాఖ్యానించారు. ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో ఎల్వీ సుబ్రహ్మణ్యం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న విధానానికి మించి శ్రీవారి దర్శనంలో మార్పు చేసే అవకాశం లేదని తెలిపారు. తిరుమలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కోసం టీటీడీ ధనాన్ని వృథా చేయడం మంచిది కాదని హితవుపలికారు. అమలు సాధ్యం కాని ఆలోచనలకు స్వస్తి పలకాలని టీటీడీకి ఎల్వీ సుబ్రహ్మణ్యం సూచించారు. దీనికి బదులు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టిసారించాలని సూచించారు. ఇదిలా ఉంటే..




తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి దర్శనానికి 15 గంటల సమయం పడుతోంది. వేంకటేశ్వరస్వామి దర్శనానికి 20 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. నిన్న శ్రీవారిని 83,367 మంది దర్శించుకున్నారు.

## ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం..

### డబ్బులు లెక్కిస్తున్న వీడియో లీక్!

ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక ఆధారాలుబయటపడ్డాయి. ఈ కేసులో నిందితుడైన వెంకటేశ్ నాయుడు (ఏ34)నోట్ల కట్టల్ని లెక్కిస్తున్న వీడియో బయటకొచ్చింది. ఇతను కీలక నిందితుడైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రధాన అనుచరుడు కావడం గమనార్హం. ఇటీవల హైదరాబాద్ శివారులోని శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫామ్‌హౌస్‌లో ఆకస్మిక దాడులు నిర్వహించిన సిట్ అధికారులు రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. తాజాగా లీకైన వీడియో చూస్తుంటే ఈ డబ్బు కూడా లిక్కర్ స్కామ్‌కు సంబంధించిందేనని అనుమానిస్తున్నారు. హవాలా రూపంలో అందిన నగదును వెంకటేశ్ నాయుడు, అతని స్నేహితులు లెక్కించి అట్టపెట్టెలో పెట్టడం ఆ వీడియోలో కనిపిస్తుంది. అందులో రూ.500, రూ.100 నోట్ల కట్టలతో పాటు రెండు వేల నోట్ల కట్టలు కూడా ఉన్నాయి. దీన్నిబట్టి ఈ వీడియో 2021 నాటిదని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఈ డబ్బును అప్పట్లో ఎక్కడికి తరలించారు? ఎవరికి చేర్చారనే దానిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. శంషాబాద్‌లోని



ఫామ్‌హౌస్‌లో స్వాధీనం చేసుకున్న రూ.11కోట్ల కట్టలను విడిగా ఉంచాలని, వాటిని ఇతర నోట్లతో కలపవద్దని సిట్ అధికారులు విజయవాడలోని ఏసీబీ కోర్టు శనివారం ఆదేశించింది. సిట్ అధికారులు కొత్త నోట్లను తీసుకొచ్చి సీజ్ పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఏ1 రాజ్ కేసిరెడ్డి పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది.

## లింగ నిర్ధారణ పరీక్షకు బలైన గర్భిణీ..

### కర్నూలు జిల్లాలో దారుణం

లింగ నిర్ధారణ పరీక్షల కారణంగా ఓ గర్భిణీ బలైంది.స్కానింగ్‌లో ఆడబిడ్డ అని తెలియడంతో అబార్షన్ చేయించగా.. అది వికటించి ప్రాణాలు కోల్పోయింది. కర్నూలులో జరిగిన ఈఘటన జిల్లావ్యాప్తంగా కలకలం రేపుతోంది. లింగ నిర్ధారణ పరీక్షకు బలైన గర్భిణీ.. కర్నూలు జిల్లాలో దారుణం లింగ నిర్ధారణ పరీక్షల కారణంగా ఓ గర్భిణీ బలైంది. స్కానింగ్‌లో ఆడబిడ్డ అని తెలియడంతో అబార్షన్ చేయించగా.. అది వికటించి ప్రాణాలు కోల్పోయింది. కర్నూలులో జరిగిన ఈఘటన జిల్లావ్యాప్తంగా కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే.. కర్నూలు జిల్లా బీరవోలుకు చెందిన ఓ మహిళకు స్థానిక రక్ష హాస్పిటల్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయించారు. స్కానింగ్‌లో ఆడబిడ్డ అని తెలియడంతో అబార్షన్ చేయించుకోవాలని కుటుంబసభ్యులు ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ క్రమంలో అబార్షన్ కోసం నందికొట్కూర్‌లోని ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను సంప్రదించారు. అయితే అబార్షన్ వికటించడంతో తీవ్ర రక్తస్రావమైన గర్భిణీ ప్రాణాలు కోల్పోయింది. దీంతో అబార్షన్ చేసిన ఆర్ఎంపీ డాక్టర్, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన రక్ష హాస్పిటల్ నిర్వాహకులు పరారయ్యారు. ఈ ఘటనపై




స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు జిల్లాలో యథేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

## శ్రీశైలం జలాశయానికి..

# తగ్గిన వరద

### గేట్లను మూసివేసిన అధికారులు

శ్రీశైలం ప్రాజెక్టు వరదప్రవాహం క్రమంగా తగ్గుతున్నది. వరద తగ్గుముఖం పట్టడంతో అధికారులు డ్యామ్ గేట్లన్నీ మూసివేశారు. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి జలాశయానికి వరద తగ్గుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 1,54,454 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతున్నది. జలాశయం నుంచి 85,851 క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 20వేల క్యూసెక్కులు విడుదలవుతున్నది. ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు నీరు దిగువకు వెళ్తున్నది. కుడి గట్టు నుంచి సైతం మరో 30వేలకు క్యూసెక్కులకుపైగానే నీరు సాగర్ వైపు వెళ్తున్నది. శ్రీశైలం



జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 882.10 అడుగులు ఉన్నది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు. శ్రీశైలం ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 199.73 టీఎంసీలుగా ఉన్నది. ఇటీవల భారీ వర్షాలు కురువడంతో ఎగువ నుంచి కృష్ణానదికి భారీగా వరద పెరిగింది. దాంతో ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకున్నాయి. కృష్ణా పరీవాహకంలో అన్ని ప్రాజెక్టులు నిండడంతో గేట్లను సైతం ఎత్తివేశారు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పడుతుండడంతో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు వరద తగ్గుముఖం పట్టింది.

## గ్రానైట్ క్వారీ ప్రమాదంపై జగన్ తీవ్ర దిగ్భ్రాంతి

బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలోని గ్రానైట్ క్వారీప్రమాదంలో ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గ్రానైట్ క్వారీ అంచు విరిగిపడి ఒడిశాకు చెందిన కార్మికులు,పొట్టకూటి కోసం వచ్చి మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాపట్ల జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. బల్లికురవ మండలంలోని ఓ గ్రానైట్ క్వారీలో ఆదివారం దయం బండరాయి జారి పడటంతో ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 16 మంది గాయపడ్డారు. మృతులను ఒడిశాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# ఏదైనా మన మంచికే

"ఏదైనా మన మంచికే" అనే సూక్తి కేవలం ఒక ఆశావాద వాక్యం కాదు; ఇది మానవ మనస్తత్వం, జీవిత పాఠాలను అర్థం చేసుకునే విధానంపై ఆధారపడిన ఒక సంక్లిష్ట తాత్విక దృక్పథం. ఇది ఉప రితలంపై సరళంగా కనిపించినప్పటికీ, దీని వెనుక లోతైన మనోవైజ్ఞానిక, ఆధ్యాత్మిక, సామాజిక కోణాలు దాగి ఉన్నాయి.

**1. తాత్విక పునాదులు ఆశావాదం:**

ఆశావాదానికి మూలస్తంభం లాంటిది. ఇది జీవితంలో సంభవించే ప్రతి సంఘటన, అది మంచిదైనా చెడుదైనా, చివరికి మనకు మేలు చేస్తుందని లేదా ఒక విలువైన పాఠాన్ని నేర్పుతుందని నమ్ముతుంది. నియంత్రణ అంగీకారం: మన నియంత్రణలో లేని విషయాలపై బాధపడకుండా, వాటిని అంగీకరించే వైఖరిని ప్రోత్సహిస్తుంది. స్టోయిసిజం వంటి ప్రాచీన తత్వశాస్త్రాలు కూడా ఇదే భావనను ప్రతిబింబిస్తాయి. మనకు జరిగిన వాటిని మార్చలేము. కానీ వాటికి మనం ఎలా ప్రతిస్పం దిస్తామనేది మన చేతుల్లో ఉంటుంది. అంతిమ ప్రయోజనం: ఇది బాధను విస్మరించమని చెప్పదు. బదులుగా దీర్ఘకాలికంగా ఆ సంఘటన నుండి ఏదో ఒక ప్రయోజనం లభిస్తుందని చెబుతుంది. ఇది వ్యక్తిగత ఎదుగుదల కావచ్చు, కొత్త అవకాశాలు కావచ్చు, లేదా ఒక కొత్త దృక్కోణం కావచ్చు అని తెలియజేస్తుంది. ఇది "ఒక తలుపు మూసుకుంటే, ఇంకో తలుపు తెరుచుకుంటుంది" అనే భావనకు దగ్గరగా ఉంటుంది.

**2. మానసిక భావోద్వేగ ప్రభావాలు:**

దీనిని నమ్మడం వల్ల మన మానసిక ఆరోగ్యంపై గణనీయమైన సానుకూల ప్రభావాలు ఉంటాయి. మానసిక స్థితిస్థాపకత: కష్టాలను తట్టుకుని నిలబడటానికి, వాటి నుండి కోలుకోవడానికి ఈ భావన సహాయపడుతుంది. ఒక వైఫల్యం తర్వాత కుంగిపోకుండా, అది ఒక పాఠం లేదా ప్రగతికి సోపానం అని భావించడం ద్వారా, వ్యక్తి మరింత దృఢంగా మారతాడు. తగ్గిన ఒత్తిడి, ఆందోళన: భవిష్యత్తు గురించి లేదా జరిగిన వాటి గురించి ఎక్కువగా ఆందోళన చెందకుండా, "అంతా మంచి జరుగు తుంది" అనే నమ్మకం ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది. ఇది వర్తమాన క్షణంపై దృష్టి పెట్టడానికి సహా యపడుతుంది. బాధను అర్థం చేసుకోవడం: నష్టం లేదా వైఫల్యం బాధను తక్కువ చేయదు, కానీ ఆ బాధకు ఒక అర్థాన్ని, ఒక ప్రయోజనాన్ని ఆపాదించడానికి సహాయపడుతుంది. "ఈ బాధ నన్ను బలపరుస్తుంది" లేదా "దీని నుండి నేను నేర్చుకోవాలి" అనే ఆలోచన బాధను తట్టుకోవడాన్ని సుల భతరం చేస్తుంది. కృతజ్ఞతా భావం: కొన్నిసార్లు, ఒక చెడు సంఘటన జరిగిన తర్వాత, మనం ఇంతకు ముందు పట్టించుకోని విషయాలపై కృతజ్ఞతా భావాన్ని పెంపొందించవచ్చు. ఉదాహరణకు, అనారోగ్యం తర్వాత ఆరోగ్యం విలువ తెలుసుకోవడం.

**3. ప్రవర్తనాత్మక , కార్యాచరణ ప్రభావాలు:**

కేవలం ఆలోచన స్థాయిలోనే కాకుండా, ఈ సూక్తి మన ప్రవర్తనను, మనం తీసుకునే నిర్ణయాలను కూడా ప్రభావితం చేస్తుంది.

సమస్య–పరిష్కార వైఖరి: ప్రతికూల పరిస్థితిని ఒక సమస్యగా కాకుండా, ఒక సవాలుగా లేదా పరి ష్కరించాల్సిన పజిల్‌గా చూసేలా ప్రోత్సహిస్తుంది. ఇది నిస్సహాయత భావనను తగ్గించి, చురుకైన పరిష్కార మార్గాలను అన్వేషించడానికి దారితీస్తుంది.

వినూత్న ఆలోచన : కొన్నిసార్లు ఒక ప్రణాళిక విఫలమైనప్పుడు, అది మనల్ని కొత్త, వినూత్నమైన ఆలోచనలు చేయడానికి ప్రేరేపిస్తుంది. "ప్రయత్నించి విఫలమవడమే ఉత్తమ మార్గం, ఎందుకంటే అది మీకు కొత్త మార్గాలను చూపిస్తుంది" అనే సూత్రం ఇక్కడ వర్తిస్తుంది.

పరిస్థితులకు అనుగుణంగా మారడం: జీవితం నిరంతరం మారుతూ ఉంటుంది. "ఏదైనా మన మంచికే" అనే భావన మనల్ని మార్పులకు మరింత సులభంగా అనుగుణంగా మారేలా చేస్తుంది, ఎందుకంటే మనం ఆ మార్పుల వెనుక ఒక ప్రయోజనం ఉంటుందని విశ్వసిస్తాం.

**4. పరిమితులు, అపోహలు:**

ఈ సూక్తి శక్తివంతమైనదైనప్పటికీ, దానిని గుడ్డిగా అనుసరించడం కొన్నిసార్లు తప్పుదారి పట్టించ వచ్చు. నిష్క్రియాత్మకతకు దారి తీయకూడదు: "ఏదైనా మన మంచికే" అంటే మనం ఏమీ చేయకుండా కూర్చోవడం లేదా కష్టాల కోసం ఎదురుచూడటం కాదు. ఇది జరిగిన తర్వాత దాని నుండి పాఠం నేర్చుకోవడానికి సంబంధించినది, కానీ నిష్క్రియాత్మకంగా ఉండటానికి కాదు. మనం ఎల్లప్పుడూ మన వంతు కృషి చేయాలి. బాధ్యతారాహిత్యం: ఈ సామెతను మన తప్పులకు లేదా నిర్లక్ష్యానికి సాకుగా ఉపయోగించకూడదు. మన చర్యలకు మనం బాధ్యత వహించాలి. వాటి పర్యవసానాలను అంగీకరించాలి. అతిగా సరళీకరించడం: కొన్ని తీవ్రమైన దురదృష్టాలు లేదా విషాద సంఘటనలను "మంచికే" అని సరళీకరించడం బాధిత వ్యక్తికి అగౌరవంగా అనిపించవచ్చు. ప్రతీ సందర్భంలోనూ తక్షణమే సానుకూలతను చూడలేకపోవచ్చు. కొన్నింటిని జీర్ణించుకోవడానికి సమయం పడుతుంది. "ఏదైనా మన మంచికే" అనేది జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సానుకూల దృక్పథంతో స్వీకరించడానికి, వాటి నుండి పాఠాలు నేర్చుకోవడానికి, మానసిక స్థితిస్థాపకతను పెంపొందించుకోవడానికి ఒక శక్తివంతమైన సాధనం. ఇది ఒక అంతర్గత శక్తిని, ఆశావాదాన్ని నింపుతుంది. అయితే, ఈ సూక్తిని సరైన సందర్భంలో, బాధ్యతాయుతంగా అర్థం చేసుకోవడం ముఖ్యం. ఇది నిష్క్రియాత్మకతకు లేదా బాధ్యతారాహిత్యానికి దారి తీయకూడదు, బదులుగా ప్రతి కూలతలను ప్రగతికి సోపానాలుగా మార్చుకునే స్ఫూర్తిని అందించాలి.

**జనక మోహన రావు దుంగ, 8247045230**


# సాంప్రదాయ నృత్య కళాకారిణి యామిని



యామినీ కృష్ణమూర్తి. నాట్య కళతో పెనవేసుకున్న ఈ పేరు వినని భార తీయులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ మూడు సొంతం చేసుకున్న ప్రతిభా శాలి. నాట్య కళా రీతు లైన భరత నాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాలలో పరి పూర్ణత్వం సాధించిన ప్రముఖ నాట్య శాస్త్ర కోవిదు రాలు. దేశ విదేశాల్లో వేలాది నాట్య ప్రదర్శనలు ఇవ్వడమే కాక, విదేశాల్లో కూచిపూడి నాట్యానికి మిగుల ప్రచారం కల్పించిన ప్రతిభాశాలి. వివిధ రకాల నృత్యాలను కళా పూర్ణులైన గురువుల వద్ద ఎంత నేర్చుకున్నా, తనదంటూ ప్రత్యేక ఒరవడి, బాణీని ఏర్పరకుని ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ప్రదర్శించేది ఏ నాట్య రకమైనా, ఒకదాని కొకటి మేళవింపు కాకుండా, సాంప్రదాయ పద్ధతులను అతిక్ర మించకుండా, నృత్య రీతులను కలగాపులగం చేయకుండా ప్రదర్శించడం ఆమెకే సొంతం. అంతర్జాతీయ స్థాయిలో కూచిపూడి నర్తనానికి ఖ్యాతి రావడానికి చాలా కాలం ముందే ఈమె అమెరికా, ఐరోపా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండో నేషియా, బ్యాంకాక్, సింగపూర్, బర్మా ఇత్యాది ఎన్నోదేశాలు పర్యటించి ఆయా చోట్ల నృత్య ప్రదర్శనలిచ్చి, భారతీయ నాట్య గొప్ప తనాన్ని చాటి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా, మదనపల్లిలో 1940 డిసెంబరు 20న జన్మించిన ఆమె కుటుంబంతో పాటు తమిళనాడు లోని చిదంబరంలో స్థిరపడింది. ఆమె పూర్తి పేరు యామినీ పూర్ణతి లకం. తన తండ్రి ప్రోత్సాహంతో తన 5వ ఏట చెన్నైలోని రుక్మిణీదేవి అరండేల్ కళాక్షేత్రంలో భరత నాట్యము నేర్చుకోవడము ప్రారంభిం చింది. భరత నాట్యంలో ఈమె గురువులు కాంచీపురం ఎల్లప్ప పిళ్ళై, చొక్కలింగం పిళ్లై, బాలసరస్వతి, తంజావూర్ కిట్టప్ప, దండాయుధ పాణి, మైలాపూర్ గౌరి అమ్మ మొదలైనవారు. ఈమె వేదాంతం లక్ష్మీనా రాయణ శాస్త్రి, చింతా కృష్ణమూర్తి, పసుమర్తి వేణుగోపాల కృష్ణశర్మ వంటి వారి వద్ద కూచిపూడి నేర్చింది. పంకజ చరణ్‌దాస్, కేలూచరణ్ మహాపాత్రల వద్ద ఒడిస్సీ నేర్చుకొన్నది. ఎం.డి.రామనాథన్ దగ్గర కర్ణాటక సంగీతం, కల్పక్కం స్వామినాథన్ దగ్గర వీణ నేర్చుకొంది. కర్ణాటక సంగీతం కూడా నేర్చుకుని పాటపాడుతూ, భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో ప్రావీణ్యం సంపాదించి, యామిని 1957లోతన 17వ యేట చెన్నైలో 1957వ సంవత్సరంలో తొలి నృత్య ప్రదర్శన ఇచ్చింది. అప్పటి నుంచి వేలాదిగా ప్రదర్శనలిచ్చి దేశ, విదేశాల్లో పేరు పొందినది. 20సంవత్సరాల వయసు వచ్చే సమయానికి ఈమె ఒక ప్రతిభావంతురాలైన నర్తకిగా గుర్తింపు పొంది, తన మకామును ఢిల్లీకి మార్చింది. దేవులపల్లి కృష్ణశాస్త్రి ఆకాశవాణి కోసం రచించిన క్షీరసాగర మధన" నృత్య రూపకాన్ని కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రంలో, మొదటి సారి యామినీ కృష్ణమూర్తి "విశ్వమోహిని" పాత్రలో, ధన్వంతరి, మహా విష్ణువు పాత్రల్లో వేదాంతం సత్యనారాయణ శర్మ నటించి ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. భామాకలాపం"లో సత్యభామగా అవతరించే వైఖరి, "మండూక శబ్దం"లో కృష్ణదేవరాయల ప్రశస్తిని లీలగా చూపే అభినయం, భంగిమల్లోని ఠీవి, ఔచిత్యం, "సింహాసనస్థితే" శ్లోకంలో దేవిని కళ్ళకు కట్టిస్తూ పట్టే భంగిమలు, "కృష్ణశబ్దం"లో భావ తీవ్రత, లాలిత్యం, వైవిధ్యం ఈమె ప్రతిభకు తార్కాణాలు. వేదాలకు కొన్ని పసందైన జతులతో ఈమె కూర్చిన నృత్యం ఈమె పాండిత్యానికి ఉదాహరణ. కూచిపూడి నృత్యానికి సంబంధించి డీవీడీలు విడుదల చేసింది. తన నృత్యప్రస్థానాన్ని "రేణుకా ఖాండేకర్" సహకారంతో "ఎ ప్యాషన్ ఆఫ్ డాన్స్" పేరుతో పుస్తకంగా రాసింది. "నృత్యమూర్తి" సీరియల్‌ను పదమూడు భాగాలుగా ఆమె రూపొందించి దూరదర్శన్‌లో ప్రసారం చేసింది. మన సంస్కృతీ వైభవానికి గోపురమై నర్తనశిల్పాల ఆధారంగా, స్థలపురాణాలు, చరిత్ర జోడించి వ్యాఘ్రపాద, పతంజలి సూక్తులు, కర్ణాటక సంగీతం రుచిచూపిస్తూ ఈ సీరియల్‌లో నృత్య సర్వస్వాన్ని ఇమిడ్చి చూపించింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా నియమించ బడింది. న్యూఢిల్లీలోని ఇందిరా ప్రియదర్శిని ఇంట ర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మ్యూజిక్ అండ్ డాన్స్ అనే సంస్థకు ఈమె డైరెక్టరుగా సేవలను అందించడం తో పాటు, ఢిల్లీలో నృత్య కౌస్తుభ కల్చరల్ సోసైటి యామిని స్కూల్ ఆఫ్ డాన్స్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసి యువతకు భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో శిక్షణ అందించడంపై ప్రధానంగా దృష్టి సారించింది. ఫిలింస్ డివిజన్ ఆఫ్ ఇండియా 1971లో ఏల్చూరి విజయరాఘవ రావు సంగీత దర్శక త్వంలో "యామినీ కృష్ణమూర్తి" పై 20 నిమిషాల ఒక డాక్యుమెంటరీ సినిమా తీసింది. క్షీరసాగర మథనం నృత్య నాటికను భారత మలి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణన్ ముందు ప్రదర్శించి ఆయన నుండి ,"భా మావేణీ" బిరుదును అందుకున్నది. అంతే కాక యామిని సేవలను గుర్తించిన ప్రభుత్వం 1968లో పద్మశ్రీ 2001లో పద్మ భూషణ్ 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలను ప్రదానం చేసింది. 2014లో మహిళా దినోత్సవం సందర్భంగా శాంభవి స్కూల్ ఆఫ్ డాన్స్ సంస్థ యామినికి నాట్య శాస్త్ర పురస్కారాన్ని అందించింది. 2017లో విశాఖ పట్నంలో విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ వారు ఈమెకు స్వర్ణ కమలం బహూకరించి "నాట్య విద్యాభారతి" అనే బిరుదును ఇచ్చి సత్క రించారు. వివాహం చేసుకోకుండా అవివాహితగానే వుండి నాట్యరం గానికి తన పూర్తి జీవితాన్ని అంకితం చేసిన కళా తపస్వి నిగా గుర్తింపు పొందినది. ప్రముఖ భరతనాట్యం, కూచిపూడి కళాకారిణి యామినీ కృష్ణమూర్తి(84) వయస్సురీత్యా అనారోగ్య సమస్యలతో 2024 ఆగస్టు 3న తుదిశ్వాస విడిచారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# బహుముఖ ప్రజ్ఞాశాలి రొట్టె విశ్వనాథశాస్త్రి



తెలంగాణ ప్రాంతంలో అక్కడక్కడా, అప్పుడప్పుడూ, సాహిత్యపు గుబాళింపులే తప్ప, సాంస్కృతిక వికాసం అంతగా లేని రోజుల్లో, జనసామాన్యానికి గ్రామీణ ప్రజానీకానికి, జానపద కళారూపాలు ప్రధాన వినోద సాధనాలుగా ఉన్న కాలంలో, దృశ్య కావ్యం పరంప రకు మెరుగులు దిద్ది, సాంప్రదాయ నాటక రంగానికి వెలుగు బాట చూపిన వైతాళికులు, ధర్మపురి క్షేత్రానికి చెందిన రొట్టె విశ్వనాథ శాస్త్రి... రంగస్థల నటునిగా, ప్రయోక్తగా, దర్శకుడిగా, రచయితగా, కవిగా, పౌరాణిక, సాంఘిక సేవా తత్పరునిగా, దివంగత భారత ప్రధాని పాముల పర్తి వెంకట నరసింహారావుకు అత్యంత అంతరం గికుడిగా, రాష్ట్రపతితో కూడి పలువురు ముఖ్యమంత్రులు, శృంగేరి తది తర పీఠాధిపతులు, ఇతర ప్రముఖులచే సన్మానితులై, లబ్ద ప్రతిష్టులు అయినారు శాస్త్రి. సుప్రసిద్ధ, పౌరాణికులు తెలంగాణలో శిష్య పరంపరను కలిగి, సాంప్రదాయ శ్రీ నర సింహపీఠ నిర్వాహ కులైన రొట్టె చంద్రశేఖర శాస్త్రి, పరమపావని యైన యమునమ్మ లను తొలి సంతానంగా 1936 మార్చి 17న ధర్మపురిలో జన్మించారు విశ్వనాథుడు. తెలంగాణలో మొట్ట మొదటిదై, 85కు పైగా వసంతాలు పూర్తి చేసుకున్న ధర్మపురి 'శ్రీ లక్ష్మీ నరసింహ నాట్య మండలి వ్యవస్థాపకులలో ఒకరై, కాకర్ల లక్ష్మీకాంత శాస్త్రి, సంగనభట్ల మాణిక్య శాస్త్రిలతో కూడిన పౌరాణిక త్రయంలో ఒకరైన, తండ్రి చంద్రశేఖర శాస్త్రి నుండి, అనువంశిక కళాత్మకతను సంతరించుకుని, తన 14వ యేట ముఖానికి రంగు పులుముకుని 'లవకుశ', 'భక్త ప్రహ్లాద', 'శ్రీ కృష్ణ తులాభారం', 'చింతామణి', 'వీర కాపయ', 'వీర పాండ్య కట్ట బొమ్మన' ఒక్కటే మిటి వందలాది నాటకాలలో 'శ్రీకృష్ణుడు', ''దుర్యోధనుడు', 'గయుడు', 'బిల్వ మంగళుడు' తదితర పాత్రలకు ఆయన జీవం పోశారు. 1959లో కృష్ణశాస్త్రి నటనకు మంత్ర ముగ్ధులైన పి.వి. నరసింహారావు, విశ్వనాథ శాస్త్రిని 'నటరత్న' బిరుదుతో సన్మా నించారు. శృంగేరీ శారదా పీఠాధిపతి పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామిచే ఉత్తమ పౌరాణికులుగా సన్మానం పొందారు. కుర్తాళం పీఠాధిపతిచే 'వైదిక ఆగమాలంకార బిరుదు పొందారు. 1995లో ఢిల్లీలో ఆగమశాస్త్రం అంశంపై ప్రసంగించి శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీచే సన్మానితులు అయినారు. 1999 మార్చి 18న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రవీంద్రభారతిలో శాస్త్రిని సన్మానించారు. 1968 లో దివాకర్ల వెంకటావ ధాని శాస్త్రిని 'అపర పీసపాటి' బిరుదాంచితుల గావించారు. ఈలపాట రఘురా మయ్య, విశ్వనాథ శాస్త్రిచే, పౌరాణిక పద్యాలు చదివించుకుని సన్మా నించారు. ఆంధ్రనాటక అకాడమీ నాటి కార్యదర్శి ఏ. ఆర్. కృష్ణ, విశ్వనాథ శాస్త్రి పద్య పఠన నైపుణ్యాన్ని కొనియాడారు. 2007లో తెలుగు నాటకరంగ దినోత్సవ సందర్భంగా, కరీంనగర్ కలెక్టర్ చే వృద్ధ కళాకారునిగా సన్మానించ బడినారు. 1963లో ఆంధ్రప్రభ అనంతరం 'సారస్వత జ్యోతి' 'జయంతి', 'గౌతమి' దేవాదాయ శాఖ వారి 'ఆరాధన' పత్రికలకు పలు అంశాలపై వ్యాసాలు రాశారు. నాటి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ముదుగంటి రాంగోపాల్ రెడ్డితో కలిసి ఢిల్లీ వెళ్లి, రాష్ట్రపతి భవన్లో నాటి రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీ అహ్మద్, దేశ ప్రథమ పౌరుని కోరికపై, శ్రీకృష్ణ రాయబారం లోని పద్యాలను రాగ, శ్రావ్య యుతంగా గానం చేసి ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానంగా, కృష్ణుడు రాయబారిగా చూపిన సామ దాన భేద దండోపాయాలను వివరించగా, రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ మంత్ర ముగ్ధులై, తమకు చేసిన సన్మానాన్ని, అభినందించిన సంఘటనను, ఆజన్మాంతం గుర్తుంచు కుంటామని విశ్వనాథ శాస్త్రి చెపుతుండే వారు. 2020 ఆగస్టు 4న ఆయన ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. కవిగా, పండితునిగా, రచయితగా, పౌరాణిక నటునిగా, పౌరాణికునిగా, దర్శకుడిగా, ఎందరో నటులను, మరెందరో భాషా పండితులను తీర్చిదిద్దిన, సంస్కృతాంధ్ర ఓరియెంటల్ సాయం డిగ్రీ కళాశాల శాశ్వత భవన నిర్మాణానికి, తమ సన్నిహితులైన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తోడ్పాటుతో కృషి చేసిన, దివంగత ప్రధాని పి.వి.సన్నిహితుల సమ కాలికులు, శ్రీ నృసింహ గురు పీఠ నిర్వాహకులు, పౌరాణి కులు, రాష్ట్ర ప్రభుత్వ సన్మానితులు, ప్రముఖ పండితులు ధర్మపురి వాస్తవ్యులు రొట్టె విశ్వనాథ శాస్త్రి మృతి ధర్మపురికే గాక, తెలంగా ణకు తీరని లోటు.

**రామ కిష్టయ్య సంగనభట్ల... 9440595494**

## సమస్యల చట్రంలో
# సింగిల్ వర్కింగ్ మహిళలు



మహిళలు అంటేనే మగమహారాజులకు చులకన. పురుషాధిక్య సమాజంలో మహిళ నేటికీ ద్వితీయ శ్రేణి పౌరురాలే. బాలికలు, యువతులు, మహిళల పట్ల మృగాళ్ల చూపులు నేటికీ ముళ్ల వలె గుచ్చుకుం టున్నాయి. లైంగిక హింసలు జరుగుతూనే ఉన్నాయి. వివిధ ఉద్యోగ ఉపాధులు, పలు రకాల పనులు చేసుకుంటున్న మహిళలకు భద్రత కరువు అవుతున్నది. పని ప్రదేశంలో వివక్ష కోరలు విప్పుతు న్నారు. కాలక్రమంలో క్రమంగా సమాజ దృక్కోణం మారుతోంది. నేటి విద్యాధికులైన మహిళలకు కొంత ఆదరణ పెరుగుతోంది. నేటి డిజిటల్ యుగంలో వర్కింగ్ వూమెన్స్ లేదా పని చేస్తున్న మహిళలు పలు రకాల సమస్యలకు లోనవుతున్నారని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. తమ తమ ఉద్యోగ ఉపాధుల్లో ఉన్న సింగిల్ వర్కింగ్ మహిళల వేదనలు వర్ణనాతీతం. పురుషులు లేదా వివాహిత మహిళలతో ధీటుగా లేదా మెరుగైన సేవలు చేస్తున్న ఒంటరి మహిళల సమస్యలు మరింత జటిలంగా ఉన్నాయి.

**సింగిల్ వర్కింగ్ వుమెన్స్ దినం-2025 :**

వివాహం కాని లేదా చేసుకోని మహిళలు, వితంతువులు పనుల చేసుకుంటున్న వారిని "సింగిల్ వర్కింగ్ వుమెన్స్" లేదా "పనులు చేసుకుంటున్న ఒంటరి మహిళలు" అని పిలుస్తున్నాం. పలు వర్కింగ్ నూనెని తమ కుటుంబ భారాలను మోస్తూ వృత్తిలో సహితం రాణిస్తున్నారు. ఇలాంటి సింగిల్ వర్కింగ్ వూమెన్స్ పట్ల సమాజం పలు అపోహలను కలిగి వారిని కించపరచడం జరుగు తోంది." బార్బారా పైనే" అను వ్యక్తి చొరవతో సింగిల్ వర్కింగ్ వుమెన్స్ సమస్యల పట్ల అవగాహన కలిగిస్తూ, వారికి ప్రోత్సహించడానికి లేదా అభినందించడానికి ప్రతి ఏట 04 ఆగస్టు రోజున "సింగిల్ వర్కింగ్ వుమెన్స్ దినం" పాటించడం జరుగుతోంది. సింగిల్ వర్కింగ్ వుమెన్స్ చేస్తున్న కృషి, నమోదు చేసుకుంటున్న విజయాలు, బలాలు, ఎపిక్, సృజన, ధైర్యం, ఆత్మవిశ్వాసం లాంటివి గుర్తించకుండా లింగ వివక్ష చీరడం సోచనీయం. వృత్తిలో నిబద్ధత, కుటుంబ భారం మోయడం, వ్యక్తిగత జీవితాన్ని గడపడంలో సమతుల్యతను చూపడం ఒక ప్రశంసనీయ అనుభవం.

**భారత్‌లో సింగిల్ వర్కింగ్ వుమెన్స్ సమస్యలు:**

సింగిల్ వర్కింగ్ వుమెన్స్ సమస్యలు భారతంలో అధికంగానే ఉన్నాయి. సామాజిక దురభి ప్రాయాలు, భద్రత చిక్కులు, వృత్తితో పాటు కుటుంబ వ్యక్తిగత పనుల మధ్య సమతుల్యత లోపించడం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, చిన్నచూపు చూడడం, అతి తక్కువ వేతనాలు ఇవ్వడం, వివాహం కాలేదని ఎగతాళిగా చూడటం, ఆర్థిక అభద్రత, విజేతలైన సింగిల్ వర్కింగ్ వుమెన్స్‌కు తగిన గుర్తింపు ఇవ్వకపోవడం, సమాజ నిరాదరణకు గురవడం, పనిలో పదోన్నతులు కల్పించకపోవడం లాంటి పలు సమాళ్లను నేటి భారత ఒంటరి మహిళలు ఎదుర్కొంటున్నారు. ఈ విధమైన వివక్షలను ఎదుర్కొంటున్న సింగిల్ వర్కింగ్ వుమెన్స్ మానసిక ఒత్తిడి, ఆందోళన లాంటి అనారోగ్యాలకు దగ్గర అవుతున్నారు. వ్యక్తిగత విషయాలు, కుటుంబ సభ్యుల సమస్యలు, వృత్తిలో వేధింపులు లాంటివి పెరగడంతో సింగిల్ వర్కింగ్ వుమెన్స్ బతుకులు దుర్భరంగా మారుతున్నాయి. ఇలాంటి సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పట్ల పౌర సమాజం తగిన విధంగా ఆదరించడం, వారి సేవలను కొనియాడడం, వారికి అవసర చేయూతను ఇవ్వడం జరగాలి. సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పిల్లలకు తగిన అవకాశాలు కల్పించడం కొనసాగాలి. సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పట్ల మానవ దృక్కోణం మారాలి, వారికి అండగా పౌర సమాజం నిలవాలి.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి , 9949700037**

# ఓటమి ఎరుగని నాయకురాలు నందిని సత్పతి

ఆమె ముఖ్యమంత్రి. దేశంలో ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన ద్వితీయ మహిళ. ఐదున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఓటమి ఎరుగని ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న నాయకురాలు. భారత దేశాన్ని అప్రతి హతంగా కొంతకాలం ఏలిన దేశ తొలి తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీకి అత్యంత సన్నిహితురాలు, విశ్వస నీయురాలు. ఆమెనే ఐరన్ లేడీ ఆఫ్ ఒడిశాగా పేరెన్నిక గన్న నందిని సత్పతి. నందిని సత్పతీ (1931 జూన్ 9 – 2006 ఆగస్టు 4), జూన్ 1972 నుంచి డిసెంబరు 1976 వరకు ఒడిశా రాష్ట్ర ముఖ్య మంత్రిగా చేశారు. 1931 జూన్ 9న ఆమె జన్మించారు. ఆమె తండ్రి పద్మభూషణ్ కలాండి చరణ్ పాణిగ్రాహి ఒడిశాకు చెందిన సుప్రసిద్ధ వ్యక్తి. ఆమె తాత స్వనేశ్వర్ పాణిగ్రాహి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ఆమె మామ భగవతి చరణ్ పాణిగ్రాహి ఒడిశాలో కమ్యూనిస్ట్ పార్టీ స్థాపకులు. ఆమె రెండుసార్లు ధెంకనల్ నుండి ఎంపీగా ఎన్నికయ్యారు. 1972 లో, సార్వత్రిక ఎన్నికల్లో నలుగురు మాజీ ముఖ్య మంత్రులతో ఆమె ఒంటరి పోరాటం చేసి విజయం సాధించారు. రావెన్షా కళాశాలలో ఒడియాలో ఆర్ట్స్ లో మాస్టర్స్ డిగ్రీ చదివేటప్పుడు, ఆమె కమ్యూనిస్ట్ పార్టీ విద్యార్థి శాఖ అయిన స్టూడెంట్ ఫెడరేషన్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. 1951లో కళాశాల విద్యకు రుసుములు పెరిగిన నేపథ్యంలో ఒడిశాలో విద్యార్థులు నిరసన ఉద్యమం ప్రారంభించారు. ఆ తరువాత అది దేశవ్యాప్త ఉద్యమంగా రూపుదాల్చింది. ఆ ఉద్యమా నికి నందిని నాయకత్వం వహించారు. ఆ సమయంలో ఆమెపై లాఠీ చార్జి కూడా జరిగింది. మిగిలిన ఆందోళన కారులతో పాటు నందినిని కూడా జైలులో పెట్టారు. అక్కడే మరో విద్యార్థి నాయకుడు దేవేంద్ర సత్పతీని కలిశారు ఆమె. తరువాత వారిద్దరూ వివాహం చేసుకున్నారు. దేవేంద్ర ధేన్కనల్ నియోజకవర్గం నుంచి లోక్ సభకు ఎంపిగా రెండు సార్లు ఎన్నికయ్యారు. నందిని సత్పతి 1962 లో రాజ్యసభలో ప్రవేశించారు. ఇందిరా గాంధీ ప్రధాని అయిన తరువాత, నందిని సత్పతిని తన మంత్రివర్గంలో సమాచార, ప్రసార ఉప మంత్రిగా, తదుపరి మంత్రిగా నియమించు కున్నారు. నందిని సత్పతిని ప్రధానమంత్రి ఇందిరా గాంధీ రాజకీయములో కుడి భుజంగా భావించే వారు. బిజు పట్నాయక్ మరికొంత మంది కాంగ్రెస్ పార్టీ నుండి నిష్క్రమించిన కారణంగా 1972 లో నందిని సత్పత్తి ఒడిశాకు తిరిగి వచ్చి, ముఖ్యమంత్రి (జూన్ 1972 నుండి 1976 డిసెంబర్వ) అయ్యారు. అలా ఒడిశా మొదటి మహిళా ముఖ్యమంత్రిగా ఉన్నారు. భారత దేశంలో ముఖ్యమంత్రి అయిన రెండవ మహిళగా చరిత్రలో నిలిచారు. ఆమె వ్యక్తిత్వంలో ఫైర్ బ్రాండ్ నాయకత్వాన్ని గుర్తించిన ఇందిరా గాంధీ ఆశీస్సులతో నందిని ముఖ్యమంత్రిగా తొలి సారిగా జూన్ 14, 1972 లో బాధ్యతలు స్వీకరించారు. భారత దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు ఆమె పదవీకాలం ఒక సంవత్సరంలో ముగిసింది. మార్చి 6, 1973 నుండి డిసెంబర్ 16, 1976 వరకు ఆమె రెండవసారి తిరిగి ఎన్ని కయ్యారు. నందిని సత్పత్తిని 'ఐరన్ లేడీ ఆఫ్ ఒడిశా' అని 1998 పిలిచేవారు. నందిని సత్పతి రాజకీయాలలోనే లోనే గాక ఒక రచ యితగా గుర్తింపు పొందారు. ఆమె తస్లిమా నస్రీన్ నవల లజ్జాను ఒడియాలోకి అనువదించారు. అది చేసిన ప్రధాన సాహిత్య రచన. నందిని సాహిత్య రచనలు ఇతర భాషల లోనికి అనువదించబడి ప్రచురించ బడ్డాయి. సాహిత్యానికి ఆమె చేసిన కృషికి, 1998లో సాహిత్య భారతి సమ్మన్ అవార్డును అందుకుంది. ఆమె ముఖ్య మంత్రిగా పని చేసినప్పుడు ఒడియా జాతీయ అత్యవసర పరిస్థితి ఆమె రాజకీయ జీవితంలో కష్టతరమైన సవాలు. కొందరు రాజకీయ నాయకులను అరెస్టు చేయడంతో ఆమె విమర్శలు ఎదుర్కొన్నారు. అల్లకల్లోల సమయంలో ఆమె చేసిన మితిమీరిన చర్యలకు ఆమె ఎప్పుడూ మద్దతు ఇవ్వలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆమె చేసిన పనితీరు దాదాపు ప్రతి రంగంలోనూ వృద్ధిని సాధించింది. ముఖ్యంగా, మహిళల సాధికారత, గ్రామీణ వృద్ధి, కళ, సంస్కృతి, విద్య వంటి రంగాలలో, ఆమె విశేషమైన చర్యలు తీసుకున్నారు. కార్యక్రమాలు నేటి వరకు ప్రజల జ్ఞాపకాలలో మరవలేనిది రాజకీయ పరిశీకులు పేర్కొంటారు. రైతులు లేదా వ్యవసాయ దారులు కాని భూములను తమ ఆధీనంలో ఉంచిన కొద్దిమంది వ్యక్తుల చేతుల నుండి భూములను విడిపించే ప్రత్యేకమైన భూ సంస్కరణలు చట్టాన్ని తీసుకురావడం ఒక చరిత్రగా ఒడిశా రాష్ట్ర ప్రజలలో మిగిలి పోతుంది. నందిని సత్పతి 2006 ఆగస్టు 04 న భువనేశ్వర్ లోని తన నివాసంలో అనారోగ్యంతో మరణించారు.

**రామ కిష్టయ్య సంగనభట్ల... 9440595494**

## వేదాధారిత సేవా సంస్కృతి సంప్రదాయాలు...
# తిరుమల పవిత్రోత్సవాలు

శ్రీవారి ఆలయ ప్రవేశ ద్వారం లోనే భక్తుని హృదయం నిలకడగా అయ్యేలా చేసే పవిత్రత అనేది అనుభూతి చెందే తత్వం. ఆ తత్వానికే రూపం – పవి త్రోత్సవాలు. వేద విజ్ఞానంతో, ఆగమ విధానాలతో, భక్తి పారవశ్యంతో తిరు మలలో ప్రతి సంవత్సరం ఆచరించబడే పవిత్రోత్సవాలు ఆలయ నిత్య కైంకర్యాల పరిశుద్ధిని పునఃస్థాపించే ప్రత్యేక ఆధ్యాత్మిక క్రియ. ఈ సంవత్స రంలో ఈ ఉత్సవాలు ఆగస్టు 4వ తేదీ సోమవారం నుండి 6వ తేదీ బుధవారం వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగ నున్నా యి. వీటిని "దోష నివారక మహోత్సవాలు" అనే ప్రత్యేక నిర్వచనంతో శాస్త్రీయంగా గుర్తించారు. వైదిక సూత్రాలలో, పురాణాలలో, ముఖ్యంగా గరుడ పురాణంలో – "ఆలయ ఆరాధనలలో మానవత్వం వల్ల అపచారాలు జరిగితే, వాటి పరిహారానికి దైవ తృప్తిని కలిగించే శుద్ధి కరణ కర్మలు అవసరం" అని స్పష్టంగా పేర్కొన బడింది. దేవతా మూర్తులకు సమర్పించే సేవలు పవిత్రతతో కూడి ఉండాలని, ఇతరత్రా యాంత్రికత వల్లా, జాగ్రత్తల లేమితోనైనా జరిగే అన్యాయం దేవతా శక్తిలో లోపం కలిగించ కూడదనే ఉద్దేశ్యంతోనే ఈ పవిత్రోత్సవాల సాంప్రదాయ క్రతువు ప్రారంభమవుతుంది. వీటి పరిపూర్ణతకు వైకానస ఆగమ సూత్రాలే ఆధారం. తిరుమలలోని అర్చకులు, వేద పండితులు, ఆగమ విద్యా నిపుణులు కలసి మూడు రోజుల పాటు ఈ పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. నిత్య పూజలతో పాటు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి వారు ఈ సమయంలో విశేష అర్చన, హోమాదులు స్వీకరిస్తారు. పవిత్రోత్సవాలకు ముందు రోజు (ఈ సంవత్సరం ఆగస్టు 3న) అంకురార్పణ కార్యక్రమం జరుగుతుంది. ఈ ప్రక్రియ వేద మంత్రోచ్చారణల మధ్య విత్తనాలను భూలోకానికి సమర్పించే విధానంగా జరుగుతుంది. ఇది సంకల్పాత్మకమైన కార్యక్రమం. ఆ తరువాతి రోజు (ఆగస్టు 4) మొదటి పవిత్ర సమర్పణ జరుగుతుంది. నాణ్యమైన సువాసన తంతువులతో తయారుచేసిన రంగురంగుల పవిత్ర మాలలను – మూలవి రాట్ స్వామి వారికి, ఉప దేవతలకు, ఆలయ ద్వారాలకు, ధ్వజ స్తంభానికి, కల్యాణ మండపాలకు అర్చకులు భక్తిశ్రద్ధలతో సమర్పిస్తారు. వేద మంత్ర ధ్వనుల మధ్య ఆలయం అంతా ఈ పవిత్రత ధ్వజాలతో కళకళలాడుతుంది. రెండవ రోజు (ఆగస్టు 5) శ్రీవారి విగ్రహాలపై ప్రత్యేకంగా పవిత్ర తంతువు లను చుట్టి, యాగశాలలో సుదర్శన హోమానికి ముందు వేద పారాయ ణంతో పూజా విధానాలు కొనసాగుతాయి. యాగశాలలో 'సుదర్శన చక్రం' ప్రతిష్ఠితమై, "ఓం నమో భగవతే మహా సుదర్శనాయ" మంత్రోచ్చారణలతో హోమంలో పవిత్ర ఆహుతులు సమర్పించ బడతాయి. పవిత్రోత్సవాల చివరి రోజు (ఆగస్టు 6) పూర్ణా హుతితో ఉత్సవానికి ముగింపు పలికినా, ఆ రోజు సాయంత్రం మలయప్ప స్వామివారి ఉత్సవమూర్తిని శ్రీవారి తూర్పు మాడ వీధులలో ఊరేగింపు నిర్వహించ బడుతుంది. ఇది భక్తులకు కన్నుల పండువగా ఉంటుంది. పవిత్రోత్సవాల పరంపర గత మూడు శతాబ్దాలుగా తిరుమలలో నిర్విరామంగా కొనసాగుతుంది. 15వ శతాబ్దానికి చెందిన తాళ్ళపాక అన్నమాచార్యులు తన సంకీర్తనల్లో "పవిత్రతనే భక్తి శ్రేష్ఠత"గా వివరించడంలో విశేషం ఉంది. ఆయన కాలంలో తిరుమల ఆలయ ఆచార వ్యవస్థ మరింత క్రమబద్ధమైనదిగా మారింది. "శుద్ధి చేయి మనస్సు – శ్రీని వాసుని సేవకు సిద్ధమా" అనే భావం అనేక నిర్ణీత కైంకర్యాలకు సంకేతంగా నిలుస్తుంది. ఆయన ఆచారాలపై ఆధారపడి ఇప్పటికీ తిరుమలలోని పవిత్రో త్సవాలు ఆచరించ బడుతున్నాయని అర్చకుల అభిప్రాయం. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు పేర్కొన్న గణాంకాల ప్రకారం 2024లో పవిత్రోత్సవాల ముగింపు రోజు సాయంత్రం జరిగిన ఊరేగింపులో దాదాపు 2.6 లక్షల భక్తులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. 2025 పవిత్రోత్సవాలకు ఈ సంఖ్యను మించనున్న భక్తజన హాజరును టీటీడీ అంచనా వేస్తోంది. ఇందుకోసం ప్రత్యేక దర్శన టికెట్లు, వెదురుగడలు, భక్తులకు ఆహ్లాదం, ఆనందం, తన్మయత్వం కల్గించే విధంగా ఆధునిక సౌకర్యాలన్ని సిద్ధం చేస్తున్నారు. అంతే కాక, ఈ పవిత్రోత్సవాల సందర్భంగా తిరుమల నాదస్వర వాద్య కళాకారులు, వేదగోష్ఠి, భజనగోష్ఠులు సంపూర్ణంగా ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మికంగా నింపనున్నారు. తిరుమల పవిత్రోత్సవాల్లో పాల్గొనడం అంటే కేవలం దైవదర్శనం కాదనేది ఆలయ అర్చకుల ఉద్దేశ్యం. దీని వెనుక అర్థవంతమైన ఒక ఆత్మీయ తపస్సు ఉంది. పవిత్రోత్సవాల సందర్భంలో నియమాలను పాటిస్తూ, శ్రద్ధతో పూజా కార్యక్రమాలలో పాలుపంచు కోవడం ద్వారా భక్తునికి లోప రహితమైన మనస్సుతో స్వామివారి కృపను పొందే మార్గం ఏర్పడుతుంది. ఈ విధంగా తిరుమల పవిత్రోత్సవాలు – వేదానుసారంగా, ఆగమ అనుసారంగా, అనుభవానుసా రంగా – తిరుమల శ్రీవారి ఆలయ ఆధ్యాత్మిక జీవన తంత్రమే అని చెప్పవచ్చు. ఇది కేవలం తంత్రము కాదు, తపస్సు. ఇది కేవలం విధానం కాదు, భక్తి. ఇది కేవలం ఉత్సవం కాదు, ఆధ్యాత్మిక శుద్ధి యజ్ఞం. ప్రతి ఒక్క భక్తుని హృద యంలో భగవంతుని సేవ పవిత్రంగా స్థిరపడేందుకు తిరుమల పవిత్రోత్సవాలు ఒక దివ్య ఆహ్వానం. ఈ మూడు రోజుల పవిత్ర యాత్ర ద్వారా భక్తుని కి దేవతా సాన్నిధ్యం, ఆత్మ శాంతి, సర్వదోష పరిహారం లభిస్తాయి. శ్రీవారికి సమర్పించే పవిత్ర తంతువులు ఒక్క ఆలయ విగ్రహానికి మాత్రమే కాదు – మన జీవితాల్లోని మలిన భావాలకు కూడా అడ్డుగోడగా నిలుస్తాయి. 2025 ఆగస్టు 4న ప్రారంభమయ్యే ఈ పవిత్రోత్సవాల సందర్భంగా తిరుమల కొం డ మొత్తం పవిత్రత ప్రవాహంగా మారబోతోంది. ఈ దినాల్లో ఆత్మాన్వేషణ, పాపపరిహారం, దైవానుగ్రహం – ఈ త్రిత్వం మన జీవితంలో స్పష్టంగా ప్రత్యక్షమవుతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

## మంత్రికి గజమాలతో మాలల ఆత్మీయ సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని పట్టణ మాల సంఘం సభ్యులు ఆదివారం తెలంగాణ రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి ని ఘనంగా సన్మానించారు. ఆత్మీయ పౌర సన్మాన కార్యక్రమంలో భాగంగా ఉదయం పెద్దపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం కార్పొరేషన్ ఏరియా నుండి తరలి వెళ్ళి సంఘం సభ్యులు గజమాల వేసి, ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీ అధ్యక్షులు డాక్టర్ నియల్, మాల సంఘం అధ్యక్షులు సోగాల వెంకటి, ప్రధానకార్యదర్శి మర్రి ఐలయ్య, జన విజ్ఞాన పరిషత్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు, జూపాక పోశం, సంఘం సమన్వయకర్త నంది నరేష్, సంఘం సీనియర్ నాయకులు ముక్క సుదర్శన్, దేవ వెంకటేశం, మాజీ కార్పొరేటర్ కత్తరమళ్ళ రమేష్, బొమ్మక వెంకటేశ్వర్లు, కొండ కుమార్, ఎరుకల లింగమూర్తి, ఎ.లింగయ్య, దాసరి రమేష్, పెద్దపల్లి జిల్లా వివిధ మండలాల నుండి వచ్చిన మాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గాండ్ల మోహన్‌ని పరామర్శించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఇటీవల మెడికవర్ కరీంనగర్ హాస్పిటల్ లో గుండెపోటు చికిత్స తీసుకొని డిశ్చార్జ్ అయిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఫార్మర్శించి కుటుంబ సభ్యులను ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు ఆయనతోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి చొప్పరి సదానందం కాలేశ్వరం డైరెక్టర్ బొంపల్లి రాజయ్య జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సూర్య సమ్మయ్య మరియు నాయకులు కాటన్ సత్యం వనం రామచంద్రరావు నాంపల్లి సతీష్ తీగల సమ్మయ్య ముత్యాల శ్రీనివాస్ కాడిపెల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఘన సన్మానం

**- కమాన్పూర్‌లో ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం**



**మంథని, (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలంలో ఆగస్టు 1న ఆటో డ్రైవర్లకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఆటో డ్రైవర్ల సేవలను గుర్తించి గౌరవించేందుకు ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు శీను బాబు ఆదర్శాలను అనుసరిస్తూ, ప్రజలకు నిత్యం సేవలందిస్తున్న ఆటో డ్రైవర్లను గౌరవించడం లక్ష్యంగా ఈ వేడుక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ ఆటో వృత్తిలో ఉన్నవారు కేవలం ఉపాధి పొందడమే కాకుండా, సమాజ నిర్మాణంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి శ్రమకు గుర్తింపు ఇవ్వాలన్నదే తమ ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రొంపికుంట గ్రామ మాజీ సర్పంచ్ కుందారపు బాబు, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, బాద్రపు శంకర్, కొలే నరేందర్, గుమ్మడి శ్రీనివాస్ తదితరులు సమర్థవంతంగా నిర్వహించారు. సన్మానితులుగా పాల్గొన్న ఆటో డ్రైవర్లందరికీ పూలహారాలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. **యూనియన్ కార్యవర్గం వివరాలు:** ప్రెసిడెంట్: సుర శ్రీనివాస్, యూనియన్ సభ్యులు:గౌస్, హైమాత్, జమీరఖాన్, సతీష్, రషీద్, అన్సర్, ఇమ్రాన్, జావీద్ డ్రైవర్ల జీవితాలలో గుర్తింపు, గౌరవం, కొత్త ఉత్సాహాన్ని నింపిన ఈ కార్యక్రమాన్ని పాల్గొన్న వారు హృదయపూర్వకంగా అభినందించారు.

## ఇండ్ల భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్, ఆగస్టు 3,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూరులో శనివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల భూమిపూజలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.ఇండ్లు మంజూరై నిర్మాణాలు మొదలుపెట్టని లబ్దిదారులు శ్రావణమాసంలో నిర్మాణాలు చేపట్టి గడువులోగా ఇండ్లు పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారు రమేశ్ గౌడ్, 8వ డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, నాయకులు కాల్వ మల్లేశం, కంది అశోక్ రెడ్డి, జాప ప్రశాంత్ రెడ్డి, చిందం కిష్టయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గం సమగ్ర అభివృద్ధియే మా ధ్యేయం..?

**◆ నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు మరియు కమాన్పూర్ మండల కాంగ్రెస్ సయ్యద్ అల్వార్.అధ్యక్షుడులకు సన్మాన కార్యక్రమం**





**మంథని, (ది క్రైమ్ న్యూస్):** మంత్రి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధియే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మంథని నియోజకవర్గంలోని రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచడంతో పాటు గుండారం జలాశయాన్ని ఆధునికరించే విధంగా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. తాము అధికారంలో ఉన్న కాలంలో ఈ ప్రాంత సర్వతోముఖ అభివృద్ధి కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఉద్ఘాటించారు. అలాగే నూతన కాంగ్రెస్ కార్యాలయం రిబ్బన్ కటింగ్ చేసి ఓపెన్ చేయడం అనంతరం గుండారం తాజామాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు ను అనారోగ్యంతో ఉన్న వారి ఇంటికి మంత్రివర్యులు వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు కమాన్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ అన్వర్ లతోపాటు పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# తలపునే గోదారి పారుతున్న ఈ ప్రాంతానికి నీళ్లివ్వకుండా ఎండబెట్టింది కాంగ్రెస్ పార్టీ

- తొలిసిఎం కేసీఆర్ హాయంలోనే రామగుండం ఎత్తిపోతల పథకానికి శ్రీకారం 90 శాతం పూర్తి
- ఎవరికో పుట్టిన బిడ్డ నా బిడ్డ అంటే అబద్ధం నిజం అవుతుందా
- రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించే నైతిక హక్కు కాంగ్రెస్ నేతలకు లేదు
- రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తలపునే గోదారినది పారుతున్న ఈ ప్రాంతానికి నీళ్లివ్వకుండా నాడు ఎండబెట్టింది కాంగ్రెస్ పార్టీ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలోనే రామగుండం ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసి 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని ఎన్నికల కొడ్ కారణంగా ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించలేకపోయామని రామగుండం ఎత్తిపోతల పథకం ఘనత అంతా మాజీ సిఎం కేసీఆర్‌దేనని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా మాజీ కేసీఆర్ చిత్ర పటానికి మాజీ ఎమ్మెల్యే చందర్ బిఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజలు సర్వస్వం కోల్పోయరని, ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి చుక్కనీరు దక్కని పరిస్థితి నాటి కాంగ్రెస్ పార్టీ హాయంలో నెలకొందన్నారు. ఈ ప్రాంత భూములను సస్యశామలం చేసేందుకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2018లో 80 కోట్లతో రామగుండం ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చూట్టారని వారి హాయంలోనే 90 శాతం లిఫ్ట్ పనులు పూర్తి కావడం జరిగిందన్నారు.ఎవరికో పుట్టిన బిడ్డ నా బిడ్డ అంటే అబద్ధం నిజం అవుతుందా అని ప్రశ్నించారు. ఎత్తిపోతలు ప్రాజెక్టులు అభివృద్ధి డి.ఎన్.ఏ బీ ఆర్ ఎస్ దే అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించే అర్హత లేదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ ప్రాంతానికి నీళ్ల అందించాలని కేసీఆర్ రామగుండం ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టి నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. 90 శాతం పనులు పూర్తి చేస్తే కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు కొబ్బరికాయ కొట్టడం తప్పా చేసింది ఏమి లేదని అన్నారు. ఈ ప్రాంతానికి కేసీఆర్ కారణంగానే నీళ్లు వస్తున్నందుకు కేసీఆర్ కు రామగుండం ప్రజల తరపున పాలాభిషేకం చేసి ధన్యవాదాలు చెప్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ మాజీ కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణీ గాధం విజయ బాదె అంజలి నాయకులు గోపు అయులయ్య యాదవ్ నారాయణదాసు మారుతి చెలకలపల్లి శ్రీనివాస్ అచ్చే వేణు చల్లా రవీందర్ రెడ్డి సింహచలం రత్నకర్ కుడుదుల శ్రీనివాస్ దొమ్మేటి వాసు సట్టు శ్రీనివాస్ ఆర్నపల్లి శ్రీనివాస్ వెంకటస్వామి బుర్ర వెంకటేష్ కుమార్ నాయక్ రామారాజు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.






## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**జమ్మికుంట, ఆగస్టు 3 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో విస్డం జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన నిర్వహించడం జరిగింది. మరి గతంలో 2007– 9 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని వివిధ రంగాల్లో సెట్ అయిన విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని ఆ యొక్క అనుభవాలను ఆ యొక్క మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈరోజు ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ఈ కార్యక్రమం పెట్టుకున్నందుకు అందరు కూడా సంతోషించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ రవీందర్, కళాశాలపై చైర్మన్ బండి ప్రభాకర్ మల్లారెడ్డి, ప్రిన్సిపల్ విజయేందర్ రెడ్డి, డైరెక్టర్లు మల్లయ్య కాంచన మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇతని అన్యోన్యంగా ఉంటూ వాళ్ళ ఫ్రెండ్షిప్ నుండి డెవలప్మెంట్ చేసుకొని వాళ్ళ యొక్క నిజజీవితంలో కూడా డెవలప్మెంట్ కావడానికి సహకరిస్తూ ముందుకు పోవాలని వాళ్ళు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉష్రశ్రీ అనిల్ వేణు సాయి కృష్ణ వెంకటేష్ రాజిరెడ్డి శ్రీనివాస్ రాము తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## డిల్లీ న్యాయవాద సదస్సులో ఇల్లంతకుంట యువ న్యాయవాది

**ఇల్లంతకుంట, ఆగస్టు 3,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గొల్లపల్లికి చెందిన యువ న్యాయవాది కడగండ్ల తిరుపతి శనివారం డిల్లీలో నిర్వహించిన న్యాయవాదుల సదస్సులో పాల్గొని తన ప్రెజెంటేషన్ ఇచ్చారు.రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళు ,, దృక్పథం, సవాళ్లు అనే అంశంపై సదస్సు నిర్వహించగా పరిష్కారాలకు సూచనలు, సలహాలతో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.సదస్సులో అనేకమంది సీనియర్ న్యాయవాదులు, జాతీయ కాంగ్రెస్ నేతలు,సీనియర్ రాజకీయ నేతల ముందు సాదారణ కుటుంబానికి చెందిన యువకుడు మాట్లాడే అవకాశం దక్కించుకోవడం గర్వించదగ్గ విషయమని కొనియాడుతూ తిరుపతికి మండల వాసులందరూ అభినందనలు తెలిపారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు

◆ నూతనంగా 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు జారీ: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ◆ పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల మంజూరు ◆ ధర్మపురిలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి నిధులు మంజూరు ◆ ధర్మారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి ఉత్తమ్



**పెద్దపల్లి ప్రతినిధి/ధర్మారం (ది క్రైమ్ న్యూస్):** ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతనంగా 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ధర్మారం మండలంలోని మార్కెట్ యార్డులో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, బీసి రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, లతో కలిసి 45 కోట్ల 15 లక్షలతో నిర్మించే ఐటీఐ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, 1092 పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. **రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి:** సమర్థత మారు పేరు తుమ్మల నాగేశ్వర రావు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులుగా రావడం అదృష్టమని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణాశాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మన ప్రభాకర్ కృషి చేశారని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ధర్మపురి నియోజకవర్గానికి తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. 1984 లో ఎన్.ఎస్.యూ.ఐ నాయకునిగా 40 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ లో ఉన్నారని, పార్టీ కార్యకర్త నుంచి రాష్ట్ర కేబినెట్ మంత్రి స్థాయికి ఎదిగారని అన్నారు. నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి గా నేడు లక్ష్మణ్ ఉన్నారని , ఆయన కోరిన ప్రతి అంశం పూర్తి చేస్తామని అన్నారు. ధర్మపురి నియోజకవర్గం సమీపంలో గోదావరి నది పారుతున్నా ఇక్కడ ప్రాజెక్టు కట్టలేదని అన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసామని అన్నారు. బోమ్మరెడ్డి పల్లి గ్రామం దగ్గర మైనర్ కాల్వ పెండింగ్ పనుల పూర్తి 5 కోట్ల రూపాయల, ఎస్సారెస్పీ స్టేజి 1 మేడారం లింక్ కేనాల్ పూర్తి చేసేందుకు 3 కోట్ల 26 లక్షలు, యశ్వంత్ రావు పూర్ చెరువు పూడికతీత పనులకు అవసరమైన నిధులు, ధర్మారం లో ఉన్న 6 లిఫ్ట్ నిర్వసణ, మరమ్మత్తు పనులకు 82 లక్షలు, అక్కెపల్లి లిఫ్ట్ పెండింగ్ పనులకు నిధులను మంజూరు చేస్తామని అన్నారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని, గోదావరి వాటర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ అభ్యంతరాల మేరకు ఆ ప్రతిపాదనను తిరస్కరించడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో గోదావరి జలాల ట్రిబ్యునల్, ఏపీ పునర్విభజన చట్టం కు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. 3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు , భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు. 3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దోడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు రాష్ట్ర వ్యాప్తంగా జారీ చేశామని , ప్రస్తుతం 98 లక్షల 58 వేల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో ప్రాంతంలో అదనంగా 9600 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి అదనంగా 19480 మంది పేదలకు రేషన్ అందిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా 84% జనాభా కు ఉచితంగా సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. **ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు:** పార్టీ కార్యకర్త నుంచి మంత్రి వరకు స్థానిక లక్ష్మణ్ కుమార్ ఎదిగారని అన్నారు. ధర్మపురి అభివృద్ధి కోసం అవసరమైన అన్ని పనులు మంజూరు చేస్తామని అన్నారు. గతంలో విధ్వంసం జరిగిన పాలనను గత 20 నెలల కాలంలో గాడిలో పెడ్తున్నామని అన్నారు. నీటిపారుదల శాఖ లో 10 వేల కోట్ల విద్యుత్ బకాయిల, 40 వేల కోట్ల బిల్స్ బకాయి పెట్టారని అన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేర్చే దిశగా శక్తి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీర్వాదం అందించాలని కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఏ పని ఉన్నా తాను తీసుకుర్తుటానని అన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని అన్నారు. వరి, పత్తి, మిర్చి పంటలతో రైతులకు నష్టం వస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం దేశం లక్షల కోట్లు ఖర్చు చేసి ఆయిల్ కొంటున్నామని, సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. **మంత్రి పొన్నం ప్రభాకర్:** నూతన రేషన్ కార్డుల జారీ తో పాటు ప్రస్తుతం ఉన్న కార్డులలో నూతన సభ్యుల నమోదు జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నమోదు చేసి రైతు పండుగ చేశామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని అన్నారు. శ్రావణ మాసంలో రేషన్ కార్డుల పంపిణీ పండుగ జరుగుతుందని అన్నారు. మహిళలు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం చేస్తే 200 కోట్ల జీరో టికెట్లు జారీ చేసి 6680 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. గురుకులాలో 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. **మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ :** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో పేదల సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని అన్నారు. మంత్రులను కోరిన వెంటనే సమయం అందించారని తెలిపారు. ప్రతి ఎన్నికల సమయంలో తనకు లీడ్ ధర్మారం మండలం ఇచ్చిందని తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను నిర్మిస్తామని మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు మాట ఇచ్చి తప్పారని, అసెంబ్లీ లో మాజీ సీఎం కేసిఆర్ సైతం ప్రకటించారని అన్నారు. మా ప్రాంతం నుంచి నీళ్ళు ఇతర ప్రాంతాలకు తరలించారని, ఇక్కడ రైతుల పక్షాన అనేక పోరాటాలు చేసినప్పటికీ పనులు చేయలేదని అన్నారు. ధర్మపురి ప్రాంతంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇవ్వాలని పోరాటాలు చేస్తే గత ప్రభుత్వాలు అణిచివేసాయని అన్నారు. వ్యవసాయం పై ప్రజలు అధికంగా ఆధారపడి ఉంటారని అన్నారు. వెల్గటూర్, ధర్మారం చివరి ఆయకట్టు నీరు వచ్చేలా ప్లాన్ చేయాలని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ 10 లక్షల మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముత్తునూరు లిఫ్ట్ మోటార్లు కాలిపోయాయని, 82 లక్షలు మరమ్మత్తు కోసం మంజూరు చేయాలని, 1200 ఎకరాల ఆయకట్టు నీరు వస్తుందని అన్నారు. బొమరెడ్డిపల్లి కాల్వ 60 శాతం పూర్తి చేశామని, 7 నుంచి 8 కోట్ల మంజూరు చేస్తే 8 గ్రామాలకు నీరు అందుతాయని అన్నారు. ఎస్సారెస్పీ మేడారం అనుసంధానం ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన కోరారు. యశ్వతరావు పేట చెరువు పూడికతీత పనులు పూర్తి చేయాలని అన్నారు. గత ప్రభుత్వం ఎప్పుడు పేదల సంక్షేమం కోసం కార్యక్రమాలు చేయలేదని అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం సరఫరా , రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, అదనపు కలెక్టర్ డి.వేణు, పెద్దపల్లి ఆర్.డి.ఓ బి. గంగయ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

# స్నేహానికి నిలువెత్తు నిదర్శనం

◆ స్నేహమే ప్రాణంగా.. చిన్ననాటి స్నేహితులతో ఆలయ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవలందిస్తున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ పై ప్రత్యేక కథనం స్నేహితుల దినోత్సవం సందర్భంగా మీకోసం.....

**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** నువ్వు నీ స్నేహితుల గురించి చెప్పు.. నేను నీ గురించి చెప్తా అనేది ఒక ఆంగ్ల సామెత. అంటే ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వం ఏమిటి అనేదానికి స్నేహమే కొలమానం. నాకు ఈ లోకంలో నా అనే రక్తసంబంధీకులు బంధువులు ఎవరూ లేరు అని చెప్పేవాళ్ళు ఎందరో ఉన్నా.. నాకు స్నేహితులు అనేవారే లేరు అని చెప్పేవారు దాదాపుగా ఉండరు. దీని అర్థం అన్ని బంధాల కన్నా కూడా స్నేహ బంధం చాలా గొప్పదని. అది కూడా చిన్ననాటి స్నేహితులతో ఉన్న ఆ బంధం దాదాపుగా జీవితాంతం ఎవరూ కూడా మర్చిపోలేరు. అలా తన పదవ తరగతి స్నేహితులతో అప్పుడు ఇప్పుడు కూడా అలాగే ఉంటూ స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా నిలబడుతున్నాడు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ గ్రామానికి చెందిన ఐఏఎస్ ఆఫీసర్ పరికిపండ్ల నరహరి. చిన్ననాటి స్నేహితులకు అందనంత ఎత్తుకు ఎదిగినా కూడా నేటికీ తన పదవ తరగతి మిత్రులతో సరదాగా గడుపుతూ వాళ్లకు తిరిగి ఆనాటి రోజులను గుర్తుకు తెప్పిస్తూ ఉంటాడు. మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ తాను ఎంతో ఎత్తుకు ఎదిగినా కూడా స్వగ్రామానికి ( బసంత్ నగర్) వచ్చినప్పుడు మాత్రం తాను ఒక ఐఏఎస్ ఆఫీసర్ ననే భావనను మిత్రుల దగ్గర చూపించకపోవడం చాలామందికి ఆశ్చర్యం కలిగించే విషయం. వాళ్లతో సరదాగా అరేయ్ ఒరేయ్ అంటూ మాట్లాడుకోవడం నరహరి స్నేహానికి ఇచ్చే విలువను చెప్పకనే చెప్తాయి. విద్య వైద్యం ఉపాధి రంగాల్లో సమాజ సేవ చేయడం



కోసం ఆలయ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి దాని నిర్వహణ బాధ్యతలను పూర్తిగా తన పదవ తరగతి స్నేహితులకు అప్పగించడం నరహరి స్నేహానికి ఇచ్చే గౌరవానికి నిదర్శనం. 1992 సంవత్సరానికి చెందిన పదవ తరగతి మిత్రులే నాకు కొండంత బలం, వాళ్లే నా బలగం అంటూ అనేక వేదికల మీద సగర్వంగా చెప్పడం నరహరి కి మామూలు విషయం. చిన్ననాటి స్నేహితుల్లో అందులోనూ ప్రత్యేకంగా పదవ తరగతి మిత్రులే చాలా కీలకమంటాడు నరహరి. మిత్రులందు టెన్త్ మిత్రులు వేరయా అంటూ పలు సందర్భాల్లో చెప్తుంటాడు. కల్మషం లేని స్నేహం పదవ తరగతి లోనే ఉంటుందని ఆ తర్వాతి స్నేహాలన్నీ కూడా మాయా మర్మంతో కూడిన మత్లబీ స్నేహాలు అంటాడు. ఏది ఏమైనా జీవితంలో ఒక స్థాయికి ఎదగగానే తన తోటి వాళ్ళని గడ్డి పోచ ( చిన్ననాటి మిత్రునితో



చిన్ననాటి మిత్రునితో సరదాగా నరహరి

సరదాగా నరహరి ) కంటే హీనంగా చూసే ఈ రోజుల్లో తన చెడ్డీ దోస్తులను మర్చిపోకుండా నేటికీ అందరితో కలివిడిగా నడుచుకుంటూ అనేక సేవా కార్యక్రమాలు తన మిత్రుల ద్వారా చేయిస్తూ స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా భావితరాలకు ఆదర్శంగా నిలబడుతున్న నరహరి ది క్రైమ్ న్యూస్ యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులకు,పాఠకులకు స్నేహితుల దినోత్సవ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహమనేది జీవితంలో అన్నింటికన్నా విలువైనది. అదొక మధురమైన అనుభూతి. ఇంట్లో వాళ్లతో చెప్పలేని ఎన్నో విషయాలను, మనసులో ఉన్న భావాలను, సంతోషంతో పాటు కష్టసుఖాలను చెప్పుకునేది కేవలం మిత్రులకు మాత్రమే. స్నేహం ప్రకృతి తో సమానం. ఆనందం ఆహ్లాదం అన్ని లభిస్తాయి. మరొక మాటలో స్నేహం అనేది మనిషికి శ్వాస లాంటిది. స్నేహం అనేది కష్టాల్లో నేనున్నా అంటూ భుజం అందిస్తుంది. సరదాగా స్నేహితులతో గడిపిన క్షణాల్లో దొరికిన ఆనందం వెలగట్టలేనిది. స్నేహం మన చేతిలో వజ్రాయుధం లాంటిది. అందుకే స్నేహం కలకాలం పవిత్రంగా ఉండాలని కోరుకుంటున్నాను.

........ పరికిపండ్ల నరహరి ఐఏఎస్.

# బైకులు ఢీ... వ్యక్తికి తీవ్ర గాయాలు పరిస్థితి విషమం

## - హనుమకొండకు తరలింపు



**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన మామిడి సంపత్ గత కొన్ని సంవత్సరాల క్రితం గోదావరిఖనికి బ్రతుకు తెరువు కోసం వెళ్లి వంట మనిషిగా జీవనం సాగిస్తున్నాడు. స్వగ్రామంలో చిన్నాన్న సంవత్సరీకానికి కూతురుతో కలిసి శనివారం సాయంత్రం గూడెంకు చేరుకున్నాడు. ఈరోజు కార్యక్రమం ముగిసిన తర్వాత హైదరాబాదులో చదువుకుంటున్న తన కూతురిని ఇంటర్ సిటీ రైలుకు ఎక్కించడం కోసం ద్విచక్ర వాహనంపై పొత్కపల్లి కి వెళ్తున్న క్రమంలో ఇందుర్తి మూలమలుపు వద్ద వీణవంక మండలానికి చెందిన వ్యక్తి అతివేగంగా బైకుతో రావడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సంపత్ తలకు తీవ్ర గాయాలు కావడంతో సమాచారం అందుకున్న బంధువులు వెంటనే హన్మకొండలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పొత్కపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాఠశాలకు ప్రింటర్ అందజేత.....!




**ఇల్లంతకుంట, ఆగస్టు 3,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూరు ఎస్సీకాలనీలోని రైలుబడి ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థుల బోధనా సౌకర్యానికి 15వేల విలువ చేసే కానూన్ ప్రింటర్ ను కీర్తిశేషులు బూర్ల లస్మవ్వ జ్ఞాపకార్థం కుమారుడు కోడలు బూర్ల శంకర్ - సుజాత త్రిపాటి, బూర్ల నిక్షిత్ లు అందజేసి ఉచిత హెల్త్ క్యాంపును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు, మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్, న్యాత అశోక్ దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం కౌంటర్



మానకొండూర్, ఆగస్టు 3,(ది క్రైమ్ న్యూస్): బనకచర్ల పేరుతో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారంటూ ఆంధ్ర రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మండిపడ్డారు. ముందు నికర,మిగులు ,వరద జలాలు గురించి తెలుసుకోవాలని నారా లోకేష్ కు సూచించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నీటి లభ్యత దృశ్య 968 టిఎంసి లు తెలంగాణ కు ,531 టీఎంసీ లు ఆంధ్రప్రదేశ్ కి ఇచ్చిన తరువాత ఆ నికర జలాల మీద మిగులు జలాలు తీసుకున్న తర్వాత వరద జలాల గురించి ఆలోచించాలని, ప్రాజెక్టుల నీటి వినియోగం పూరైన తరువాత వరద జలాలు లెక్కలోకి వస్తాయని ఈ విషయం తెలియకుండా ప్రజలను మభ్య పెడుతూ మోసం చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఆనాటి ట్రిబ్యునల్ లు కేంద్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలకు సంబంధించిన హక్కుల కోసం నిర్ణయించిన విధంగా మా నీటిని ఒక చుక్క కూడా వదులుకోమంటూ నీటికి సంబంధించిన అంశాలపై ఇరు రాష్ట్రాల్లో గడిచిన వాతావరణ పరిస్థితిని తిరిగి పునారావృతం చేయడం మంచిది కాదని ఘాటుగా బదులిచ్చారు. మా కోటా మా వాట మా నీటి వినియోగం పూర్తికాకముందే మీరు వరద జలాల పేరుతో ప్రాంతీయ అసమానతలు రెచ్చగొడుతున్నారని, మా రాష్ట్ర ప్రయోజనాలు రైతుల హక్కుల కోసం మాట్లాడుతూ మా రాష్ట్ర హక్కులను మేము కాపాడుకుంటామని, మీ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవాలి కానీ ప్రజలను మోసం చేసే విధంగా తప్పుడు సమాచారం ఇవ్వద్దంటూ మంత్రి పొన్నం హితువు పలికారు.

# సబ్ జైల్లో స్నేహితుల దినోత్సవం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 3(ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ సబ్ జైల్లో ఘనంగా స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నారు.. ఆదివారంనాడు జైలర్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో జైలు సిబ్బంది ఒకరినొకరు ఆప్యాయంగా స్నేహబంధ కంకణాలు కట్టుకున్నారు. అనంతరం మిఠాయిలు తినిపించుకున్నారు. ఈసందర్భంగా జైలర్ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యుత్తమమైన బంధం స్నేహ బందమన్నాడు. కులమత, ప్రాంత, భాషా బేధాలకు తావివ్వని ఆత్మీయ బంధమే స్నేహమని అన్నారు. యుగాలనాడే సాక్షాత్తూ శ్రీకృష్ణ పరమాత్ముడు, కుచేలుడు స్నేహబందం విలుప తెలిపిన విషయం మరువరాదన్నాడు. సమాజంలో అరమరికలు లేని స్నేహం మానవాళి అభ్యున్నతికి దిక్సూచి అని అన్నారు. ఈకార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజు, జైలు సిబ్బంది సదానిరంజన్, బోడ వెంకన్న, ఖలీల్, మురళి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఛలో గోవా.. పోస్టర్ ఆవిష్కరణ...

- అఖిల భారత జాతీయ ఓబిసి 10వ మహాసభ
- దేశవ్యాప్తంగా బిసి ఉద్యమాన్ని విస్తరిద్దాం
- కమాన్ పూర్‌లో పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న బిసి నాయకులు



**మంథని, (ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహంముందు శనివారం ఈ నెల 7న గోవా రాష్ట్రం లో అఖిల భారత జాతీయ ఓబీసి 10వ మహాసభ " ఛలో గోవా " పోస్టర్ ను మంథని నియోజకవర్గ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిసి నాయకులతో కలసి పోస్టర్ ఆవిష్కరణ చేసారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ, గత రెండున్నర దశాబ్దాలుగా బీసీలకు కోసం సర్వస్వం త్యాగం చేసి ఉద్యమం ఊపిరిగా బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ముందుకు తీసుకెళుతున్న మన బీసీల సారధిద్యాధుల శీనన్న నాయకత్వంలో మనం పోరాడి వెనక విజయాలు సాధించారాని, బిసి రిజర్వేషన్ల ఆరాధ్యులు బీపీ మండల్ డే సందర్భంగా ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో.. అఖిలభారత మేమెంతో.. మాకంతా.. హాలో బిసి.. ఛలో గోవా కు తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, తాటికొండ శంకర్, కొట్టె భూమయ్య, మచ్చగిరి రాము, గుర్రం లక్ష్మీమల్లు, బొమ్మగాని అనిల్, కమ్మగోని మల్లయ్య, పోల్దాసరి సాయికుమార్, మట్ట నర్సయ్య, కాస రవి, రాంచందర్, మానుక ఓదెలు, సుంచు శ్రీను, అనవేన అశోక్‌లు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కూరాకుల జ్యోతి దంపతులు





**ధర్మపురి, ఆగస్టు 3, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానమునకు ఆదివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కూరాకుల జ్యోతి దంపతులు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ముందుగా ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అధికారులు, అర్చకులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామివారి అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దేవస్థానం పక్షాన వేద పండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం పక్షాన శ్రీ స్వామి వారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపటంను దేవస్థానం కార్య నిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ లు ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసచార్యులు, ముఖ్య అర్చకులు రమణయ్య, అర్చకులు నంబి నరసింహమూర్తి, చక్రపాణి కిరణ్ కుమార్, ధర్మకర్తలు రాపర్తి సాయికిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాలశ్రీనివాస్, మరియు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మపురిలో మున్నూరు కాపు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం





**ధర్మపురి, ఆగస్టు 3, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పట్టణంలోని పటేల్ గార్డెన్స్‌లో ఆదివారం మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్నూరు కాపు సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరి నదిలో 968 టీఎంసీల నీటి వాటా వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం

- రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- బనకచర్ల ప్రాజెక్టును అన్ని దశలలో అడ్డుకుంటాం
- తుమ్మిడి హెట్టి, ఇచ్చం పల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం
- 3 కోట్ల 17 లక్షల జనాభాకు నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ సరఫరా
- పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల మంజూరు
- 3 బ్యారేజీలు లేకుండా రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తిలి/ • రామగుండంలో ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటుకు కృషి
- రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటా సంపూర్ణంగా వినియోగించు కునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం అంతర్గాం మండలంలోని గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహా హర కర వేణుగోపాల్ ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణా రావు లతో కలిసి ప్రారంభించారు. అనంతరం అక్కడ అంబేద్కర్ చౌరస్తా లోని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక శాసన సభ్యుల కృషి మేరకు రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు కోటీ పది లక్షల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా 75 కోట్లు ఖర్చు చేసి అంతర్గాం, ముర్మురు, బ్రాహ్మణ పల్లి ,ఎల్లంపల్లి సోమనపల్లి, మద్దిరాల , తొట్యాల పురం మొదలగు గ్రామాలకు, 17 ఎల్ ద్వారా కుక్కల గూడూరు, నిట్టూరు గ్రామాలకు మొత్తం 13 వేల పైగా ఎకరాలకు నీరు చేరుతుందని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణాశాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మన ప్రభాకర్ కృషి చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమంత్రి సైతం శ్రీధర్ బాబు గారి సలహాలు సూచనలు తీసుకుంటారని చెప్పారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని, గోదావరి పేపర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ఏపీ పునర్విభజన చట్టం, నీటి హక్కులకు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మంథని నియోజకవర్గం, పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరాకు నీరు ఆందించలేదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో గత ప్రభుత్వం లక్ష కోట్లు వృథా చేసిందని అన్నారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు 38 వేల కోట్లతో నిర్మించి ఉంటే నేడు గోదావరి పరివాహక ప్రాంతంలో కరువు ఉండేది కాదని అన్నారు. గత ప్రభుత్వం దోపిడి చేయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని తెలిపారు. 3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు ,



భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు. 3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ, నీటీ పారుదల ప్రాజెక్టు సమన్వయంతో 3 బ్యారేజీలు నిరూపయోగంగా ఉండగా గత సంవత్సరం రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని అన్నారు. గోదావరి నది పై తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన 968 టిఎంసీల నీరు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని అన్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో మంథని రామగుండం, పెద్దపల్లి ఉన్నాయని, ఇక్కడ సాగు నీరు ఆందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజి నిర్మాణం పునః ప్రారంభం చేసి పూర్తి చేస్తామని అన్నారు. ఇచ్చంపల్లి వద్ద కూడా మరో ప్రాజెక్టు నిర్మిస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దోడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 60 వేల నూతన రేషన్ కార్డుల జారీ చేశామని , రామగుండం ప్రాంతంలో అదనంగా 6500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా 85% జనాభా కు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. **ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు :** ప్రజలకు నాయకులు ఇచ్చిన హామీల అమలు మేరకు ఉమ్మడి జిల్లా మంత్రి వర్యులుగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. రేషన్ కార్డులు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు , ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ పంపిణీ చేస్తామని అన్నారు. **ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు :** మహిళల అభివృద్ధి కోసం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లక్షాధికారుల చేయాలని లక్ష్యంతో పని చేశామని, నేడు మహిళలను కోటీశ్వరులు



చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. బండ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో అనేక ధర్నాలు చేశామని అన్నారు. ప్రస్తుతం గత ప్రభుత్వాల తప్పిదాలను సరి చేస్తున్నామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో లక్ష కోట్ల రూపాయల ఖర్చు చేస్తే మన ప్రాంతంలో ఒక ఎకరా కు సాగు నీరు ఇవ్వలేదని విమర్శించారు. టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగు నీరు స్థిరికరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ ఎన్ని కోట్ల ఖర్చు చేసినా నిర్మిస్తామని, కోటిన్నర రూపాయల నిధులు మంజూరు చేసే సర్వే కు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వల్ల 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల నూతన ఆయకట్టు సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం రైతులు అధిక ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ఆయిల్ పామ్ విస్తరణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. రైతు ఆదాయ వనరులు పెంచే కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని రావాలని అన్నారు. రామగుండం ప్రాంతంలో ఎన్టిపిసి, సింగరేణి, ఆర్.ఎఫ్.సి.ఎల్ , కేశారాం సిమెంట్ వంటి పరిశ్రమలు ఉన్నాయని , ఇక్కడ ప్రైవేట్ పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రస్తుతం స్థానికంగా అందుబాటులో ఉన్న సింగరేణి ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తామని అన్నారు. లారీ యాజమాన్యులకు ఉన్న సమస్యల పరిష్కారానికి రిపోర్ట్ అందించాలని మంత్రి కలెక్టరుకు సూచించారు. రామగుండం ప్రాంతంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. **మంత్రి పొన్నం ప్రభాకర్ :** గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, ప్రతి నీటి చుక్కను ఉత్తర తెలంగాణ ప్రాంతాలు వాడుకునేలా ప్రణాళికలు చేయాలని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే కోరిక మేరకు స్థానిక బస్ స్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. **పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు:** గత ప్రభుత్వం 17ఎల్, 27 ఎల్ ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించే ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేశామని, ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యం అవుతుందని అన్నారు. **రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ :** ప్రజల చిరకాల వాంచ రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రామగుండం ప్రాంతంలో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మించాలని కోరారు. స్థానికంగా ధాన్యం నిల్వ చేసేందుకు అదనపు గోడౌన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ్య గౌడ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి

## ◆ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**శంకరపట్నం, ఆగస్టు 3,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలకేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పాలనలో పక్కదారి పట్టిన ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి నిరుపేదలకు మేలు జరిగేలా కాంగ్రెస్ శ్రీకారం చుట్టిందన్నారు. దొడ్డు బియ్యం తినలేక కోళ్ల దాణాకు అమ్ముకున్న పరిస్థితుల నుండి పేదల కడుపు నింపేలా సన్న బియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రి, తుమ్మల మాట్లాడుతూ...గత ప్రభుత్వం 2 కోట్ల 81 లక్షల మందికి దొడ్డు బియ్యం అందిస్తే నేడు దేశంలో ఎక్కడలేని విధంగా మూడు కోట్ల 17 లక్షల మందికి సన్నబియ్యాన్ని కాంగ్రెస్ అందిస్తుండగా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా పోలీస్ కమిషనర్ గౌడ్ అలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజ వాకేడి, తహసిల్దార్ కే సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలాఅధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, నాయకులు తిరుపతి, సదానందం, మహమ్మద్ షారుక్, ఆడెపు అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# స్నేహ బంధాలను పదిలపరుచుకోవాలి

## - తొర్రూరు సిఐ గణేష్

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** స్నేహ బంధాలను పదిల పరుచుకోవాలని తొర్రూరు సిఐ గణేష్ అన్నారు. ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని విశ్రాంతిభవనంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ గణేష్ సమక్షంలో కేక్ కట్ చేసి, ఫ్రెండ్షిప్ బాండ్లు కట్టుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... కష్టాన్ని తెలుసుకొని బాధలను తొలగించేందుకు మనసా వాచా ఇష్టపడే బంధమే స్నేహమన్నారు. మానవ సంబంధాలు నానాటికి మృగ్యం అవుతున్న ఈ రోజుల్లో స్నేహబంధం ఇప్పటికీ తన ఉనికిని చాటుతుందని తెలిపారు. ఆరోగ్యకర స్నేహాన్ని పెంపొందించుకోవాలని, చెడు స్నేహాలు చేసి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. యువత డ్రగ్స్, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని కోరారు. మంచి స్నేహాల వల్ల జీవితంలో అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, నిర్వాహకులు కల్లూరి నాగేంద్ర చారి, గోపారపు నాగేశ్వరరావు, దామెర సరేష్, శ్రీరామ్ రాజమౌళి, బోనగిరి శంకర్, దేవరకొండ కృష్ణ ప్రసాద్, కె.కృపాకర్ రాజు, మదర్ వాలంటరీ అధ్యక్షుడు సిరికొండ విక్రమ్,లయన్ రేవూరి వెంకన్న, సిరి శ్రీనివాస్, భాస్కరాచారి , ధరావత్ జై సింగ్, వేర్పుల వెంకన్న, గుణగంటి శ్రీనివాస్, జర్నలిస్టులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.





# టీబీ రోగుల్లో కనిపించని దగ్గు లక్షణం.. ఆందోళ చెందుతోన్న వైద్య నిపుణులు! ..



భారత్‌తోసహా ప్రపంచవ్యాప్తంగా ప్రతీయేట క్షయవ్యాధి కేసులు గణనీయంగా నమోదవుతున్నాయి. మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల ఈ వ్యాధి వస్తుంది. వ్యాధి చాలా సందర్భాలలో ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. అయితే కొంతమందికి కిడ్నీ, మెదడు, వెన్నెముకలో కూడా వ్యాధి వస్తుంది. అత్యంత సాధారణ లక్షణం నిరంతర దగ్గు. అందుకే మూడు వారాల పాటు దగ్గు ఉంటే టీబీ పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు కూడా సూచిస్తుంటారు. అయితే దగ్గు రాకపోయినా ఒక వ్యక్తి టీబీ బారిన పడతాడా? అనే సందేహం మీకు కలిగి ఉంటుంది. దీని గురించి వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం.. చాలా మంది టీబీ రోగుల్లో దగ్గు వంటి లక్షణాలు కనిపించవని తాజా పరిశోధనలో వెల్లడైంది. ది లాన్సెట్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. ఆసియాలో తో బాధపడుతున్న వారిలో 80 శాతం మందిలో దగ్గు లక్షణాలు లేవని పేర్కొంది. శాస్త్రవేత్తల బృందం నిర్వహించిన ఈ అధ్యయనంలో చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే టిబి రోగులలో నిరంతర దగ్గు వంటి లక్షణాలు చాలా అరుదుగా కనిపిస్తాయట నిజానికి, టీబీ రోగుల్లో దగ్గు లక్షణాలు లేకపోవడం ఆందోళన కలిగించే అంశం అని పరిశోధకులు అంటున్నారు. దగ్గు వంటి ప్రధాన లక్షణాలు రోగులలో ఎందుకు కనిపించవు అనే విషయంపై పరిశోధకులు మరింత కృషి చేయాలని నిపుణులు అంటున్నారు. లేడీ హార్డింజ్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగంలో హెచ్ఓడి ప్రొఫెసర్ డాక్టర్ ఎల్‌హెచ్ ఘోటేకర్ మాట్లాడుతూ.. టీబీ రోగులలో నిరంతర దగ్గు చాలా ముఖ్యమైన లక్షణం. ఇక వేళ రోగిలో దగ్గు కనిపించకపోతే టీబీ వ్యాధిని సకాలంలో గుర్తించడంలో బాధితులు విఫలం అవుతారు. బాధితుల్లో దగ్గు లక్షణాలు కనిపించకపోవడం అనే విషయంపై పరిశోధకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ లక్షణాలు కనిపించకపోతే టీబీని గుర్తించడంలో మరింత జాప్యం జరుగుతుంది. దీనివల్ల వ్యాధి తీవ్రత పెరుగుతూనే ఉంటుంది. ఫలితంగా ఇతర అవయవాలకు కూడా టీబీ వ్యాపించే ప్రమాదం ఉంది. ఇది మరణానికి దారి తీసే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితుల్లో ఇతర లక్షణాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం చాలా అవసరం. దగ్గు కాకుండా టీబీ వ్యాధిగ్రస్తుల్లో కనిపించే ఇతర ఈ లక్షణాలు ఏవంటే.. టీబీ ప్రధాన లక్షణాలు ఏవంటే.. బరువు వేగంగా తగ్గిపోవడం, రాత్రి వేళల్లో చెమటలు, ఎప్పుడూ అలసిపోతూ ఉండటం, ఛాతి నొప్పి శ్లేష్మం, రక్తంతో దగ్గు.

# క్యాన్సర్ నుంచి కోలుకున్న తర్వాత మళ్లీ మళ్లీ ఎందుకు తిరగబెడుతోంది..? దీనిని అడ్డుకోలేమా..

క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. ఈ వ్యాధి శరీరాన్ని గుల్ల చేస్తుంది. చికిత్స కూడా అదే స్థాయిలో తీవ్ర వేధనకు గురి చేస్తుంది. అయితే రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్.. వంటి సందర్భాల్లో చికిత్స విజయవంతంగా పూర్తైన తర్వాత.. పూర్తిగా కోలుకుంటారు. కానీ 25 ఏళ్లు, 30 ఏళ్ల తర్వాత మళ్లీ క్యాన్సర్ బయటపడుతుంది. ఇలాంటి వారి జీవితాల్లో క్యాన్సర్ మరోసారి విధ్వంసం సృష్టించింది. దీంతో క్యాన్సర్ చికిత్స తర్వాత, ఈ వ్యాధి మళ్లీ మళ్లీ ఎందుకు పునరావృతమవుతుంది? అనే ప్రశ్న ప్రతి ఒక్కరినీ వేధిస్తోంది. అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా, గత కొన్ని దశాబ్దాలుగా క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గతంతో పోల్చితే ఈ వ్యాధి గురించి ప్రజలు ప్రస్తుతం మరింత అవగాహనతో ఉన్నారు. అందువల్ల సకాలంలో రెగ్యులర్ చెకప్‌ల కారణంగా ఎక్కువ కేసులు గుర్తించి చికిత్స తీసుకుంటున్నారు. చాలా మంది క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించ గలుగుతున్నారు. చికిత్స చేయించుకున్న తర్వాత ప్రజలు క్యాన్సర్ నుంచి విముక్తి పొందుతున్నారు. అయితే ఒకసారి క్యాన్సర్ నయమైన తర్వాత, అది ఇతర అవయవాలలో అభివృద్ధి చెందడం లేదంటే అదే భాగంలో తిరిగి విజృంభించడం వంటివి ఎందుకు జరుగుతాయో.. అందుకు కారణం ఏమోటో ఇక్కడ తెలుసుకుందాం.. నిపుణులు ఏమంటారు? క్యాన్సర్ వెనుక కారణం కణాల అనియంత్రిత పెరుగుదల. దీని వెనుక మన అనారోగ్య జీవనశైలి, అధిక ధూమపానం, ఇతర కారణాలు ఉన్నాయి. కానీ చాలా సందర్భాలలో క్యాన్సర్ నయమైతే, అది శరీరంలోని ఇతర భాగాలలో మళ్లీ సంభవిస్తుందని డాక్టర్ అజయ్ కుమార్ చెబుతున్నారు. క్యాన్సర్ మళ్లీ ఎందుకు వస్తుంది? క్యాన్సర్ అనేది ఒక ప్రమాదకరమైన వ్యాధి. ఇది చాలా సందర్భాలలో నయమైన తర్వాత మళ్లీ వస్తుంది. నేడు, క్యాన్సర్ చికిత్సకు అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇవి క్యాన్సర్‌ను నయం చేస్తాయి. అయితే క్యాన్సర్ పునరావృతానికి మాత్రం అనేక కారణాలు కారణమవుతాయి. పునరావృతమయ్యే క్యాన్సర్ వెనుక ఉన్న అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం. ఒకసారి నయమైన తర్వాత రోగి మళ్లీ తన పాత అనారోగ్య అలవాట్లను అనుసరించడం ప్రారంభిస్తే క్యాన్సర్ పునరావృతమయ్యే ప్రమాదం పెరుగుతుంది. అధిక ధూమపానం, పొగాకు వినియోగం కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. క్యాన్సర్ నయమైన తర్వాత, మళ్లీ వీటిని తీసుకునే వారికి మళ్లీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. అనేక సందర్భాల్లో, కుటుంబ చరిత్ర కూడా క్యాన్సర్ పునరావృతానికి కారణం అవుతుంది. శరీరంలో క్యాన్సర్ కణాలు మిగిలి ఉండటం వల్ల మళ్లీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు చికిత్స చేసినప్పటికీ కొన్ని క్యాన్సర్ కణాలు శరీరంలో చురుకుగా ఉండి మళ్లీ క్యాన్సర్‌గా మారుతాయి. ఈ కణాలు శరీరంలోని ఇతర భాగాలలో కూడా అభివృద్ధి చెంది క్యాన్సర్‌కు కారణం అవుతాయి. మహిళల్లో చిన్న వయసులోనే గర్భనిరోధక మాత్రలు తీసుకోవడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. నేటి కల్తీ యుగంలో, క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అనేక అంశాలు ఉన్నాయి. క్యాన్సర్‌ను గుర్తించడానికి స్కాన్ చేసుకోవాలి. క్యాన్సర్ నయమైన తర్వాత, వైద్యులు మొత్తం శరీరాన్ని స్కాన్ చేయకపోతే మళ్లీ క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉండే ప్రమాదం ఉంది.



# ఈ గింజలను ఇలా తింటే పొట్ట తగ్గడం ఖాయం..! బరువు తగ్గి, ఎముకలు బలంగా ఉంటాయ్..!



బరువు తగ్గడానికి చియా గింజల నీరు: బరువు తగ్గడానికి చియా గింజల నీటిని తీసుకోవచ్చు. దీని కోసం ఒక టేబుల్ స్పూన్ చియా గింజలను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే పరగడుపున దీన్ని సేవించండి. ఈ నీటిని రోజూ తీసుకోవడం వల్ల చాలా వరకు బరువు తగ్గవచ్చు. బరువు తగ్గడానికి చియా సీడ్స్ స్మూతీ: బరువు తగ్గడానికి చియా విత్తనాలను స్మూతీస్‌లో ఉపయోగించవచ్చు. దీని కోసం మీకు ఇష్టమైన పండ్లు, పెరుగును వేసి కలపాలి. తర్వాత ఒక చెంచా నానబెట్టిన చియా గింజలను వేసి అన్ని మిక్స్ చేయండి. దీన్ని అల్పాహారంగా తీసుకోవచ్చు. సలాడ్‌లో చియా విత్తనాలను ఉపయోగించండి : బరువు తగ్గడానికి, చియా గింజలను సలాడ్‌లో కలిపి తినవచ్చు. ఇది మీ కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. దీని కోసం, మీరు సలాడ్లో 1-2 స్పూన్ల చియా విత్తనాలను తినవచ్చు. కావాలనుకుంటే నిమ్మరసం, నల్ల మిరియాలు కూడా చల్లుకోవచ్చు. బరువు తగ్గడానికి చియా సీడ్స్ పుడ్డింగ్: బరువు తగ్గడానికి చియా సీడ్స్ పుడ్డింగ్ ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని సిద్ధం చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ చియా గింజలను రాత్రంతా పాలలో నానబెట్టండి. ఇందులో పండ్లు, డ్రై ఫ్రూట్స్, నట్స్ వేసి ఉదయాన్నే తీసుకుంటే తినడానికి రుచికరంగా ఉంటుంది మరియు బరువు కూడా తగ్గుతుంది. ఓట్స్, చియా విత్తనాలు: మీరు అల్పాహారంగా ఓట్స్ తింటే, మీరు చియా విత్తనాలను కూడా అందులో కలుపుకోవచ్చు. ఓట్స్‌లో చియా గింజలను వేసుకోవటం వల్ల మీ అల్పాహారం మరింత పోషకమైనదిగా మారుతుంది. ఇదిశరీరంలోని అదనపు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది.

# అధిక రక్తపోటును ఇలా కూడా గుర్తించవచ్చు..

కానీ పరీక్షల చేయించుకున్న తర్వాత గానీ చాలా మందికి శరీరంలో అధిక రక్తపోటు ఉన్నట్లు అర్థమవుతుంది. నిజానికి మైకము, భయము, చెమట, నిద్రలేమి అధిక రక్తపోటు వంటి ప్రారంభ లక్షణాలు ద్వారా అధిక రక్తపోటును గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. కానీ ఈ లక్షణాలు చాలా సాధారణం. వీటి ద్వారా మాత్రమే అధిక రక్తపోటుతో బాధపడుతున్నారా లేదా అని నిర్ధారించడం సాధ్యం కాదు. 'అమెరికన్ హార్ట్ అసోసియేషన్' ప్రకారం.. కళ్లు ఎరుపు రంగులోకి మారడం, కనుగుడ్డుపై ఎర్రటి రక్తపు ఛాయలు కనిపించడాన్ని సబ్‌కంజంక్టివల్ హెమరేజ్ అని పిలుస్తారు. ఇది అధిక రక్తపోటు హెచ్చరిక సంకేతంగా పరిగణిస్తారు. సకాలంలో చికిత్స తీసుకోకపోతే అనేక ఇతర సమస్యలు తలెత్తుతాయి. కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. డయాబెటిక్ రోగుల కంటి రంగు కూడా కొన్నిసార్లు ఎరుపు రంగులో ఉంటుంది. ఇవే లక్షణాలు అధిక రక్తపోటు ఉన్న రోగులలో కూడా కనిపిస్తాయి. ఫలితంగా, ఇది రెండు వ్యాధుల సాధారణ లక్షణంగా పరిగణిస్తుంటారు. ముఖం ఎర్రబడటం, ఎరుపు కళ్ళు అధిక రక్తపోటు ప్రారంభ సంకేతాలు. ముఖంలోని రక్తనాళాలు పల్చగా మారినప్పుడు ముఖం ఎర్రబారడం జరుగుతుంది. కాబట్టి మీరు ఈ విషయాలన్నీ గమనించినట్లయితే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# ఆగి ఉన్న లారీని ఢీకొని యువకుడు మృతి



**మానకొండూర్, ఆగస్టు 3,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం రంగంపేట వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మద్దికుంటకు చెందిన కెక్కర్ల సురేష్ గౌడ్ (30)అనే యువకుడు కరీంనగర్ లోని వెంకటసాయి ఎంటర్ప్రజెస్ లో పనిచేస్తుండగా రోజూలాగే ద్విచక్ర వాహనంపై రాత్రి ఇంటికి వస్తున్న క్రమంలో రంగంపేట వద్ద ఆగి ఉన్న లారీనీ ఢీకొనగా తలకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సురేష్ మృతి చెందాడు.మృతుడి భార్య ప్రియాంక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బి.సంజీవ్ తెలిపారు.

## ఈ రెండు విటమిన్లు లోపిస్తే క్యాన్సర్ ముప్పు తప్పదు..

# ఆ మార్పులను తేలికగా తీసుకోవద్దు!

క్యాన్సర్ అత్యంత ప్రాణాంతక వ్యాధి. అయితే, చికిత్సలు, మందులతో క్యాన్సర్ ఆటకట్టించొచ్చు. కానీ చికిత్స ఆలస్యమైతే రోగిని రక్షించడం కష్టం. అంతేకాకుండా క్యాన్సర్ చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది అందువల్లనే క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధిగా నేటికీ పరిగణిస్తుంటారు. ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలు, మందులు ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ చికిత్స ఆలస్యమైతే, రోగిని రక్షించడం కష్టం. ముఖ్యంగా శరీరంలో మూడు విటమిన్లు లోపిస్తే క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలోని ఏ భాగంలోనైనా క్యాన్సర్ రావచ్చు. జన్యుపరమైన కారకాలు, విటమిన్లు, ఖనిజాల లోపం వల్ల కూడా క్యాన్సర్ వస్తుంది. శరీరంలో విటమిన్ సి లోపం క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. విటమిన్ సిని ఆస్కార్బిక్ ఆమ్లం అని కూడా పిలుస్తారు. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో పాటు విటమిన్ 'సి' కొల్లాజెన్ సంశ్లేషణ, గాయాల నయం, వ్యాధుల నివారణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ విటమిన్ లోపం వల్ల అన్నవాహిక, కడుపు, ఊపిరితిత్తుల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుంది.రోగనిరోధక శక్తిని పెంచడానికి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్-సి అధికంగా ఉండే ఆహారాలు (పాలు, పాల ఉత్పత్తులు, నిమ్మకాయలు, టమోటాలు, క్యారెట్లు, చింతపండు మొదలైన సిట్రస్ పండ్లు) తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. విటమిన్ సితోపాటు విటమిన్ ఎ కూడా క్యాన్సర్‌తో సంబంధం కలిగి ఉంటుంది. ఇది కంటి చూపుతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, జన్యు నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ లోపం ఊపిరితిత్తులు, అన్నవాహిక, కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. క్యారెట్, గుమ్మడికాయ, పండిన బొప్పాయి, పాలకూర, నెయ్యి, వెన్న, కొవ్వు చేపలు, మాంసం, గుడ్లు వంటి వివిధ కూరగాయలలో విటమిన్ ఎ అధిక స్థాయిలో ఉంటుంది. కాబట్టి ఈ ఆహారాలను డైట్‌లో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు విటమిన్ డి ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. సాధారణంగా విటమిన్ ఎ సూర్యకాంతి నుండి లభిస్తుంది. విటమిన్ డి లోపం వల్ల రొమ్ము, ప్రోస్టేట్, కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ విటమిన్ లోపాన్ని భర్తీ చేయడానికి సూర్యరశ్మి తగిలేలా ఉండాలి. గుడ్డు సొనలు, సముద్రపు చేపలు, పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవాలి.

## ఇప్పటి మీరు ప్లాస్టిక్ బాటిళ్లలోనే నీళ్లు తాగుతున్నారా..? మీ ఆరోగ్యం అంతే సంగతి.. తస్మాత్ జాగ్రత్త..

క్యాన్సర్ వచ్చే ప్రమాదం: ప్లాస్టిక్‌ను అధికంగా ఉపయోగించడం వల్ల శరీరం దానిలోని రసాయనాలతో ప్రత్యక్ష సంబంధంలోకి వస్తుంది. దీని కారణంగా మన శరీరం అనేక వ్యాధులకు రిజర్వాయర్‌గా మారుతుంది. ప్లాస్టిక్‌లోని సీసం, కాడ్మియం, మెర్క్యురీ వంటి రసాయనాలు శరీరంలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి విడుదలయ్యే రసాయనాలు మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రోజుల తరబడి ప్లాస్టిక్ బాటిల్స్ లో నీరు తాగుతూ ఉంటే మనిషిలోని రోగనిరోధక శక్తి సన్నగిల్లే ప్రమాదం ఉంది. కాలేయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల థాలేట్స్ అనే రసాయనాలు మన శరీరంలోకి చేరి కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. అసలే ఇది వేసవి కాలం.. ప్లాస్టిక్ బాటిల్స్ పై ఎండ పడితే అవి మైక్రోప్లాస్టిక్ ను విడుదల చేస్తాయి. ఆ నీరు తాగితే హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. అండాశయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్‌లోని రసాయనాల వల్ల మహిళల్లో అండాశయ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ బాటిల్‌కు ఎండ తగిలితే..డయాక్సిన్ లాంటి విషపదార్థాలు నీటిలో కలుస్తాయి. ఆ నీరు తాగడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పొంచివుంది. ప్లాస్టిక్ బాటిల్‌తో ఇన్ని అనార్థలను ఎదుర్కొకక తప్పదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయంగా రాగి బాటిల్స్,ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న స్టీల్, మట్టి, వెదురు బాటిల్స్ వంటివి వాడితే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. తప్పనిసరిగా ప్లాస్టిక్ బాటిళ్లు ఉపయోగించుకోవాల్సి వస్తే ఒకసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్?ను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

# చెవి నొప్పిని లైట్ తీసుకోకండి.. అది తీవ్రమైన వ్యాధి లక్షణం కావచ్చు



చెవి నొప్పి.. కంటికి కనిపించకుండా మనిషిని ముప్పుతిప్పలు పెట్టే అనారోగ్య సమస్య.. మీరు తరచుగా చెవి నొప్పి సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..? మెడికల్ షాపులో లభించే ఏదో ఒక డ్రాప్స్ వేసి ఉపశమనం పొందుతున్నారా..? ఇలా చేయటం ప్రమాదం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తరచూగా వచ్చే చెవి నొప్పిని నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది చాలా తీవ్రమైన వ్యాధులకు కారణం కావచ్చునని చెబుతున్నారు. చెవి నొప్పిని తేలికగా తీసుకుంటే, అది భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారుతుందని చెబుతున్నారు. చెవి నొప్పిని వదిలించుకోవడానికి ప్రజలు తరచుగా ఆయుర్వేదం లేదా, ఏదొక నొప్పి నివారణ మందులు తీసుకుంటారు. వాటివల్ల ఈ నొప్పి నయమవ్వచ్చు.. కాకపోవచ్చు. చెవి నొప్పి ఒకటి రెండు రోజులకంటే ఎక్కువ ఉంటే, దానిని నిర్లక్ష్యం చేయడం సరికాదంటున్నారు. అలాంటప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు. చెవి నొప్పి సమస్య ఉన్నప్పుడు నీరు, షాంపూ చెవుల్లోకి వెళ్లకుండా చూసుకోవాలి. దీని వల్ల కూడా చెవి నొప్పి మరింత తీవ్రమవుతుంది. కాబట్టి స్నానం చేసేటప్పుడు చెవ్వుల్లో కాటన్ పెట్టుకోవడం మంచిది.

# తల్లిపాల వారోత్సవాలు:శిశువుల ఆరోగ్యం అభివృద్ధి కీలకం..

**తల్లిపాలను ప్రోత్సహిద్దాం మన ఉద్యోగం చేసే తల్లులకు మద్దతిద్దాం... సూపర్వైజర్ విష్ణువర్ధని అంగన్వాడీ టీచర్లు గీతా వాణి,టి.లక్ష్మీదేవి...**





**గార్లదిన్నె** :గార్లదిన్నె మండలంలోని ఇల్లూరు గ్రామంలో ఆగస్టు ఒకటో తారీకు నుండి ఏడవ తారీఖు వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను,ఇల్లూరు గ్రామంలో నిర్వహిస్తూ తల్లిపాల గురించి గర్భవతులకు,ఉద్యోగం చేసే మహిళలకు,మరియు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో భాగంగా నవజాత శిశువుల ఆరోగ్యం,సరైన ఎదుగుదల కోసం తల్లిపాలు ఎంతో ముఖ్య మో ప్రజలకు తెలియాలని లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ప్రతి సంవత్సరం ఆగస్టు 1 తేదీ నుంచి 7 తారీఖు వరకు నిర్వహించే వారోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం,ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (%జూష్ఠ%)అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ శిబిరాల్లో ఆరోగ్య కార్యకర్తలు ,ఆశ వర్కర్లు,వైద్యులు తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుకు,తల్లికి కలిగే లాభాలను వివరిస్తున్నారని, శిక్షణ మద్దతు కొత్తగా తల్లి అయిన గర్భిణీలకు తల్లిపాలు ఇవ్వడంపై సరైన పద్ధతులు తెలియజేస్తున్నామని.ఈ సందర్భంగా తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువు మరణాలను తగ్గించడంలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని,అందుకే ప్రభుత్వం ఈ అంశంపై అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, తల్లిపాలలో ఉండే పోషకాలు శిశువుల రోగ నిరోధక శక్తిని పెంచి,అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయని, కనీసం ఆరు నెల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,ఇతర ఆహారపదార్థాలు, ప్రారంభించాలని, సూపర్వైజర్ విష్ణువర్ధని,అంగన్వాడి కార్యకర్తలు, గీతావాణి, తూర్పుంటి లక్ష్మీదేవి, సూచించారు,అలాగే ఈ సమావేశంలో క్రింద ఇచ్చిన విషయాల గురించి చర్చించారు:- 1. మూడు నెలల తర్వాత లో గర్భవతి నమోదు చేయించుకోవాలి స్కానర్ చేయాలి 2.ప్రతినెల పిల్లల బరువులు ఎత్తులు తీయాలి 3.పుట్టిన బిడ్డకు అరగంటలోపే తల్లిపాలు త్రాగించాలి. బిడ్డకు ముర్రుపాలు వ్యాధి నిరోధక టీకాను వేయించాలి.పిల్లలపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కమ్యూనిస్టులతోనే సాధ్యం

**ఎర్రజెండాలతోఎరుపెక్కిన తాడిపత్రి**







**తాడిపత్రి** :ఎన్నికల హామీలు అమలులో కూటమి ప్రభుత్వం విఫలం.అనంతపురం జిల్లా, తాడిపత్రి: ప్రజా సమస్యల పరిష్కారం కమ్యూనిస్టులతోనే సాధ్యమని సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, తాడిపత్రి నియోజకవర్గ ఇంచార్జ్ రాజారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి వద్ద ఉన్న రజక ఫంక్షన్ హాల్లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య ఆధ్వర్యంలో 16వ నియోజకవర్గ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ సిపిఐ సీనియర్ నాయకులు పెద్దపడుగూరు సూర్యనారాయణ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి సిపిఐ తాడిపత్రి నియోజకవర్గ సహాయ కార్యదర్శి వెంకటే రాముడు యాదవ్ పాల్గొన్నారు. మొదటగా పోలీస్ స్టేషన్ సర్కిల్ నుండి రజక ఫంక్షన్ హాల్ వరకు ఎర్రజెండాలు చేత పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ మహాసభలు నియోజకవర్గ కార్యదర్శి టి. రంగయ్య అధ్యక్షతన మొదలయ్యాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ, దేశంలో ప్రతి సంస్థలను కార్పొరేట్లకు అప్పజెప్పి, కార్పొరేట్లకు కొమ్ము కాస్తోందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోనికి రాక మునుపు విద్యుత్ చార్జీలు జగన్ ప్రభుత్వం పెంచుతూ పోతుందని, తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచం, స్మార్ట్ మీటర్లు బిగించమని ఆనాడు చెప్పాడు. తీరా అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం వేస్తున్నారన్నారు. అలాగే జగన్ ప్రభుత్వం పేదలకు ఒక సెంటు స్థలం ఇచ్చాడు. ఆ స్థలము పేదలకు సరిపోదని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణంలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పాడు. కానీ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వలేదని విమర్శించారు. అంతేకాకుండా ఎన్నికలలో చంద్రబాబు నాయుడు దాదాపు 76 హామీలు ప్రజలకు ఇచ్చాడు. ఇప్పుడు ఏదో నాలుగు సంక్షేమ పథకాల అమలు చేశాడు. కానీ ఎన్నికల హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఏది ఏమైనప్పటికీ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ సిపిఐ పెద్దపప్పూరు మండల కార్యదర్శి చింతా పురుషోత్తం సిపిఐ మండల కార్యదర్శి నాగరంగయ్య సిపిఐ యాడికి కార్యదర్శి మహమ్మద్ రఫీ రైతు సంఘం నాయకులు వీటి. రామాంజనేయులు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# BC లకు చట్ట సభ లలో 44 రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమం

**బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో నాయకులు పిలుపు.. బహుజనుల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమము విజయవంతం.**



**అనంతపురం** :రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఇ ఎఫ్)రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఆర్ ఈ ఎఫ్) ఆధ్వర్యంలో ఆగస్టు 3 వ తేదీన బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం జయప్రదం అయినది. కార్యక్రమంలో భాగంగా ఆర్ పి ఎస్ మరియు ఆర్ ఇ ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు ఆధ్వర్యంలో అనంతపురం పట్టణములో లలిత కళాపరిషత్ నందు ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ అధ్యక్షతన కార్యక్రమం విజయవంతమైన ది నిర్వహించడం జరిగింది.వివిధ పార్టీలో బి సి ల రిజర్వేషన్ల పైన జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో వాటా కోసం మీరు కృషి చేయాలని, పార్లమెంట్ లో బి సి లకు 44% శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్ర క్యాబినెట్ లో తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్, వి వరప్రసాద్ మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ పులివెందుల పోతుల సురేష్ ఎమ్మెల్సీ, నాటక అకాడమీ మాజీ చైర్మన్ చామలూరు హరిత 93 బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు అక్బర్ బాషా మైనార్టీ సెల్ కి పిసిసి కర్ణాటక, ప్రశాంత్ సింహ కర్ణాటక యూత్ కాంగ్రెస్ పి వెంకటేశ్వర్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కళాకారులు వరంగల్ శ్రీనివాస్ ఆర్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు చింతల మోహన్ గారు ముఖ్య అతిథులుగా విచ్చేశార ఈ కార్యక్రమంలో ఆర్ ఇ ఎఫ్ జాతీయ కన్వీనర్ జి నాగభూషణం జిల్లా అధ్యక్షులు టి రాజా రమేష్ ఆర్ పి ఎస్ జాతీయ సమన్వయకర్త శేషు పని విశ్వవిద్యాలయాల రాష్ట్ర కన్వీనర్ సి చింతన్న జాతీయ ప్రధాన కార్యదర్శి చిరుతల విటల్ గౌడ్ ఎక్కలూరు పుల్లయ్య బాలరాజు రవిశంకర్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వివేక్ యాదవ్ నాగ మధు యాదవ్ ఎస్ ఎస్ టి అధ్యక్షులు కటిక జయరాం ఏ ఐ బి ఎస్ పి బికేస్ ఆనంద్, శ్రీరాములు వాల్మీకి నారాయణస్వామి ఎన్ ఎస్ యు ఐ శ్రీనివాస్ యాదవ్ బీసీ ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతా చంద్రమోహన్ చింతా నాగరాజు సమాజ్ వాద్ పార్టీ బాబా ఫక్రుద్దీన్ ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్లు టి హరి కిషోర్ వర్మ జి శ్రీనివాసులు ఎం ఓబులేసు పామన్న యాదవ్ బి నారాయణప్ప మావిటి శ్రీరాములు ఉమాశంకర్ శంకర్ గౌడ్ డాక్టర్ సుంకన్న రమేష్ పెరుగు పెరుగు పెరుగు శివకృష్ణ చంద్ర చర్ల హరి కడప జిల్లా కన్వీనర్ దేరంగుల ప్రశాంత్, వరప్రసాద్ ఆర్ ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాఘవేంద్రరావు అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్ మహేష్ నాయక్ బి సి సంక్షేమ సంగం జిల్లా అధ్యక్షులు చక్రధర్ యాదవ్, ఆర్ పి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి కోసం పాదయాత్ర చేపట్టడం అభినందనీయం

**- 18వ వీరశైవ లింగాయత్ సమాజం పాదయాత్ర ను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్ చెరు** :విశ్వశాంతి కోసం వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పటాన్ చెరు నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి దేవస్థానం వరకు ప్రతి సంవత్సరం పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం వరకు చేపట్టిన 18వ మహా పాదయాత్రను ఆదివారం ఉదయం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ... 12వ శతాబ్దంలో అభ్యుదయ సమాజం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా బసవేశ్వరుడి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోష కరమన్నారు. 18 సంవత్సరాలుగా ఏకధాటిగా పాదయాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోని వీరశైవుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, సమాజం ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ మహా పాదయాత్రలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు** :శ్రావణ మాసం పురస్కరించుకొని ఆదివారం పటాన్చెరు పట్టణంలోని జెపి కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం వరకు వీరశైవ లింగాయత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ మహా పాదయాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఈ పాదయాత్రలో భాగంగా పటాన్చెరు పోలీస్ స్టేషన్ వద్ద పాదయాత్ర బృందాన్ని ఆత్మీయంగా కలిసి, పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పాదయాత్రలో పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికత, సమాజ సేవకు మార్గదర్శకంగా నిలిచే ఈ పాదయాత్రలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.






# బసవేశ్వరుడీ బోధనలు అనుసరణీయం

**- ఆ మహనీయుడు చూపిన సన్మార్గంలో నడుస్తున్న వీర శైవులు**
**- వీరశైవుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం**
**- లింగాయత్ లను బీసీలోకి మార్చింది కాంగ్రెస్**
**- విశ్వశాంతి కోసం 18వ సారి పాదయాత్ర చేపట్టడం అభినందనీయం**
**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్**



**పటాన్ చెరు** :మహాత్మ బసవేశ్వరుడి బోధనలు అనుసరణీయ మని ఆ మహాత్ముడు చూపిన సన్మార్గంలో వీరశైవులు పయనిస్తూ లోక కళ్యాణం కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పటాన్ చెరు వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో విశ్వశాంతి కోసం పటాన్ చెరు ఉమామహేశ్వర దేవాలయం నుంచి బొంతపల్లి వీరభద్రస్వామి దేవాలయానికి నిర్వహిస్తున్న పాదయాత్రకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వశాంతికి వీరశైవ లింగాయత్ లు గత 18 సంవత్సరాలుగా పాదయాత్రను చేపట్టడం అభినందనీయమన్నారు. సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించి సమ సమాజం కోసం పోరాడిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరునీ అడుగుజాడలలో నడుస్తూ ఆయన బోధించిన ప్రవచనాలను పాటిస్తూ వీరశైవ లింగాయత్ లు సమ సమాజ స్థాపనకు కృషి చేస్తున్నారని కొనియాడారు. సమాజ హితం కోసం పాటుపడే వీర శైవ లింగాయత్ లకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వీరశైవ లింగాయత్ ల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే లింగాయత్ లను ఓసీ నుంచి బీసీ లకు మార్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో లింగాయత్ ల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ నాయకులు, పటాన్ చెరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, నాయకులు జలిగారి ఎట్టయ్య, పట్లోళ్ల ఆదిత్య రెడ్డి, రవి, దేవరాజ్, సాయి, అశోక్, ప్రవీణ్, అనిల్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణశాస్త్రంలో డాక్టర్ అర్షిద్ హుస్సేన్ మాలిక్ కు పీహెచ్ డీ



**పటాన్ చెరు** :హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, లైఫ్ సైన్సెస్ విభాగం పరిశోధక విద్యార్థి అర్షిద్ హుస్సేన్ మాలిక్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తీవ్రమైన తుఫాను ఉప్పెన ప్రాంతంలో సహజ ప్రమాదాలకు తీరప్రాంత దుర్బలత్వాన్ని అంచనా వేయడం: రిమోట్ సెన్సింగ్, భౌగోళిక సమాచార వ్యవస్థ (జీఐఎస్) అనువర్తనాలను ఉపయోగించడం'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లైఫ్ సైన్సెస్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రంధి ఉమాదేవి ఈ విషయాన్ని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్ లోని అనంత్ నాగ్ కు చెందిన డాక్టర్ అర్షిద్ తన పరిశోధన ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని పర్యావరణ ప్రమాద నిర్వహణ, స్థిరత్వానికి గణనీయమైన కృషి చేశారన్నారు. తీర ప్రాంత ప్రమాద తగ్గింపు, నిర్వహణ కోసం విలువైన నిర్ణయ-మద్దతు సాధనాన్ని అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఈ అధ్యయనం దుర్బల తీర ప్రాంత నివాసాలను గుర్తించి భూ వినియోగ ప్రణాళిక, విపత్తు సంసిద్ధత, కమ్యూనిటీ స్థితిస్థాపక వ్యూహాలకు అంతర్దృష్టులను అందించిందన్నారు. ఈ పరిశోధన కృష్ణా నది వెంబడి నదీ కోత, వృద్ధిని అధ్యయనం చేయడానికి అధునాతన జియోఇన్ఫర్మేటిక్స్ పద్ధతులను కూడా ఉపయోగించి, బాపట్ల, ఉమ్మడి కృష్ణా జిల్లాలో వరదలు, సారవంతమైన భూమిని కోల్పోయే ప్రమాదాలను కలిగించే జల మార్గ నమూనాలలో గణనీయమైన మార్పులను సూచించినట్టు తెలిపారు. అదనంగా, భూగర్భ జలం లభించే మండలాలను మ్యాప్ చేశారని, స్థిరమైన నీటి వనరుల నిర్వహణ కోసం కార్యాచరణ డేటాను అందించినట్టు వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు.

# నాన్ వెజ్ తినలేని వారికి వరం ఈ గింజలు.. తరచూ తింటే ఎన్నో లాభాలు..!

మనం ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం వ్యాయామం చేయడం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన ఆహారాలను కూడా తినాల్సి ఉంటుంది. కొందరు వ్యాయామం అయితే చేస్తారు కానీ అనారోగ్యకరమైన ఆహారాలను తింటారు. దీంతో వ్యాయామం చేసిన ఫలితం దక్కదు. కనుక ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం కూడా ముఖ్యమే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అలాంటి ఆరోగ్యకరమైన శక్తినిచ్చే ఆహారాల్లో రాజ్మా గింజలు కూడా ఒకటి. ఇవి చిక్కుడు జాతికి చెందినవి. చూసేందుకు ముదురు గోధుమ రంగులో అచ్చం కిడ్నీల్లాగే ఉంటాయి. అందుకనే ఈ గింజలను కిడ్నీ బీన్స్ అని కూడా అంటారు. రాజ్మా గింజలను ఉత్తరాది వారు ఎక్కువగా తింటారు. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఈ గింజలను తినడం వల్ల శక్తి లభించడమే కాదు, పోషకాలను కూడా పొందవచ్చు. అలాగే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. రాజ్మాను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.అధికంగా ప్రోటీన్లు..రాజ్మా గింజల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా నాన్ వెజ్ తినలేని వారు ఈ గింజలను తింటే ప్రోటీన్లు అధికంగా లభిస్తాయి. దీని వల్ల శరీర కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఒక కప్పు రాజ్మా గింజలను తింటే చాలు మనకు రోజుకు కావల్సిన ప్రోటీన్లు మొత్తం లభిస్తాయి. అందువల్ల నాన్ వెజ్ తినలేని వారికి రాజ్మా గింజలు ఉత్తమ ఆహారం అని చెప్పవచ్చు. అలాగే శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం అధికంగా చేసే వారు సైతం ఈ గింజలను తినవచ్చు. దీంతో కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. కండరాలు నిర్మాణమవుతాయి. మళ్లీ ఉత్సాహంగా పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. చురుగ్గా ఉంటారు. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. బలహీనంగా ఉన్నవారు రాజ్మాను ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.మలబద్దకానికి చెక్..ఈ గింజలను తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీంతో పేగుల్లో మలం కదలికలు సులభతరం అవుతాయి. మలబద్దకం తగ్గుతుంది. ఈ గింజలు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ సైతం పటిష్టంగా మారుతుంది. రోగాలు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.షుగర్ ఉన్నవారికి..రాజ్మా గింజల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ గింజలను తింటే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. పైగా ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక షుగర్ లెవల్స్‌ను తగ్గేందుకు దోహదం చేస్తుంది. రాజ్మాను తింటే శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ గింజల్లో ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి.

# పర్సనల్ లోన్ పై హిడెన్ ఛార్జీల బాదుడు ఎక్కువైందా?

## ఈ టిప్స్‌తో తగ్గించుకోండిలా!

వ్యక్తిగత రుణాల కోసం నిత్యం ఎంతోమంది బ్యాంకులు,ఎన్‌బీఎఫ్‌సీలకు దరఖాస్తు చేస్తుంటారు. అయితే ఆ రుణం మంజూరు క్రమంలో విధించే ఛార్జీలను చాలామంది పెద్దగా పట్టించుకోరు. ఆర్థిక అవసరాన్ని తీర్చుకునే తొందరలో అదనపు ఛార్జీల బాదుడును రుణగ్రహీతలు గుర్తించకుండానే వదిలేస్తారు. దీనివల్ల వడ్డీ, వివిధ రకాల ఛార్జీలన్నీ కలిసి రుణభారం అమాంతం పెరిగిపోతుంది.వ్యక్తిగత రుణాలతో పాటు వసూలు చేసే అంతర్గత రుసుముల ( హిడెన్ ఛార్జీలు) గురించి,వాటి బారిన పడకుండా తప్పించుకునే మార్గాల గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.




**చేతికి అందే సరికి!**

వైద్య ఖర్చులు, చదువుల ఫీజులు, ప్రయాణ వ్యయం,ఇంటి పునర్నిర్మాణం ఇలా ఏ ఖర్చు వచ్చినా వ్యక్తిగత రుణం కోసం జనం అప్లై చేస్తుంటారు. దరఖాస్తుదారుడు తీసుకునే రుణానికి,చేతికి అందే లోన్ అమౌంటుకు అస్సలు పొంతన ఉండదు. రుణాన్ని నెలవారీగా తిరిగి చెల్లించే క్రమంలో వివిధ రకాల ఛార్జీలు అందులో అదనంగా కలుస్తుంటాయి. దరఖాస్తు దారులు రుణాన్ని త్వరగా మంజూరు చేయించుకోవడంపై పెట్టే శ్రద్ధను,అదనపు ఛార్జీల నుంచి తప్పించుకోవడంపై పెట్టడం లేదు. ఫలితంగా వాటిని మౌనంగా భరించాల్సి వస్తోంది.

**హిడెన్ ఛార్జీలివీ!**

వ్యక్తిగత రుణంపై నిర్ణీత వడ్డీరేటును వసూలు చేస్తారు. ఇది బ్యాంకు లేదా ఎన్‌బీఎఫ్‌సీని బట్టి మారిపోతుంటుంది.వడ్డీ మినహా చాలా రకాల ఛార్జీలను లోన్‌పై విధిస్తుంటారు. ఈ జాబితాలో ప్రాసెసింగ్ ఫీజు, ప్రీ పేమెంట్ ఫీజు, లేట్ పేమెంట్ ఛార్జీలు ఉంటాయి.

**ప్రాసెసింగ్ ఫీజు :** రుణ మొత్తంలో కొంత భాగాన్ని ప్రాసెసింగ్ ఫీజుగా వసూలు చేస్తారు. రుణ మంజూరు ప్రక్రియను నిర్వహించినందుకు ఈ ఛార్జీని తీసుకుంటారు.

**ప్రీ పేమెంట్ ఫీజు :** రుణ వ్యవధి పూర్తి కావడానికి ముందే మీరు రుణం మొత్తాన్ని తిరిగి చెల్లిస్తే ప్రీ పేమెంట్ ఫీజును వసూలు చేస్తారు.

**లేట్ పేమెంట్ ఛార్జీ :** లోన్ పేమెంట్లు సకాలంలో జరగనప్పుడు లేట్ పేమెంట్ ఛార్జీని విధిస్తారు.

**డాక్యుమెంటేషన్ ఛార్జీలు :** రుణ ఒప్పందానికి సంబంధించిన పత్రాలను తయారు చేసినందుకు ఈ ఛార్జీలు వసూలు చేస్తారు.

**బీమా ప్రీమియంలు :** రుణం మంజూరు చేసే క్రమంలో కొన్ని బ్యాంకులు,ఎన్‌బీఎఫ్‌సీలు తప్పకుండా బీమా పాలసీ తీసుకోవాలనే షరతు విధిస్తుంటాయి.ఆ బీమా పాలసీకి సంబంధించిన వన్ టైమ్ ప్రీమియంను మీ రుణ మొత్తం నుంచి తగ్గిస్తారు.

**రుణం రద్దు ఛార్జీలు :** రుణం మంజూరయ్యాక, దాన్ని రద్దు చేయాలని భావించే వారిపై రుణం రద్దు ఛార్జీలు విధిస్తారు.

**హిడెన్ ఛార్జీల నుంచి ఇలా తప్పించుకోండి!**

ప్రాసెసింగ్ ఫీజును కొంతమేర తగ్గించమని బ్యాంకు లేదా ఎన్‌బీఎఫ్‌సీ అధికారులను కోరండి.లోన్ మొత్తాన్ని గడువు కంటే ముందే తిరిగి చెల్లిస్తే, విధించే ఛార్జీల గురించి ఆరా తీయండి.ఎలాంటి ఛార్జీలు లేకుండా లోన్ ప్రీ పేమెంట్ సదుపాయాన్ని కల్పించమని, ఆ విషయాన్ని రుణ ఒప్పందంలో చేర్చమని కోరండి.రుణంపై విధించే వివిధ ఛార్జీల వివరాలు రుణ ఒప్పందంలో ఉంటాయి. వాటిని మీరు చదవండి. అర్థం కాని వాటి గురించి అడిగి తెలుసుకోండి.అదనపు ఛార్జీలపై సందేహాలన్నీ తీరిన తర్వాతే రుణ ఒప్పందంపై సంతకాలు చేయండి.వ్యక్తిగత రుణం కోసం ఒకే బ్యాంకు లేదా ఎన్‌బీఎఫ్‌సీపై ఆధారపడకండి.కనీసం రెండు, మూడు ఆర్థిక సంస్థలను సంప్రదించండి.అన్ని ఛార్జీలూ పోను చేతికి వీలైనంత ఎక్కువ రుణ మొత్తాన్ని అందించే బ్యాంకు లేదా ఎన్‌బీఎఫ్‌సీని మాత్రమే ఎంచుకోండి. లోన్‌లు అతిగా తీసుకోవడం మంచిది కాదు. ఆదాయ స్థాయిని మించిన రేంజులో రుణాలు తీసుకోకూడదు.

# మీరు నూనె ఎలా పెడుతున్నారు? రాత్రంతా పెట్టి వదిలేస్తున్నారా?

## ఈ తప్పులు చేస్తున్నారా?

జుట్టు ఆరోగ్యం కోసం మనలో చాలా మంది కొబ్బరి నూనెను పెడుతుంటారు. కురులకు మనం అందించే పోషణ అంటే కొబ్బరి నూనె పెట్టడమే.అయితే, ఇది వెంట్రుకలకు పోషకాలు అందివ్వడమే కాకుండామెరిసేలానూ చేస్తాయని నిపుణులు అంటున్నారు.కానీ,నూనె పెట్టే విషయంలో పొరపాట్లు చేయకూడదని చెబుతున్నారు.ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ముఖ్యంగా పొడిబారిన కురులకు నూనె దివ్యౌషధంలా పని చేస్తుందని అంటున్నారు. అలాగని జిడ్డు తల ఉన్నవారూ పెడతానంటే కుదరదని సూచిస్తున్నారు.ఇది మాడుమీద చర్మరంధ్రాలు మూసుకుపోయేలా చేసి చుండ్రు, దురద,ఇన్‌ఫెక్షన్లకు దారితీస్తుందని వివరిస్తున్నారు.కాబట్టి,ఇలాంటి వాళ్లు దూరంగా ఉండాలని లేదా లైట్‌వెయిట్ ఆయిల్‌ని తక్కువ మొత్తంలో అయినా పెట్టుకోవాలని సలహా ఇస్తున్నారు. మీది జిడ్డు తల కాకపోయినా అతిగా నూనె పెట్టొద్దని.. అదీ ఇన్‌ఫెక్షన్లకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. పైగా దాన్ని వదిలించడానికి ఎక్కువ షాంపూ కావాలని.. ఫలితంగా తిరిగి రసాయనాలను కురులకు అందిస్తున్నట్లే అవుతుందని వివరిస్తున్నారు.



నూనె పెట్టడం అంటే తలంతా పూయడమే కాదని మసాజ్ కూడా చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడే ప్రక్రియంతా పూర్తయినట్టు అవుతుందని తెలిపారు. ఇలా చేయడం విశ్రాంతిని కలిగించడంతోపాటు రక్తప్రసరణ బాగా జరిగి, కురులు పెరిగేలానూ చేస్తాయని వెల్లడిస్తున్నారు. అలాగని అదే పనిగా చేసినా నష్టమే చేస్తుందని5–10 నిమిషాల్లోపు మసాజ్ చేసుకుంటే సరిపోతుందని వివరిస్తున్నారు.

మనలో చాలా మంది నూనె పెట్టుకుని అలానే వదిలేస్తుంటారు.మీరు ఎంతసేపు ఉంచుకుంటున్నారు? నూనె మందంగా ఉంటుందని.. దీనిని పెట్టేసుకుని షాంపూతో కడుక్కోవడం వల్ల ప్రయోజనం ఉండదని సూచిస్తున్నారు. కనీసం గంటసేపు నూనెను ఉంచుకోవాలని.. అప్పుడే పోషకాలు కురులకు అందుతాయని అంటున్నారు.అలాగని రాత్రంతా వదిలేయడమూ మంచిది కాదని ఇలా ఉంచడం వల్ల దుమ్ము, సూక్ష్మజీవులు చేరే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇంకా చుండ్రు, కురులు రాలడానికీ దారితీయొచ్చని వివరిస్తున్నారు. కాబట్టి నూనెను 2 గంటలకు మించి ఉంచుకోకపోవడమే మేలని నిపుణులు సలహా ఇస్తున్నారు.

ఇంకా చాలామంది నూనె పెట్టగానే దువ్వుతుంటారు. ఇలా చేయడం ప్రమాదకరమని.. నూనె పెట్టాక వెంట్రుకల మొదళ్లు బలహీనపడతాయని చెబుతున్నారు. ఈ సమయంలో దువ్వడం, చిక్కులు తీయడం వంటివి చేస్తే కురులు రాలడానికి కారణమవుతాయని అంటున్నారు. వీలైతే వేళ్లతో మృదువుగా చిక్కులు తీసుకోవాలని సూచిస్తున్నారు.ఇంకా,జడనీ మరీ బిగుతుగా వేసుకోవద్దని.. వదులుగానే వేసుకోవాలని సలహా ఇస్తున్నారు.

కొబ్బరి నూనె చల్లగా పెట్టకూడదని నిపుణులు అంటున్నారు. చల్లని నూనె మాడులోకి ఇంకదని వేడిచేస్తేనే పోషకాలు కుదుళ్ల వరకూ వెళతాయని వివరిస్తున్నారు.అలాగని నూనెను మంగనీయొద్దని గోరువెచ్చగా చేస్తే చాలని సూచిస్తున్నారు.మీకు చుండ్రు సమస్య ఉంటే నూనెకు పూర్తిగా దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. నూనెకు బదులుగా మాడుకీ, కురులకీ తేమను అందించే హెయిర్ మాస్కులు వేసుకోవడం మంచిదని సలహా ఇస్తున్నారు.


# వండిన కూర ఫ్రిజ్‌లో రెండు రోజులు ఉంచినా

## – పచ్చి మాంసం స్టోర్ చేసినా జరిగేది ఇదే!

కూలింగ్ ఫ్రిజ్ రాకముందు జనాలు దాదాపుగా ఆరోగ్యకరమైన భోజనాన్నే తినేవారు. ఏరోజు కూరలు ఆరోజే తినేవారు. మహా కాదంటే.. రాత్రి వండిన కూర తెల్లారి పొద్దున ఆరగించే వారు.కానీ,రిఫ్రిజిరేటర్ వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది.రోజుల తరబడి కూరలు ఫ్రిజ్‌లో పెట్టి తినడం అలవాటుగా మారిపోయింది. కానీ, ఇలా చేయడం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.

కాయగూరలు, ఆకు కూరలు, పండ్లు, మాంసం ఇలా ఏదైనా సరే, తీసుకెళ్లి ఫ్రిజ్‌లో కుక్కేయడం దాదాపుగా అందరికీ అలవాటు. కానీ, దీనివల్ల ఉపయోగం కన్నా నష్టమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. ఎక్కువ రోజులు ఫ్రిజ్?లో ఉంచితే వాటిలోని పోషకాలు తగ్గిపోతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఇక పాలు, చీజ్ వంటి హై–ప్రొటీన్ పదార్థాలు త్వరగా ఇన్ఫెక్ట్ అయ్యే ఛాన్స్ ఉందని చెబుతున్నారు.వాటిపై త్వరగా బ్యాక్టీరియా చేరే అవకాశం ఉందని అంటున్నారు. అందువల్ల వాటిని



వెంటనే ఉపయోగించాలని సూచిస్తున్నారు.

వండిన అన్నం, ఇంకా పాస్తా, దుంపలు వంటి వాటిని ఫ్రిజ్‌లో పెట్టకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. ఒకవేళ అన్నం ఫ్రిజ్‌లో ఉంచితే 24 గంటల్లోపు తినేయాలని యూకేకు చెందిన "నేషనల్ హెల్త్ సర్వీస్" సూచించింది.

ఇక, మిగిలిన కూరల గురించి కీలక సూచనలు చేస్తున్నారు. వీలైనంత వరకు తాజాగా తినేయడమే మంచిదని చెబుతున్నారు.ఒకవేళ మిగిలితే ఆ కూరలను ఫ్రిజ్‌లో పెట్టుకొని మర్నాడు తింటే పరవాలేదని అంటున్నారు.కానీ,మూడు రోజులు ఫ్రిజ్‌లో నిల్వ ఉంచితే ఆహారం దెబ్బ తింటుందని, విషతుల్యమవుతుందని హెచ్చరించింది.


సలాడ్స్, మసాలా కూరల్లో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని, ఫుడ్ పాయిజనింగ్‌తో ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

చాలా సార్లు పచ్చి మాంసం ఫ్రిజ్‌లో స్టోర్ చేస్తుంటారు.ఎక్కువగా ఉన్నప్పుడు కాస్త వండేసి,మిగిలింది దాచి పెడుతుంటారు.ఇంకా చేపలు,రొయ్యలు కూడా ఫ్రిజ్‌లో స్టోర్ చేస్తుంటారు. వీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచడం వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.చాలా మంది మహిళలు చేసే మరొక పని కూరగాయలు కట్ చేసి ఫ్రిజ్‌లో ఉంచడం! ఉదయాన్నే పని ఈజీ అవుతుందనే ఉద్దేశంతో ముందు రోజే కూరగాయలు కోసుకొని, ఆ ముక్కలను ఫ్రిజ్‌లో ఉంచుతుంటారు. ఇలా చేయడం వల్ల వాటిపై బ్యాక్టీరియా చేరుతుందని చెబుతున్నారు.కూరగాయలు, మాంసం,కర్రీలను ఇలా ఎక్కువ సమయం ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల లాభం కన్నా,నష్టమే ఎక్కువని నిపుణులు చెబుతున్నారు.అందువల్ల సాధ్యమైనంత త్వరగా వాడేయాలని సూచిస్తున్నారు.

# చెప్పులు లేకుండా నడిస్తే ఎన్ని లాభాలో తెలుసా?

## బేర్‌ఫుట్‌తో సూపర్ బెనిఫిట్స్ సొంతం!

ఒకప్పుడు చాలా మంది చెప్పులు లేకుండానే బయట తిరిగేవారు.కానీ ఇప్పుడు పాదరక్షలు వేసుకోకుండా అడుగు బయట్ట పెట్టడం లేదు మనలో చాలా మంది. ఇంకా కొందరు అయితే, ఇంట్లో ఉన్నప్పుడు కూడా చెప్పులు వేసుకునే నడుస్తున్నారు.కానీ చెప్పులు లేకుండా నడవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా?ఇలా పాదరక్షలు లేకుండా నడవటాన్ని గ్రౌండింగ్,ఎర్తింగ్ అని కూడా పిలుస్తుంటారు.దీని వల్ల శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆర్యోగ్యంపైనా సానుకూల ప్రభావం ఉంటుందని నిపుణులు వెల్లడిస్తున్నారు.ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.



చెప్పులు లేకుండా నడవడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. ఫలితంగా కాళ్లు, పాదాల్లో తలెత్తిన వాపు తగ్గడంతో పాటు వెరికోసిస్ వెయిన్స్ లాంటి సమస్యలు రాకుండా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా రక్త పోటు సైతం అదుపులో ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇంకా శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలోనూ ఈ ప్రక్రియ సాయపడుతుందని వెల్లడిస్తున్నారు. అంతేకాకుండా అధిక రక్తపోటు, ఒత్తిడిని దూరం చేసి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని అంటున్నారు.

**హాయిగా నిద్రపోతారు:** చెప్పులు లేకుండా నడవడం వల్ల రాత్రి పూట హాయిగా నిద్ర పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా నడవడం వల్ల ఒత్తిడికి సంబంధించిన కార్టిసాల్ హార్మోన్ స్థాయుల్ని అదుపు చేస్తుందని అంటున్నారు. ఫలితంగా ఒత్తిడి తగ్గి సుఖంగా నిద్రపోతారని వివరిస్తున్నారు.

**ఇమ్యూనిటి పెరుగుతుంది:** చెప్పులు లేకుండా నడవడం వల్ల నొప్పులు తగ్గుతాయని నిపుణులు అంటున్నారు.భూమి ఉపరితలంలో ఫ్రీ ఎలక్ట్రాన్ల సరఫరా ఉంటుందని.. మనం చెప్పుల్లేకుండా నడిచినప్పుడు ఇవి శరీరంలోకి ప్రవేశిస్తాయని తెలిపారు. తర్వాత శరీరంలో హానికరమైన, ఇన్‌ఫ్లమేషన్‌కు కారణమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తాయని వెల్లడిస్తున్నారు. ఫలితంగా ఈ గ్రౌండింగ్ ప్రక్రియ ద్వారా ఇన్‌ఫ్లమేషన్‌ను గణనీయంగా తగ్గించుకోవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి.దీని వల్ల దీర్ఘకాలిక నొప్పులు తగ్గడమే కాకుండా రోగనిరోధక ప్రతిస్పందన సైతం పెరుగుతుందని పేర్కొన్నారు.

**హార్మోన్ల ఆరోగ్యం మెరుగు:** ఉదయాన్నే కాసేపు చెప్పుల్లేకుండా నడవడం వల్ల హార్మోన్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. 2018లో Journal of Environmental and Public Healthలో ప్రచురితమైన The Effects of Grounding on the Human Body:A Systematic Reviewఅనే అధ్యయనంలోనూ ఈ విషయం వెల్లడైంది.ముఖ్యంగా ఈ ప్రక్రియ ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్‌పై సానుకూల ప్రభావం చూపి జీవ గడియారాన్ని ప్రేరేపిస్తుందని వెల్లడిస్తున్నారు.ఫలితంగాహార్మోన్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయులు అదుపులోకి వస్తాయని తెలిపారు. ముఖ్యంగా సూర్యుడి నుంచి వచ్చే విటమిన్ డీ అందుతుందని తెలిపారు.చక్కని శరీరాకృతి: చెప్పులు లేకుండా నడవడం వల్ల పాదాలు, కాళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.

# అన్నం వండేటప్పుడు ఈ తప్పులు చేస్తున్నారా?

## చాలా బెనిఫిట్స్ మిస్ అయినట్లే!

మనలో చాలా మంది అన్నం వండడం చాలా సులభమని అనుకుంటారు.కానీ,వండుతున్నప్పుడు ఏ చిన్న పొరపాటు జరిగినా అన్నం తినలేని విధంగా మారిపోతుంది.బియ్యంతో మీరు బిర్యానీ చేసినా,పులావ్ చేసినా, బగారా రైస్ చేసినా చివరకు అన్నం వండినా అది పర్ఫెక్ట్‌గా రావాలంటే కొన్ని చిట్కాలు తప్పక పాటించాల్సిందేనని నిపుణులు అంటున్నారు.ఈ జాగ్రత్తలు పాటించి వండితే అన్నం ఆరోగ్యకరంగా, రుచిగా ఉంటుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**నీటి పరిమాణం:** అన్నం వండే సమయంలో నీటి పరిమాణం చాలా ముఖ్యమైనది. నీళ్లు కొంచెం ఎక్కువైతే అన్నం గుజ్జుగుజ్జుగా తక్కువైతే గింజలు గింజలుగా మారుతుంది. అందుకే నీరు సరిపడా ఉండేలా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇందుకు మీరు చేయాల్సిందల్లా ఒక కప్పు బియ్యానికి రెండు కప్పులు లేదా ఒకటిన్నర కప్పుల నీరు పోస్తే అన్నం చక్కగా ఉంటుందని అంటున్నారు.

**నానబెట్టకుండా వండటం:** ఈ మధ్య కాలంలో చాలా మంది బియ్యం నానబెట్టకుండానే అన్నం వండేస్తున్నారు. అయితే, అన్నం రుచిగా,



ఆరోగ్యకరంగా ఉండాలంటే మాత్రం బియ్యం నానడం చాలా ముఖ్యమని చెబుతున్నారు. ముఖ్యంగా బిర్యానీ వంటి మసాలాలతో కలిపి వండుతున్నప్పుడు బియ్యం ఎంత బాగా నానితే అంత చక్కగా ఉంటుందని.. అలాగే అన్నం త్వరగా కూడా ఉడుకుతుందని అంటున్నారు.

**ఉప్పు వేయకుండా వండటం:** మనలో చాలా మంది ఉప్పు వేయకుండానే అన్నం వండేస్తుంటారు. అయితే, ఉప్పు వేసి వండటం వల్ల అన్నం మంచిగా ఉడకడమే కాకుండా రుచిగా కూడా ఉంటుందట.

**ఎక్కువ మంట మీద వండటం:** సమయం లేదనో ఆకలి వేస్తుందనో అన్నాన్ని త్వరగా అయ్యేందుకు హై ఫ్లేంలో పెట్టి వండేస్తుంటారు. అయితే, ఆరోగ్యకరంగా, రుచిగా ఉండాలంటే బియ్యాన్ని ఎక్కువ సేపు ఉడికించాలని చెబుతున్నారు. ఎక్కువ మంట మీద ఉడికించడం వల్ల బియ్యం పోషకాలను కోల్పోయే అవకాశాలు ఉన్నాయని వివరిస్తున్నారు.

**వండిన వెంటనే తినడం:** అన్నం వండిన వెంటనే తినకూడదని నిపుణులు అంటున్నారు. ఇలా తినడం మంచి అలవాటు కాదని చెబుతున్నారు. స్టవ్ ఆఫ్ చేసిన తర్వాత కాసేపు అలా వదిలేస్తే అన్నం మరింత రుచిగా, చక్కటి అవుతుందని తెలిపారు.

**పదే పదే కలపడం:** అన్నం వండుతున్న సమయంలో చాలా మంది మధ్యలో పదే పదే కలుపుతుంటారు. కానీ మెతుకు పగలకుండా అన్నం మంచిగా ఉండాలంటే వండేటప్పుడు ఎక్కువ సార్లు కలపకూడదని సూచిస్తున్నారు. ఇలా తరచూ కలపడం వల్ల మెతుకులు విరిగి అన్నం మెత్తగా మారుతుందని అంటున్నారు.

**శుభ్రంగా కడగడం:** ఇంకా మీరు వండుతున్న బియ్యం ఎలాంటిదైనా, ఎంత ఖరీదైంది అయినా సరే వండేముందు తప్పకుండా కడగాలని సూచిస్తున్నారు. వండే ముందు రెండు లేదా మూడు సార్లు కడగడం వల్ల బియ్యం శుభ్రం అవ్వడమే కాకుండా చక్కగా ఉడుకుతుందని వివరిస్తున్నారు.

# ఈ పాలతో వంటలే కాకుండా అందాన్ని పెంచుకోవచ్చట!

## మీరు ట్రై చేయండిలా!

మనం వంటకాల తయారీలో వాడే కొబ్బరి పాలు సౌందర్య సంరక్షణలో కూడా ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు పొందవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి.ముఖ్యంగా ఇందులోని విటమిన్ ఎ, సి, క్యాల్షియం, ఐరన్, సహజ ప్రొటీన్స్ లాంటి ఎన్నో పోషకాలు ఉండటం వల్ల వీటిని చర్మ, కురుల సంరక్షణకు ఉపయోగించవచ్చని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.



**చర్మానికీ:** కొబ్బరి పాలలోని ఫ్యాటీ యాసిడ్లు చర్మానికి తేమనందించి నిగనిగలాడేలా చేస్తాయని నిపుణులు అంటున్నారు.ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు,కాపర్ చర్మంపై మృత కణాలను తొలగిస్తాయని వెల్లడిస్తున్నారు. ఇంకా ముడతలు, మచ్చలు తగ్గించి, యవ్వన చర్మాన్ని ఇస్తాయని వివరిస్తున్నారు.మొటిమలు, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలను తగ్గిస్తాయనిచెబుతున్నారు.అంతేకాకుండా,ఆలివ్ నూనె, కొబ్బరి పాలను 2:1 నిష్పత్తిలో కలిపి మేకప్ రిమూవర్‌గానూ వాడుకోవచ్చని సూచిస్తున్నారు.

**కురులకీ:** పొడిబారిన కురులకు కొబ్బరిపాలు తేమను అందిస్తాయని నిపుణులు అంటున్నారు. ఇందులోని విటమిన్లు, ఖనిజాలు, కెరటిన్ వంటివి కుదుళ్లను దృఢంగా చేస్తాయని వెల్లడిస్తున్నారు. ప్రొటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు దెబ్బతిన్న కురులను బాగుచేస్తాయని వివరిస్తున్నారు. అందుకే, వీటిని షాంపూతో కలిపి సహజ కండిషనర్‌లానూ వాడుకోవచ్చని చెబుతున్నారు.

**బరువు నియంత్రణకూ:** ముఖ్యంగా కొబ్బరిపాలలో మీడియం –చైన్ ట్రైగ్లిజరాయిడ్స్ అనే శాచ్యురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.ఇవి మెటబాలిజాన్ని మెరుగుపరిచి బరువు అదుపులో ఉండేలా చేస్తాయని వెల్లడిస్తున్నారు. ఇంకా కొబ్బరి పాలు షుగర్ లెవెల్‌ను నియంత్రిస్తాయని అంటున్నారు. కొవ్వుని కరిగించడమే కాకుండా.. రోగనిరోధకతను పెంచి ఎముకలకు బలాన్నీ ఇస్తాయని తెలిపారు. వీటిలోని శాచ్యురేటెడ్ ఫ్యాట్‌లు గుండె ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు ఇన్‌ఫ్లమేషన్ తగ్గిస్తాయని అంటున్నారు.


**తల్లిపాల ఉత్పత్తికీ:** కొబ్బరిపాలలోని విటమిన్లు, ఖనిజాలు ప్రసవంలో పిండం ఎదుగుదలకు సాయపడతాయని అంటున్నారు.ఇంకా వీటిల్లోని లారిక్ యాసిడ్ తల్లిపాల ఉత్పత్తిని పెంచుతుందని చెబుతున్నారు. గర్భధారణ సమయంలో వచ్చే కీళ్ల నొప్పులనూ, రక్తహీనతలను తగ్గిస్తాయని వివరిస్తున్నారు. అయితే, క్యాలరీలు ఎక్కువ ఉంటాయి.. కాబట్టి, అవసరమైనంతే వాడుకోవాలని సూచిస్తున్నారు.

**ఇలానూ వాడుకోవచ్చు:** కొబ్బరి పాలను కాఫీ, స్మూతీ, ప్రొటీన్ షేక్, ఓట్‌మీల్, సెరియల్స్ లాంటి వాటిలో కలుపుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. బెర్రీలు, బొప్పాయి లాంటి పండ్ల ముక్కలపైన చల్లుకోవచ్చని అంటున్నారు. మలేసియన్ కొబ్బరిపాలలో ఆవు, మేక పాలల్లో కంటే అధికంగా యాంటీ ఆక్సిడెంట్ల ఉంటాయని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఇంకా వీటిలోని ఫినోలిక్ పదార్థం ఒత్తిడి వల్ల శరీరంలోని ప్రొటీన్,డీఎన్‌ఏ,లిపిడ్‌లు పాడైపోకుండా కాపాడుతుందని తెలిపారు.

అయితే, బయట కొనే కొబ్బరి పాలపై లేబుల్ చెక్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బీపీఏ ఫ్రీ ఉన్నవీ, కేవలం కొబ్బరి, నీళ్లు మాత్రమే ఉన్నవీ ఎంచుకుంటే మేలని సలహా ఇస్తున్నారు. ఎలాంటి చక్కెరలూ కలపకుండా ఉండే కార్టాన్ల ను ఎంచుకోవాలని చెబుతున్నారు.తక్కువ కెలో రీలు ఉండాలంటే పలుచగా ఉండే, లైట్ క్యాన్ డ్ కొబ్బరిపాలను ఎంచుకోవచ్చని అంటు న్నారు.ఇంకా ఇవేవీ వద్దనుకుంటే తాజా కొబ్బరి పాలను ఇంట్లోనే తయారుచేసుకుంటే ఇంకా మంచిదని చెబుతున్నారు. కొబ్బరిని మెత్తగా మిక్సీ పట్టి, రెండు కప్పుల పాలకు నాలుగు కప్పుల నీళ్లను కలిపేసి వడకట్టుకుంటే తాజా కొబ్బరిపాలు తయారవుతాయని వివరిస్తున్నారు.

# శివుడిని నిస్వార్థంగా పూజించిన గొల్లవానికి శివుడు ఏం చేశాడు?

శివ భక్తుడిని చూసిన గొల్లవానికి సైతం శివయ్యను పూజించుకోవాలన్న ఆశ కలిగింది. ఆ విషయాన్నే శివ భక్తుడికి చెప్పి అనుమతి కోరాడు. దీనికి మహా భక్తుడు సైతం అంగీకరించాడు. దీనికి కారణం లేకపోలేదు. అతన్ని గమనించిన శివ భక్తునికి ఆ గొల్లవాని మొహంలో అమాయకత్వం తప్ప అసూయ అహంకారం కనిపించలేదు. చదువు లేకున్నా మాటలో సంస్కారం ఉంది. పేదవాడు అయినా కూడా శుభ్రంగా ఉతికిన వస్త్రాలు ధరించాడు. పైగా శివ నామ స్మరణతో పువ్వులు తెస్తాను అంటున్నాడుజ ఇస్తున్నది శివయ్యకే కదా అని చాలా సంతోషంగా అంగీకరించాడు.



శివుడే వరం ఇచ్చినట్టుగా పొంగిపోయిన గొల్లవాడు.. ప్రతి రోజు శివ నామ స్మరణ చేస్తూ పూలను తెచ్చి ఇవ్వడం నిత్యకృత్యంగా చేసుకున్నాడు. పూజ జరిగే సమయంలో కిటికీలో నుంచి చూసి శివ నామ స్మరణ చేస్తూ పొంగిపోయే వాడు. ఆ తరువాత కొంత కాలానికి ఇరువురికి కైవల్య ప్రాప్తి కలిగింది. శివ భక్తుడి కోసం శివ గణాలు వచ్చారు. ఆ గొల్లవాని కోసం శివుడు పూల పల్లకిని పంపించాడు. అది గమనించిన శివభక్తునికి గొల్లవాని కోసం పల్లకి ఎందుకొచ్చిందని అడిగాడు. అతను నిత్యం శివనామ స్మరణ చేస్తూ శివ పూజ కోసం పూలు తెచ్చి భక్తిగా సమర్పించేవాడు. అతను తెచ్చిన పూలు శివుని పాదాల చెంతకు చేరేవి. అందుకే శివయ్య పూల పల్లకి పంపాడని శిగణాలు చెప్పారు. శివ గణాలతో వెళ్లిన శివ భక్తుని కన్నా ముందే పుష్ప పల్లకీలో ఆ గొల్లవాడు శివుని సన్నిధి చేరుకున్నాడు.

# ఇక చెన్నై సూపర్ కింగ్స్‌కు బ్యాటింగ్ సమస్య కాదు
## గత సీజన్‌లో ప్రదర్శనపై మహేంద్ర సింగ్ ధోనీ కామెంట్స్ వైరల్.



రీతురాజ్ గైక్వాడ్ తిరిగి వస్తే రాబోయే ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ మరింత బలపడుతుందని ఆ జట్టు సీనియర్ ప్లేయర్, కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అభిప్రాయపడ్డాడు. గత సీజన్‌లో కెప్టెన్ గైక్వాడ్ మధ్యలోనే మోచేయి గాయం కారణంగా టోర్నీకి దూరమైన విషయం తెలిసిందే. దాంతో గైక్వాడ్ స్థానంలో ధోనీ సీఎస్‌కే కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన జట్టు బ్యాటింగ్ ఇబ్బందికరంగా ఉన్నది. ముగిసిన గత సీజన్‌లో 14 మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో పదో స్థానంలో నిలిచింది. చెన్నైలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ.. చెన్నై జట్టు గైక్వాడ్‌ను కొనసాగిస్తుందని తెలిపాడు. బ్యాటింగ్ ఆర్డర్ గురించి కొంచెం ఆందోళన పడ్డామని.. కానీ ప్రస్తుతం బ్యాటింగ్ ఆర్డర్ స్థిరపడిందని భావిస్తున్నానని చెప్పారు. గాయపడ్డ రీతురాజ్ గైక్వాడ్ తిరిగి వస్తాడంటూ సంతోషం వ్యక్తం చేశాడు.ఈ ఏడాది చివర్లో మినీ వేలంతో జట్టను మరింత బలోపేతం చేయడానికి ఫ్రాంచైజీ ప్రయత్నిస్తుందని తెలిపాడు. తాము ఈ సీజన్ లో నిర్లక్ష్యంగా ఉన్నామని తాను చెప్ప లేనని.. అయితే, అధిగమించాల్సిన లోపాలు కొన్ని ఉన్నాయని తెలిపాడు. డిసెంబర్‌లో జరుగబోయే మినీ వేలంతో ఆ లోపాలను అధిగమించేందుకు ప్రయత్నం చేస్తామని చెప్పాడు. ఏప్రిల్ 8న ముల్లన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రీతురాజ్ గైక్వాడ్ చివరి మ్యాచ్ ఆడాడు. ఈ సందర్భంగా ధోనీ గత రెండు సీజన్లలో సూపర్ కింగ్స్ ప్రదర్శన ఊహించినదాని కంటే బాగా లేదని అంగీకరించాడు. లోపాలను గుర్తించడం జట్టుకు ముఖ్యమని సీనియర్ ఆటగాడు తెలిపాడు. గత సీజన్‌లో జట్టుకు అంతా ఏమీ బాగా జరుగలేదని.. ఆశించిన మేర ప్రదర్శన ఇవ్వలేకపోయామని చెప్పాడు. కానీ, తప్పిదాల నుంచి నేర్చుకోవడం ముఖ్యమైందని తాను భావిస్తున్నానని.. ఈ సీజన్ బాగా లేదని.. ఎక్కడ తప్పుడు జరిగిందనే ప్రశ్నను ఎదుర్కోవాల్సి ఉంటుందని.. ఇదే ప్రశ్న తాము గత ఏడాది కూడా ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చాడు టీమిండియా మాజీ కెప్టెన్.

# రూ.1కే సరికొత్త 4జీ ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్
## 30 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటా




రూ.1కే సరికొత్త 4జీ ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్.. 30 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటాభారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్‌ను ప్రకటించింది. భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వరంగ టెలికాం సంస్థ ప్రత్యేకంగా 'ఫ్రీడమ్ ప్లాన్' పేరుతో కొత్త ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్ కింద వినియోగదారులు కేవలం రూపాయికే 30 రోజుల పాటు 4జీ సేవలను పొందే వీలు కల్పిస్తున్నది. అయితే, పరిమిత కాలం మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇటీవలే బీఎస్ఎంఎల్ దేశవ్యాప్తంగా తన స్వదేశీ 4జీ నెట్‌వర్క్‌ను విజయవంతంగా ఇన్‌స్టాల్ చేసింది. ఈ ఫ్రీడమ్ ప్లాన్‌లో భాగంగా వినియోగదారులకు అపరిమిత లోకల్-ఎస్టీడీ కాల్స్, రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటా, రోజుకు వంద ఎస్ఎంఎస్‌లు, ఉచితంగా సిమ్ సైతం లభిస్తుంది.ఈ ఆఫర్ ఆగస్టు ఒకటి నుంచి 31 వరకు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉంటుందని ప్రభుత్వరంగ సంస్థ తెలిపింది. ఈ ఆఫర్ కోసం యూజర్లు సమీపంలోని బీఎస్ఎన్ఎల్ ఔట్‌లెట్‌కు వెళ్లి కొత్త కనెక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని.. రూపాయి చెల్లించి ప్లాన్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చని పేర్కొంది. అయితే, ఈ ప్లాన్‌లో కీలక కేవలంలో కొత్తగా బీఎస్ఎన్ఎల్ సిమ్ తీసుకునే వారికి మాత్రమే వర్తించనున్నది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ సేవలు వాడుతున్న లేదంటే ఇతర నెట్‌వర్క్ నుంచి పోర్ట్ అవ్వాలనుకునే వారికి ఈ ఆఫర్ వర్తించదని స్పష్టం చేసింది. ఈ ప్లాన్ ముగిసిన తర్వాత మిగతా సేవలను కొనసాగించేందుకు తప్పనిసరిగా రెగ్యులర్ ప్లాన్స్‌లో ఏదో ఒకదాన్ని రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్‌లో రూ.147 ప్లాన్‌తో రీచార్జ్ చేస్తే అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు రోజుకు 2జీబీ డేటా లభిస్తుంది. బీఎస్ఎన్ఎల్ టైర్-2, టైర్-3 నగరాల్లో తన ఉనికిని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నది.ఇందులో భాగంగా మేకిన్ ఇండియాలో భాగంగా తయారు చేసిన స్వదేశీ 4జీ టెక్నాలజీని వినియోగిస్తున్నది. డిజిటల్ ఇండియా దిశగా కీలక అడుగుగా పేర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా లక్షకుపైగా టవర్లు ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టింది. ప్రస్తుతం జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి ప్రైవేట్ సంస్థలు రూ.349, రూ.379, రూ.399లకు 4జీ ప్లాన్స్‌ని అందిస్తుండగా.. బీఎస్ఎన్ఎల్ మాత్రమే రూపాయికే కొత్త ప్లాన్ తీసుకువచ్చి ప్రైవేట్ సంస్థలకు షాక్ ఇచ్చింది. గమనించదగ్గ విషయం ఏంటంటే.. ప్రైవేట్ టెలికాం కంపెనీలు 5జీ సేవలతో పాటు ఓటీటీ యాప్‌లను కూడా ఉచితంగా అందిస్తున్నప్పటికీ.. బీఎస్ఎన్ఎల్ ప్రస్తుతం కేవలం 4జీ సేవలకే పరిమితమైంది. ఇటీవలి కాలంలో కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా బీఎస్ఎన్ఎల్ మొబైల్ సేవల బిజినెస్‌ను వచ్చే ఏడాది 50శాతంగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. యాక్టివేట్ చేసుకోవచ్చని ఎంటర్‌ప్రైజ్ బిజినెస్‌ను 25-30శాతానికి, ఫిక్స్‌డ్ లైన్ బిజినెస్‌ను 15-20శాతం వరకు పెంచాలని సూచించారు.

# వరంగల్‌లో అథ్లెటిక్స్ జోష్ జేఎన్ఎస్‌లో
## ఉత్సాహంగా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్








హనుమకొండ రస్తా, ఆగస్టు 3: హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 11వ తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ ఉత్సాహంగా జరిగాయి. అండర్-14, 16, 18, 20 బాయ్స్ అండ్ గర్ల్స్?, మెన్ అండ్ ఉమెన్స్?కు నిర్వహించిన ఈ పోటీల్లో 33 జిల్లాల నుంచి 1400 మంది అథ్లెట్లు పాల్గొన్నారు. రెండు రోజుల ఈ పోటీల్లో అథ్లెట్లు సింథటిక్ ట్రాక్‌పై పరుగులు తీసి ప్రతిభ కనబర్చారు. బంగారు పతకమే లక్ష్యంగా బరిలోకి దిగారు. విజయం సాధించాలనే పట్టుదలతో చివరివరకు ఎంతో పోరాడారు. పోటీలకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు పాల్గొని జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులలో వరంగల్ క్రీడారంగానికి హబ్‌గా మారుతుందన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు అందరం ప్రత్యేక దృష్టితో క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో క్రికెట్ స్టేడియం, స్పోర్ట్? స్కూల్ ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే సీఎం స్పందించిన చెప్పారు. ఈ సంవత్సరం నుంచే క్రీడా తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన చెప్పారు. ఈ ప్రభుత్వం విద్యా, వైద్యం, వ్యవసాయంతో పాటు ముఖ్యంగా క్రీడారంగంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ అధిక నిధులు కేటాయించిందన్నారు. చరిత్రలో ఎన్నడూలేనివిధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం ఏర్పాటు జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. వరంగల్ వేదికగా రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయం, స్థానికంగా ఎలాంటి అవసరమున్నా, నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ విద్యా, వైద్యం, వ్యవసాయంతో పాటు ముఖ్యంగా క్రీడారంగంపై ప్రత్యేక దృష్టిసారించినట్లు, ఎమ్మెల్యేలు అందరం ప్రత్యేక దృష్టితో క్రీడా అభివృద్ధికి చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. అనంతరంఅందరం ప్రత్యేక దృష్టితో క్రీడాభివృద్ధికి 5000 మీటర్ల పరుగుపందెంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన క్రీడాకారులకు వారు బహుమతులను అందజేశారు. తెలంగాణ అథ్లెటిక్స్??? అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి మాట్లాడుతూ 33 జిల్లాల నుంచి 1400 మంది అథ్లెట్లు పాల్గొన్నారని, వారికి భోజన, వసతి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అందరం ప్రత్యేక దృష్టితో క్రీడాభివృద్ధికి అథ్లెట్లు ఉత్సాహంగా పాల్గొని పతకాలు సాధించేందుకు పట్టుదలతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి గుగులోతు అశోక్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పగిడాల వెంకటేశ్వర్‌రెడ్డి, బిర్లా ఓపెన్ మైండ్స్?? డైరెక్టర్ నిషాంత్, కోచ్‌లు శ్రీమన్నారాయణ, నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఐలి చంద్రమోహన్, మంచిర్యాల సెక్రటరీ మారయ్య పాల్గొన్నారు.

# ఎలాన్ మస్క్ టెస్లా కంపెనీకి ఫ్లోరిడా కోర్టు భారీ జరిమానా



అగ్రరాజ్యం అమెరికా కు చెందిన దిగ్గజ ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ కంపెనీ టెస్లా కు ఫ్లోరిడా కోరు భారీ జరిమానా విధించింది. 2019లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదానికి సంబంధించి అప్పట్లో టెస్లా కంపెనీ పై కేసు నమోదైంది. టెస్లా కారులోని ఆటో పైలట్ వ్యవస్థ లో లోపంవల్లే ఆ ప్రమాదం జరిగిందని తాజాగా ఫ్లోరిడా కోర్టు తేల్చింది. బాధిత కుటుంబానికి 240 మిలియన్ డాలర్ల పరిహారం (భారత కరెన్సీలో సుమారుగా రూ.1,996 కోట్లు) చెల్లించాలని టెస్లాను ఆదేశించింది.వివరాల్లోకి వెళితే.. ఫ్లోరిడాలోని కీ లార్గోలో 2019 లో ఒక రోడ్డు ప్రమాదం జరిగింది. జార్జ్ మెక్ గీ అనే వ్యక్తి తన టెస్లా కారులో వెళుతూ అత్యాధునిక ఆటో పైలట్ ఫీచర్‌ను ఉపయోగించాడు. ఇది టెస్లా అందించిన ఆటోమేటెడ్ డ్రైవింగ్ వ్యవస్థ. మార్గమధ్యంలో జార్జ్ మొబైల్ కారులో కింద పడిపోయింది. కారు ఆటో పైలట్ మోడ్‌లోనే ఉండటంతో జార్జ్ కిందకు వంగి ఫోన్ తీసుకునేందుకు ప్రయత్నించాడు.దాంతో ఆ కారు అదుపు తప్పి పక్కనే పార్క్‌చేసి ఉన్న మరో కారును ఢీకొట్టింది. ఆపై ఇద్దరు వ్యక్తులపైకి దూసుకువెళ్లింది. ఈ ఘటనలో 22 ఏళ్ల యువతి అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై బాధిత కుటుంబాలు కోర్టును ఆశ్రయించాయి. సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా ఫ్లోరిడా కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ ప్రమాదానికి నష్టపరిహారంగా బాధిత కుటుంబాలకు మొత్తం 329 మిలియన్ డాలర్లు చెల్లించాలని కోర్టు కారు యజమానిని ఆదేశించింది.అయితే ప్రమాదానికి ఆటో పైలట్ వ్యవస్థ లోపం కూడా ఒక కారణమని గుర్తించిన కోర్టు.. ఆ మొత్తం పరిహారంలో 242 మిలియన్ డాలర్లను టెస్లా కంపెనీ చెల్లించాలని తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రమాదానికి కారకుడైన కారు యజమాని మిగతా మొత్తం చెల్లించాలని స్పష్టంచేసింది. అయితే ఫ్లోరిడా కోర్టు తీర్పుపై పై కోర్టులో అప్పీల్ చేయనున్నట్లు టెస్లా సంస్థ తెలిపింది.

# ఇది క్రీడా పోటీనా భారత్-పాక్
## మ్యాచ్‌పై ప్రియాంక చతుర్వేది ఆగ్రహం




ఆసియా కప్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈలో ఈ టోర్నమెంట్ జరగబోతోంది. భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంకాంగ్ టీమ్‌లు ఈసారి పోటీ పడనున్నాయి. అయితే, అందరి దృష్టిని ఆకర్షిస్తోన్నది ఏదంటే.. సెప్టెంబర్ 14న జరిగే భారత్-పాకిస్తాన్ మ్యాచ్. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఈ మ్యాచ్‌ని హైలైట్‌గా చెబుతోంది. సూపర్ ఫోర్ రౌండ్, ఫైనల్‌లో కూడా ఈ రెండు టీమ్‌లు మళ్లీ తలపడే అవకాశం ఉందట మరో వివాదంఏసీసీ అధ్యక్షుడు ఏమన్నారంటే, ఈ ఆసియా కప్ కేవలం క్రికెట్ ఆడటమే కాదు, ఆటతో పాటు లక్షలాది అభిమానుల హృదయాలను కూడా దగ్గర చేస్తుందన్నారు. అయితే, ఈ సంతోషకరమైన వార్తల మధ్య మరో వివాదం తెరపైకి వచ్చింది. రాజ్యసభ ఎంపీ, శివసేన నాయకురాలు ప్రియాంక చతుర్వేది బీసీసీఐపై తీవ్రంగా విమర్శలు చేశారు. ఎందుకంటే? పాకిస్తాన్?తో క్రికెట్ సంబంధాలు కొనసాగించడం అంటే మన దేశ పౌరుల రక్తం, మన సైనికుల ప్రాణాల కంటే డబ్బు ముఖ్యమా అని ప్రశ్నించారు పాకిస్తాన్?తో క్రికెట్.ఆమె భారత ప్రభుత్వంపై కూడా విమర్శలు చేశారు. ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ విషయంలో డబుల్ స్టాండర్డ్స్ పాటిస్తోందని ఆరోపించారు. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి వల్ల 26 మంది అమాయకుల ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనుక పాకిస్తాన్ మద్దతు ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో చాలా మంది భారతీయులు పాకిస్తాన్?తో క్రికెట్ ఆడటాన్ని వ్యతిరేకిస్తున్నారు భారత అభిమానులుగతంలో కూడా ఇలాంటి సంఘటనలు చూశాం. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో యువరాజ్ సింగ్ నేతృత్వంలోని భారత టీమ్ సెమీఫైనల్‌కి చేరినప్పుడు, పాకిస్తాన్ టీమ్‌తో ఆడేందుకు నిరాకరించింది. ఆ నిర్ణయాన్ని భారత అభిమానులు స్వాగతించారు. ఇప్పుడు కూడా ఇలాంటి సంఘటనలుకూడా ఇలాంటి భావనలు ఎక్కువగా ఉన్నాయి. ఎలాంటి అధికారంక్రీడా మంత్రిత్వ శాఖ నుంచి ఒక సోర్స్ చెప్పిన దాని ప్రకారం, బీసీసీఐపై ప్రభుత్వానికి నేరుగా నియంత్రణ లేదట. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్ ఇంకా పాస్ కాలేదు. కాబట్టి, బీసీసీఐ నిర్ణయాలపై మాకు ఎలాంటి అధికారం లేదన్నారు. కానీ, ప్రజల భావనలను బీసీసీఐ ఎలా స్వీకరిస్తుందో చూస్తామని వెల్లడించింది.పాటించడం కీలకంద్వైపాక్షిక క్రీడా సంబంధాలు పాకిస్తాన్ తో కుదరవని, కానీ మల్టీలాటరల్ టోర్నమెంట్‌ల విషయంలో ఒలింపిక్ ఛార్టర్‌ని అనుసరించాల్సి ఉంటుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ ఛార్టర్ రాజకీయ కారణాలతో వివక్ష చూపడాన్ని నిషేధిస్తుంది. మరి 2036 ఒలింపిక్స్‌ని హోస్ట్ చేసే బిడ్‌లో భారత్ ఉన్నందున దీన్ని పాటించడం కీలకం. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే, బీసీసీఐ ఈ టోర్నమెంట్‌లో భారత జట్టుని పంపుతుందా? లేక ప్రజల భావనలను గౌరవిస్తూ వెనక్కి తగ్గుతుందా? ఈ వివాదం ఎటు మళ్లుతుందో చూడాలి మరి.

# యూపీఐలో వచ్చిన మార్పులేమిటంటే




మీరు ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, అమెజాన్ పే వంటి డిజిటల్ చెల్లింపుల యాప్‌లు వాడుతున్నారా..? ఈ యాప్‌ల ద్వారా యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలను వినియోగించుకుంటున్నారా..? అయితే, ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే ఈ నెల 1 నుంచే యూపీఐ సేవల్లో కొన్ని మార్పులు వచ్చాయి. అయితే, ఈ మార్పులతో రోజువారీ చెల్లింపులపై ఎలాంటి ప్రభావం ఉండనప్పటికీ, యూపీఐ సేవల వినియోగంపైన మాత్రం యూపీఐ అభివృద్ధి, నిర్వహణ సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కొన్ని పరిమితులను విధించింది. ఆ వివరాలు. .బ్యాంక్ బ్యాలెన్స్ఇప్పటివరకు వినియోగదారులకు యూపీఐ ద్వారా అనుసంధానిత బ్యాంకు ఖాతాలో ఎంత నగదు ఉందని ఎన్నిసార్లైనా పరిశీలించే వెసులుబాటు ఉంది. తాజాగా ఈ సేవలపై ఎన్‌పీసీఐ పరిమితి విధించింది. ఈ నెల 1 నుంచి ఒక్కో యూపీఐ యాప్ నుంచి రోజులో 50 సార్లు మాత్రమే బ్యాంకు అకౌంట్‌లోని బ్యాలెన్స్‌ను చెక్ చేసుకునే వీలుంటుంది. అత్యధిక లావా దేవీలు చోటు చేసుకునే సమయాల్లో వ్యవస్థపై ఒత్తిడిని తగ్గించేందుకు ఎన్‌పీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, యూపీఐ యాప్ నుంచి జరిపే ప్రతి చెల్లింపు పూర్తయ్యాక మీ ఖాతాలో నిల్వ ఎంత మిగిలి ఉందనేది వెంటనే చూడగలుగుతారు.ఆటో చెల్లింపులువర్తకులకు స్వయంచాలక (ఆటోమెటిక్) చెల్లింపులు లేదా నెలవారీ ఈఎంఐ, ఓటీటీల సబ్‌స్క్రిప్షన్ పునరుద్ధరణ, మ్యూచువల్ ఫండ్ పథకాల్లో క్రమానుగత పెట్టుబడులు (సిప్) వంటి పునరావృత చెల్లింపులను ఇకపై ఉదయం 10 గంటలకు ముందుఆటో చెల్లింపులువర్తకులకు స్వయం చాలక లేదా రాత్రి 9.30 గంటల తర్వాతే ప్రాసెస్ చేయడం జరుగుతుందని ఎన్‌పీసీఐ తెలిపింది. వ్యవస్థపై లావాదేవీల ప్రాసెసింగ్ భారాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది.బ్యాంక్ అకౌంట్ వివరాలుయూపీఐ వినియోగదారులు ఇకపై తమ మొబైల్ నంబరుతో అనుసంధానితమైన బ్యాంకు ఖాతాల వివరాలను రోజులో గరిష్ఠంగా 25 సార్లు మాత్రమే పొందగలుగుతారు .పేమెంట్ వినియోగదారులు పెండింగ్‌లో ఉన్న లావాదేవీ స్టేటస్ (స్థితిని) కేవలం మూడు సార్లే చెక్ చేసుకునే వీలుంటుంది. అది కూడా, ఒకసారి పరిశీలించాక కనీసం 90 సెకన్ల తర్వాతే మళ్లీ చెక్ చేసుకోగలుగుతారు.

# క్యాప్‌జెమినీలో 45000 నియామకాలు




టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) 12,000 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్న సమయంలో ఫ్రెంచ్ ఐటీ కంపెనీ క్యాప్‌జెమినీ కాస్త ఊరట కలిగించే వార్త చెప్పింది. ఈ ఏడాది 40,000-45,000 నియామకాలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. అందులో 35-45 శాతం అనుభవజ్ఞులను ఉద్యోగంలో చేర్చుకోవాలనుకుంటున్నట్లు క్యాప్‌జెమినీ సీఈఓ అశ్విన్ యార్డీ వెల్లడించారు. ఫ్రాన్స్ కేంద్రంగా కార్యకలపాలు సాగిస్తున్న ఈ కంపెనీకి చెందిన భారత కార్యాలయాల్లో ప్రస్తుతం 1.75 లక్షల మంది పనిచేస్తున్నారు. భారత్‌లో ప్రాంగణ నియామకాల (క్యాంపస్ హైరింగ్) ద్వారా ఫ్రెషర్లను ఉద్యోగంలో చేర్చుకునేందుకు కంపెనీ 50కి పైగా కాలేజీలు, క్యాంప్‌సలతో జట్టు కట్టింది. ప్రస్తుత సీజన్ హైరింగ్ కొనసాగుతోందని, కొత్తగా రిక్రూట్ చేసుకున్నవారికి కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతలో శిక్షణ ఇవ్వడంపై దృష్టిసారించినట్లు కంపెనీ తెలిపింది

# ఢీ కొరియోగ్రాఫర్ కృష్ణ మాస్టర్‌పై పోక్సో కేసు బెంగళూరులో అరెస్ట్





లైంగిక వేధింపుల ఆరోపణలు టాలీవుడ్‌లో కలకలం రేపుతున్నాయి. ఇటీవలే ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ లైంగిక ఆరోపణల కేసులో అరెస్ట్ అయ్యి, అనంతరం బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే. ఆ ఘటన తాలూకు సంఘటనలు మరవక ముందే, ఇప్పుడు మరో ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ కృష్ణపై లైంగిక వేధింపుల కేసు నమోదు కావడం పరిశ్రమలో చర్చనీయాంశం అయింది. 'ఢీ', 'బీబీ జోడీ', 'డాన్స్ ఐకాన్' వంటి పాపులర్ షోలతో గుర్తింపు పొందిన కోరియోగ్రాఫర్ కృష్ణ .. ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడన్న ఆరోపణలతో, హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అయితే బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఆధారంగా, పోలీసులు జువెనైల్ జస్టిస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటన జరిగి చాలా రోజులు అవుతున్నా ఈ విషయం కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే కేసు నమోదు చేసిన వెంటనే కృష్ణ అజ్ఞాతంలోకి వెళ్లి పోయాడు. దీంతో పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు. బెంగళూరులో అతని అన్న ఇంట్లో తలదాచుకున్నాడని గుర్తించిన పోలీసులు, అక్కడే అరెస్ట్ చేశారు. అనంతరం తెలంగాణలోని కంది జైలుకు తరలించారు.. ప్రస్తుతం కృష్ణ మాస్టర్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. ఇది కృష్ణ మాస్టర్‌పై వచ్చిన మొదటి ఆరోపణ కాదు. గతంలోనూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా యువతులు, మహిళలతో పరిచయాలు పెంచుకుని మోసం చేశాడని పలు ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. ఇటీవలే కృష్ణ మాస్టర్‌కు ఓ మహిళతో వివాహం కూడా జరిగింది. భార్యకు సంబంధించిన రూ.9.50 లక్షలు నగదు తీసుకుని పరారైనట్టు సమాచారం. ఇలా కొరియోగ్రాఫర్లపై ఇలా వరుసగా లైంగిక ఆరోపణలు రావడం సినీ పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పరిశ్రమలో మహిళల భద్రతపై, మైనర్ బాలికల హక్కులపై మరోసారి చర్చ మొదలైంది. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పౌరసంఘాలు, మహిళా సంఘాలు కోరుతున్నాయి. ఈ ఘటనతో టాలీవుడ్ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్‌కి తెలిసినంత ఎవరికి తెలియదు





కేజీఎఫ్, సలార్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో ఇండియన్ సినీ పరిశ్రమను షేక్ చేసిన నిర్మాణ సంస్థ హోంబలే ఫిలింస్ ఇప్పుడు వినూత్న మార్గంలో అడుగులు వేసింది. పౌరాణిక నేపథ్యాన్ని ఆధారంగా తీసుకుని, పూర్తిగా యానిమేషన్ టెక్నాలజీతో మహావతార్ నరసింహ అనే చిత్రం రూపొందించారు. ఈ చిత్రం దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆధ్యాత్మిక లోకంలోకి తేవడమే కాకుండా, కొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఇప్పటి వరకూ మాస్, కమర్షియల్ సినిమాలపై దృష్టి పెట్టిన హోంబలే ఫిలింస్ ఈసారి సనాతన హిందూ పురాణ గాథను 3 యానిమేషన్ రూపంలో తెరపై ఆవిష్కరించింది. ఫలితంగా థియేటర్లలో సినిమాను వీక్షించిన ప్రేక్షకులు భక్తి పారవశ్యంలో మునిగిపోతూ, హారతులు ఇస్తూ, పాటలు, కీర్తనలు ఆలపిస్తూ, ఒక పవిత్ర అనుభూతిని సొంతం చేసుకుంటున్నారు. పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు విడుదలైన తర్వాత రోజు థియేటర్లలోకి వచ్చినా, 'మహావతార్ నరసింహ' నెమ్మదిగా పుంజుకుని, మౌత్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద జోరు పెంచింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా రూ. 70 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, యానిమేటెడ్ సినిమాల విభాగంలో కొత్త మైలురాయిని సాధించింది. తెలుగులో ఈ సినిమాను అల్లు అరవింద్ సమర్పించగా, ఆయన సక్సెస్‌ను దృష్టిలో ఉంచుకుని సండే సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు అశ్విని కుమార్, నిర్మాత అల్లు అరవింద్, రచయితలు తనికెళ్ల భరణి, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సినిమా చూసిన అనంతరం అందరూ తమ భక్తిశ్రద్ధలతో కూడిన అనుభూతులను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లు అరవింద్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాకు తెలిసి మా సన్నిహితులల్లో గానీ, కుటుంబాల్లో గానీ సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్‌కు ఉన్న జ్ఞానం అంతగా మరెవరికీ లేదు. ఆయన సనాతన ధర్మం గురించి మాట్లాడుతుంటే మేమంతా వింటూ మంత్రముగ్ధులమవుతాం. ఆయన ఈ 'మహావతార్ నరసింహ' సినిమా చూడాలని, దీనిపై మాట్లాడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. అల్లు అరవింద్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పౌరాణిక అంశాలను ఆధునిక సాంకేతికతతో మిళితం చేస్తూ, ప్రేక్షకుల మనసులను హత్తుకున్న ఈ చిత్రం భారత యానిమేషన్ రంగానికి కొత్త దిశను సూచిస్తూ, సంచలనం సృష్టిస్తోంది.

# 'దేవర 2' సెట్స్ మీదకి వెళ్లేది అప్పుడేనా



నందమూరి తారక్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'దేవర 2' చిత్రంపై ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వెలువడింది. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న 'డ్రాగన్' సినిమా షూటింగ్ పూర్తికాగానే, 'దేవర 2' సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. దేవర చిత్రం విడుదలై మంచి విజయాన్ని నమోదు చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ మూవీ పార్ట్ 2కి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్, ప్రీ-ప్రొడక్షన్ పనుల్లో ప్రస్తుతం దర్శకుడు కొరటాల శివ తీరిక లేకుండా గడుపుతున్నట్లు తెలుస్తుంది. సోషల్ మీడియాలో వైరల్ వస్తున్న వార్తల ప్రకారం 'దేవర 2' షూటింగ్ వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. మొదటి భాగం హిట్ అయిన నేపథ్యంలో, రెండో భాగం కూడా అంతే స్థాయిలో అలరిస్తుందని అభిమానులు నమ్మకంతో ఉన్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా తారక్ కెరీర్‌లోనే మరో మైలురాయిగా నిలవాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# మీ తల్లినో చెల్లినో అలా అంటూ ఊరుకుంటూరా అనసూయ ఫైర్



హాట్ యాంకర్, నటి అనసూయ 'చెప్పు తెగుద్ది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. వేదిక ముందు కొందరు యువత అసభ్యకర కామెంట్స్ చేయడంతో అవి ఆమె చెవిన పడ్డాయి. దాంతో ఒక్కసారిగా ఫైర్ అయింది అనసూయ. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అసలు విషయం ఏంటంటే.. ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో ఓ షాపింగ్ మాల్ ప్రారంభించడానికి అనసూయ వెళ్లారు. ఆమె స్టేజీపై మాట్లాడుతుండగా కింద ఉన్న జనంలో కొందరు ఆకతాయిలు ఆమెపై కొన్ని కామెంట్స్ చేశారు. దీంతో అనసూయ కోపంతో ఊగిపోయింది. చెప్పు తెగుద్ది. కామెంట్ చేసిన వాడిని కిందకి వచ్చి కొట్టడానికి కూడా వెనకాడను. మీ ఇంట్లో ఉండే తల్లి, అక్క, చెల్లి, కాబోయే భార్య, గర్ల్ ఫ్రెండ్స్‌ను ఇలాగే కామెంట్స్ చేస్తారా? ఎవరన్నా అలా చేస్తే ఊరుకుంటారా? చాలా తప్పు ఇది. ఇలాంటి వారికి ఇక్కడ ఉంచొద్దు. ఇక్కడి నుంచి పంపించేయండి' అంటూ సదరు ఆకతాయిలపై ఫైర్ అయింది. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ తిరుగుతుంది. యాంకర్‌గా కెరీర్ ప్రారంభించిన అనసూయ తనకంటూ ప్రత్యేక క్రేజ్ తెచ్చుకుందనటిగానూ మంచి పాత్రలు చేస్తూ అలరిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె తరచూ వివాదాల్లోనూ నిలుస్తుంటారు.


# తమిళ స్టార్ దర్శకులంతా ఒకే ఫ్రేములో



నెట్టింట వైరల్‌గా మారిన పిక్ ఇటీవల సినీ పరిశ్రమలో రీ యూనియన్ ట్రెండ్ బాగా హైలైట్ అయింది. సీనియర్ నటీనటులు, దర్శకులు కలిసి గత జ్ఞాపకాలను పునరుద్ఘాటిస్తూ ఆనందంగా గడిపేస్తున్నారు. ఇటీవల 90ల కాలంలో సూపర్ హిట్స్ అందించిన తమిళ్, తెలుగు నటీనటులు కలిసి రీ యూనియన్ పార్టీ చేసుకున్న సంగతి మనకు తెలిసిందే. తాజాగా, తమిళ్ సినీ పరిశ్రమకు వెలకట్టలేని కృషి చేసిన దర్శకులు ఒకే చోట సమావేశమై ఒక ఫోటో కోసం పోజ్ ఇవ్వగా, ఆ చిత్రాన్ని దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేశారు. ఈ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఫోటోలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, నెల్సన్ దిలీప్ కుమార్ (ఈ జెనరేషన్‌కు బాగా పరిచితమైన దర్శకుడు), శంకర్ (విజువల్ వండర్స్‌కు కేరాఫ్ అడ్రస్), మణిరత్నం (క్లాసికల్ మాస్టర్‌పీసులకు మారుపేరు), మిస్కిన్ (ఇంటెన్స్ నరేషన్‌కి పేరుగాంచిన దర్శకుడు), లింగుస్వామి (కమర్షియల్ హిట్‌లకు స్పెషలిస్ట్), మురుగదాస్ (పాన్ ఇండియా విజయాల కారకుడు), కేఎస్ రవికుమార్ (సినిమా మాస్టర్, స్టార్ హీరోల ఫేవరెట్ డైరెక్టర్) అందరు కూర్చొని ఫోటోకి పోజులిచ్చారు. ఈ ఫోటో సోషల్ మీడియాలో షేర్ చేసిన క్షణాల్లోనే వైరల్ అవగా, తమిళ్ ప్రేక్షకులతో పాటు తెలుగు సినీ ప్రేమికులు కూడా వీరందరు ఇలా కలవడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "అందరూ కలిసి ఒకే ఫ్రేమ్‌లో ఉండడం అరుదైన సన్నివేశం", "ఈ ఒక్క ఫోటోలో సుమారు 100 బ్లాక్‌బస్టర్లు దాగున్నాయ్" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ రీ యూనియన్ పార్టీ ఎక్కడ జరిగింది? ఎందుకు సమావేశమయ్యారు అన్నదానిపై స్పష్టత రాకపోయినా, ఈ తరహా మీటింగ్‌లు టాలెంటెడ్ మేకర్స్ మధ్య బంధాన్ని బలపరిచే అవకాశం కల్పిస్తాయన్నది మాత్రం స్పష్టంగా అర్థమవుతుంది.. సినిమా ప్రేమికులకు ఇది నిజంగా ఒక విజువల్ ట్రీట్.

# బాస్ రా బచ్చా ఫరియాతో స్టెప్పులు ఇరగదీసిన మెగాస్టార్ ఫ్యాన్స్ ఖుషీ





మెగాస్టార్ చిరంజీవి క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. ఆయన సినిమా వచ్చిందంటే చాలు థియేటర్ల వద్ద భారీ కటౌట్స్.. పాలభిషేకాలతో ఫ్యాన్స్ చేసే హడావిడి గురించి తెలిసిందే.. ఇక బాస్ సినిమా టికెట్స్ కోసం చొక్కాలు చింపుకునేవాళ్లు. కానీ చిరు పేరు చెప్పగానే ముందుగా గుర్తుకువచ్చేది డ్యాన్స్. తెలుగు సినిమాకు బ్రేక్ డ్యాన్స్ నేర్పించింది ఆయనే. కొత్త కొత్త స్టెప్పులతో.. ఎనర్జిటిక్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ తో వెండితెరపై మ్యాజిక్ క్రియేట్ చేశారు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండానే నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టారు. మొదట్లో చిన్న చిన్న పాత్రలు పోషించారు. ఆ తర్వాత విలన్‌గానూ నటించారు. ఆత్మ విశ్వాసం, స్వయంకృషితో ఎదిగి ఇండస్ట్రీలోనే చక్రం తిప్పిన మెగాస్టార్ అయ్యారు. ఇప్పటికీ కుర్ర హీరోలకు పోటీగా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. హిట్ల కంటే ఫ్లాపులే ఎక్కువ.. అయినా డ్యాన్స్ చేయాలంటే కోట్లే.. దశాబ్దాలుగా సినిమా ప్రపంచాన్ని ఏలేస్తున్న మెగాస్టార్.. ఇప్పటికీ చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. ఖైదీ 150 సినిమాతో రీఎంట్రీ ఇచ్చిన చిరు.. ప్రస్తుతం బ్యాక్ టూ బ్యాక్ మూవీస్ చేస్తున్నారు. ఇటీవలే విశ్వంభర మూవీ చిత్రీకరణ కంప్లీట్ చేసిన చిరు.. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం కామెడీ ఎంటర్టైనర్ చేస్తున్నారు. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తుంది. ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్న చిరు.. ఫిట్నెస్ విషయంలోనూ కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోవడం లేదు. బరువు తగ్గి స్లిమ్ గా మారిపోయారు. ఇక ఇప్పటికీ ఆయన గ్రేస్ ఏమాత్రం తగ్గలేదు. తాజాగా ఆయన డ్యాన్స్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో తెగ వైరల అవుతుంది. ఇటీవల ఓ టీవీ ఛానల్ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశారు చిరంజీవి. ఆయన రావడంతో అక్కడ ఫుల్ జోష్ నెలకొంది. ఇక ఆ తర్వాత స్టేజ్ మీద హీరోయిన్ ఫరియా అబ్దుల్లాతో కలిసి స్టెప్పులు ఇరగదీశారు చిరు. ఛానల్ వేడుకకు ముఖ్య అతిథిగా ఎప్పటిలాగే ఎనర్జిటిక్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్?తో ఉర్రూతలూగించారు. ముగ్గురు మొనగాళ్లు సినిమాలోని చామంతి పువ్వా పాటకు ఫరియాతో కలిసి స్టెప్పులు అదరగొట్టారు చిరు. 69 ఏళ్ల వయసులోనూ తగ్గేదే లే అన్నట్లుగా చిరు స్టెప్స్ వేస్తు ంటే..అక్కడున్నవారంతా విజిల్స్, అరుపులతో రచ్చ చేశారు. ఇందుకు సంబంధించిన వీడి యోను షేర్ చేస్తూ.. బాస్ రా బచ్చా.. ఇప్పటికీ అదే గ్రేస్..అదే జోష్.. అన్నయ్య గ్రేస్.. తగ్గేదే అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఆ వీడియోను మీరు చూసేయ్యండి

# చీరకట్టులో అందాల అప్సరస.



తెలుగు సినిమా ప్రపంచంలో తొలి చిత్రంతోనే కుర్రకారును ఆగం చేసింది. అందం, అభినయంతో మెస్మరైజ్ చేసిన ఈ వయ్యారి.. నటిగా ప్రశంసలు అందుకుంది. కానీ ఆశించిన స్థాయి లో మాత్రం అవకాశాలు అందుకోవడం లేదు. ఫస్ట్ మూవీతోనే హిట్టుకొట్టిన ఈ బ్యూటీకి అంతగా ఆఫర్స్ రావడం లేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో చీరకట్టులో క్రేజీ ఫోటోలతో మా య చేస్తుంది. ఈ అమ్మడుకు ఇన్ స్టాలో 20 లక్షలకు పైగా ఫాలోవర్స్ ఉన్నాయి. తాజాగా చీరకట్టులో అందాల మాయ చేస్తుంది ఈ వయ్యారి. సైడ్ యాంగిల్ ఫోటోస్ షేర్ చేస్తూ మరింత అందంగా కనిపిస్తుంది. ఇంతకీ బ్యూటీని గుర్తుపట్టారా ప్రస్తుతం సోషల్ మీడియాలో చీరకట్టులో క్రేజీ ఫోటోలతో మాయ చేస్తుంది. ఈ అమ్మడుకు ఇన్ స్టాలో 20 లక్షలకు పైగా ఫాలోవర్స్ ఉన్నాయి. తాజాగా చీరకట్టులో అందాల మాయ చేస్తుంది ఈ వయ్యారి. సైడ్ యాంగిల్ ఫోటోస్ షేర్ చేస్తూ మరింత అందంగా కనిపిస్తుంది. ఇంతకీ బ్యూటీని గుర్తుపట్టారా..ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ ప్రియాంక జవాల్కర్. అనంతపురంకు చెందిన ఈ అమ్మాయి.. విజయ్ దేవరకొండ నటించిన టాక్సీవాలా సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ అమ్మడు.. ఆ తర్వాత స్టార్ హీరోయిన్ అవుతుందని అనుకున్నారు. ఆమె మరెవరో కాదు.

Printed, Published & Owned by,B.Srinivas Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) RNI NO. APTEL/2006/18964,